సమీక్ష

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నెల్లూరు

fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 10+4 వెల: 6.50




2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

2లో



## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**చండీఘర్, అక్టోబరు 17:** హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనచేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో >>2



## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

### సిఫార్సు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పద >>2

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

### పెట్టుబడులతో రావాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం

### దేశంలోనే అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం

### హర్యానా సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి



గురువారం హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్వర్గధామం అని,భవిష్యత్తు భారీపరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందని, ఇండస్ట్రీస్‌పెట్టడానికి ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తోందన్నారు.పెట్టుబడులకు ముందుకు రావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపును ఇచ్చారు. హరియాణా సిఎం నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ ఆయన స్వాగతించారు. ఎపి ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతొందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్ వర్కును పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు.దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధికి ఎపి ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది.దేశంలో, ఎపిలో .పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి, వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్ద్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిదన్నారు. ఎపిలో నూతన పెట్టుబడులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.

తాము పాలసీ ప్రకటించిన వెంటనే కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాణిజ్య ఉత్పత్తిలోకి వచ్చే తేదీని ప్రకటించిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నామన్నారు.దీనివల్ల పారిశ్రామికవేత్తలకు జాప్యం లేకుండా ప్రోత్సాహకాలు అందుతాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలకంగా >>2



## ముందుకు వచ్చి ముంచెత్తిన సముద్రం

### 15 అడుగుల మేర ఎగసిపడిన రాకాసి అలలు

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు

### తీరప్రాంత ఇళ్లలో చేరిన సముద్రపునీరు

**న్యూస్‌నెట్‌వర్క్ / అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూడు రోజుల పాటు తీవ్రప్రభావం చూపి ఎట్టకేలకు గురువారం తీరందాటింది. చెన్నయ్ - నెల్లూరు మధ్య తడ సమీపంలో సుమారు 22 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తుఫాను తీరం దాటింది. దీని ప్రభావం వల్ల రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వాన తీర ప్రాంతాలను ముంచెత్తింది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. నెల్లూరు నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు ఉన్న తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో సుమారు కిలోమీటరు దూరం వరకు సముద్రం ముందుకు వచ్చింది. దీనితో సునామీ వచ్చిందన్న రీతిలో ప్రజలు భయాం >>2

# తీరం దాటిన తుఫాను


### రాయలసీమ, దక్షిణ కోస్తాలో ఇంకా భారీ వర్షాలకు అవకాశం

### జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయమే సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుత వర్షం పరిస్దితిని సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల కలెక్టర్లు. అధికారులు వివరించారు. ఉమ్మడి నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లా అధికారులు తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగులు పరిసితిపై అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, వీటి నిర్వహణ చర్యలను సిఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు వివరించారు.ఈ రోజు కుడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరికలతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు సూచనలు జారీ చేసారు.బంగాళా ఖాతంలో ఎర్పడిన తుఫాను ఈ రోజు నెల్లూరు జిల్లాలోని తడ వద్ద 22 కిలో మీటర్ల వేగంతో తీరం దాటింది. ఇది అల్పపీడనంగా మారి బలహీనపడుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.ఈ అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కృష్ణ పట్టణం, మచిలీపట్టణం ఓడరేవుల్లో ఒకటో నెంబరు హెచ్చరికలు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారీ వర్షాల ప్రభావం ఉన్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలన్నారు. భారీ వర్షాల వలన ఇబ్బందులు పడే బాధితులకు అన్ని సహాయక చర్యలు అందించాలన్నారు. రేషన్, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,పాలపోడి ఇతరత్రా అందించాలన్నారు. విద్యుత్తు సరఫరా విషయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో పక్క వాయిగుండం ఈ రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు తీరం దాటిందని విపత్తుల నిర్వహణ శాఖ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.చెన్నయికి దగ్గరగా పుదుచ్చేరి -నెల్లూరు మధ్య తీరం దాటిందన్నారు.ఇది క్రమంగా బలహీనపడునున్నదన్నారు. రాబోయే 12గంటల్లో రాయలసీమ,దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు పడతాయని వివరించారు.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు 2లో



## హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ హతం!

### ధ్రువీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతం చేసామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సిన్వర్ తమకు మోస్ట్‌వాంటెడ్ శత్రువు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీవెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో >>2

## 7 జాతీయ రహదారుల పనులకు కేంద్రం అనుమతి

### ముద్దనూరు-బి.కొత్తపల్లి, పెందుర్తి-ఎస్.కోట, కొండమోడు- పేరేచర్ల, సంగమేశ్వర - నల్లకాలువ, వెలిగొండ-నంద్యాల, వేంపల్లి-చాగలమర్రి, ముద్దనూరు - హిందూపురం సెక్షన్‌లో విస్తరణ పనులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక జాతీయరహదారుల ఏర్పాటుకు కేంద్రం అనుమతి తెలిపింది. భారతమాల పరియోజన మొదటి దశ కింద రాష్ట్రానికి మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి కేంద్ర రహదారులు రవాణాశాఖ అనుమతినిచ్చింది, ఎన్‌హెచ్ 716 జిలో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ.1019.97 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 516 బిలో పెందుర్తి నుంచి ఎస్.కోట మార్గంలో ఉన్న 40.5 కిలోమీటర్ల రోడ్డును రూ.956.21 కోట్లతో 2,4 వరుసలుగా విస్తరిస్తారు. ఈ ఏడు ప్రాజెక్టుల్లో తొలి రెండు ప్రాజెక్టులకు ఇదివరకే టెండర్లు పిలవగా ఇద్దరు ఎల్-1గా నిలిచారు. దాంతో ఆ రెండు సంస్థలు కోట్ చేసిన మొత్తానికే తాజా ధరలను నిర్ణయించి అంచనాలను సవరించారు. కొండమోడు పేరేచెర్ల రహదారివిస్తరణలో భాగంగా దానికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టులు గత ఏడాది మంజూరైనప్పటికీ వాటి టెండరింగ్ ప్రక్రియను ఇదివరకు స్తంభింపజేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకకాలంలో అన్నింటినీ ప్రారంభించడానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. మొత్తం 384 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారుల నిర్మాణానికి తొలుత రూ.6646 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం ఆ వ్యయాన్ని రూ. 6280 కోట్లకు తగ్గించింది.

ఈ ప్రాజెక్టుల్లో కొండమోడు - పేరేచర్ల సెక్షన్ విస్తరణ కూడా ఉంది. జాతీయ రహదారి నం.167 ఏజీలో 49.917 కిలోమీటర్ల మార్గాన్ని రూ.881.61కోట్లతో నాలుగు వరుసలుగా >>2






గురువారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ అభిదమ్మ దివనస్‌లో బుద్ధవిగ్రహంవద్ద ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

# యాహ్యాసిన్వర్ హతం!

>> మరింత ఎక్కువ మంది ఉన్నారని చెప్పలేమన్నారు. అయితే హమాస్‌నుంచి కూడా ఇజ్రాయెల్‌ప్రకటనపై తక్షణ స్పందన ఏదీ రాలేదు. పాలస్తీనా వాసులుకూడా హమాస్‌నుంచి వార్త వచ్చేంతవరకూ ఈ ఇజ్రాయెల్ పుకార్లను నమ్మలేమని చెపుతోంది. దక్షిణ గాజాస్ట్రిప్‌లోని రఫా నగరంలో జరిగిన క్షేత్రస్థాయి దాడుల్లో యాహ్యాసిన్వర్ హతమయ్యాడని ఇజ్రాయెల్ చెపుతోంది. ఇందుకు సంబంధించి డిఎన్‌ఎ పరీక్షలుకూడా చేసామని, సిన్వర్ డిఎన్‌ఎను ఆతడు ఇజ్రాయెల్ జైలులో ఉన్నపుడే సేకరించినట్లు నెతన్యాహు సర్కారుప్రకటించింది. ఇజ్రాయెల్ వాంటెడ్ జాబితాలో మొట్టమొదటి శత్రువుపేరుగా యాహ్యాసిన్వర్‌పేరు ఉంది. ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గ్యాలంట్ సోషల్‌మీడియాలో కూడా ఇందుకు సంబంధించి ఆసక్తికర కోట్‌చేసారు. మీరు మీ శత్రువుల వేటలో ఉంటారు. మీ శత్రువులు మీరు విసిరిన కత్తితో మీముందు పడి ఉంటారు అని పోస్టుచేసారు. శత్రువులు ఎంతోకాలం నక్కి ఉండలేరని, వారిని నిర్మూలించేందుకు నీవు తప్పక కృషిచేస్తావు అని కొటేషన్‌లో ఉంది. ఈపోస్టుతోపాటు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ మిలిటరీ చీఫ్ మహెమద్ డెయిఫ్‌లతోపాటు ఒక ఖాళీ చిత్రాన్ని పోస్టుచేసారు. ఈ ముగ్గురినీ కూడా ఎరుపురంగు వలయంతో రక్షణమంత్రి పోస్టుచేసారు. ఈ ఆపరేషన్ జరిగినప్రాంతంలో ఇజ్రాయిల్ బందీలకు సంబంధించిన ఆనవాళ్లులేవు. కాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 40వేలకుపైగా పాలస్తీని యన్లుమరణించారు. అక్టోబరు ఏడునాటి దాడుల సూత్రధారి యాహ్యా సిన్వర్ అని తేలింది. దాడికి రెండేళ్లముందునుంచే ప్లాన్‌చేస్తున్నట్లు తేలింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో సిన్వర్‌పేరు మొదటిదిగా వెల్లడించింది. ఇస్మాయిల్ హనియే హత్యా నంతరం ఆ స్థానంలోకి వచ్చిన సిన్వార్ నెలరోజు లకే హతమయినట్లు తెలుస్తోంది. గాజాలోని భూగర్భ సొరంగాల్లోనే తనభార్య పిల్లలతో ఎక్కువ ఉంటాడు. ఆతడికోసం బాడీగార్డులు ఉంటారు. ఇజ్రాయెల్ జైలులో సుమారు 22 ఏళ్లు గడిపిన సిన్వర్ 2011లో ఇజ్రాయెల్ సైనికులను కిడ్నాప్‌చేసిన సమయంలో హమాస్ ఇజ్రాయెల్ మార్పిడి ఒప్పందంలో గాజాలోకి వెళ్లాడు. గాజా యుద్ధం తీవ్రతరం కావడంతో సిన్వార్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటంమానేసాడు. కేవలం కొరియర్లద్వారానే సమాచారం తీసుకుంటున్నాడు. ఒకదశలో స్థావరాలు మార్చేందుకు బుర్ఖాలు ధరించి ఆడవేషధారణలో కూడా వస్తున్నట్లు ఇజ్రాయెల్ గుర్తించింది.

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

>> మారుతుంది అని అభిప్రాయపడ్డారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాకం టాపప్ మెకా నిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది. పెట్టుబడులు పెట్టేందుకు నేను పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నా.

ఎపిలో వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభా వంతులైన యువత, ఉత్తమ మౌలిక సదు పాయాలు పెట్టుబడులకు అనుకూలం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చింది. కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదంచేస్తాయి. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకా రాలు అందిస్తుందని నేను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నాను. భారత దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదు . రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగు తుంది. రాష్ట్ర సామర్ధ్యం పెరుగుతుంది. హరి యాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్య క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులు అమిత్‌షా,జెపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులతో ఒకే వరుసలో కూర్చున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయంశాలపై సిఎం చంద్ర బాబుతో మాట్లాడినట్లు సమాచారం.ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నా మంటూ ఇందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగాను వివరించారు. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వచ్చిన చంద్రబాబుకు చండీగడ్ ఎయిర్‌పోర్టులోనే ప్రభుత్వం పక్షాన ఘన స్వాగతం లభించింది.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** డిఒపిటి ఆదేశాల మేరకు నలుగురు ఐఎఎస్ అధికారులు ఎపిలో రిపోర్టు చేశారు. సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కలిశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి ఈ నలుగురు అధికారులూ రిలీవ్ అయ్యారు. ఇప్పుడు డిఒపిటి ఆదేశాలపై జోక్యం చేసుకునేం దుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో వీరు ఎపికి వచ్చి రిపోర్టు చేశారు.

వీరు ఎపిలో పోస్టింగ్‌ను తప్పించుకోవడానికి క్యాట్, న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోవడంతో ఇక్కడ సర్వీసుల్లో చేరారు.

# రాష్ట్రాల నడుమ వ్యాపార పరిధులు విస్తరించాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాష్ట్రాల నడుమ వ్యాపార పరధులు విస్తరించడం వలన అత్యంత సులభతరంగా అభ్యున్నతిని సాధించవచ్చునని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన చండీగడ్‌లో జరిగిన ఎన్డీఏ ముఖ్యమంత్రుల కౌన్సిల్ సమా వేశంలో ఆయన కీలకంగా మాట్లాడారు. రాష్ట్రాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకో వాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళితే మంచి ప్రయోజనకర ఫలితాలు సాధించవచ్చునన్నారు.తమ రాష్ట్రం జౌత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎర్ర తీవాచి పరిచి ఆహ్వానిస్తుందన్నారు. మాది పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం కొత్త పాలసీ ప్రేమ్ వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామ న్నారు. వ్యవస్థాపక స్ఫూర్తిని కల్పించడం కోసం పారిశ్రామిక దిగ్గజాలతో తమ పాలసీ రూపొందించామని తెలిపారు. నూతన ఆలోచన విధానంతో ఇంటికో పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచనన్నారు. పూర్తి పారదర్శకత్తో తమ పాలసీలు ఉంటాయ న్నారు.

మహారాష్ట్ర,.గుజరాత్,మధ్యప్రదేశ్, గోవా,.ఒడిశా. మణిపూర్, ఛతీస్‌గడ్ సీఎంలు, కేంద్రమంత్రులు జెపీ నడ్డా, అమిత్‌షా., రాజనాథ్‌సింగ్.ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేవంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధాని కీలకోపన్యాసం చేసారు.



గురువారం పవన్ కల్యాణ్‌కు హర్యానా ప్రభుత్వం తరపున జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

## హర్యానా సిఎం ప్రమాణానికి డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హర్యానా ప్రభుత్వం అందజేసిన వేలాది సంవత్సరాల పురాతనమైన సింధు నాగరికతకు సంబంధించి ఆకృకుతుల, ఉమామహేవ్వర విగ్రహం, ఇతర ప్రాచీన జ్ఞాపికలను వారి సత్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వీకరించడం జరిగింది. పవన్ ఈ జ్ఞాపికలను స్వీకరిస్తూ హరియాణా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్నారు.

**ఎంజీఆర్ నాకెప్పుడూ స్ఫూర్తి: పవన్ కల్యాణ్..**

అన్నాడీఎంకే పార్టీకి ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఎంజీ రామచంద్రన్ ఈ పార్టీని స్థాపించి తమిళనాడులోని తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు.

## జస్టిస్ సంజీవ్ ఖన్నా!

>> విని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ పదవీకాలం ఈ యేడాది నవంబర్ 11తో ముగియనుంది.

ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## నాయబ్‌సింగ్ సైనీ

>> ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. బిజెపి అనూహ్య గెలుపును నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి బిజెపి నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సిఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్‌సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష భేటీలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్‌విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

## కేంద్రం అనుమతి

>> విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 167కెలో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలిగొండ - నంద్యాల మధ్య 62.571 కోట్ల మార్గాన్ని రూ.601 కోట్ల వ్యయంతో రెండు వరుసలుగా విస్తరిస్తారు. కొత్తగా జాతీయ రహదారిగా ప్రకటించిన ఎన్‌హెచ్ 167కెలో నంద్యాల-కర్నూలు/కడప బోర్డర్ సెక్షన్‌ను 62 కిలో మీటర్ల మేర ఆధునికీకరిస్తారు. ఇందుకోసం రూ.691 కోట్లు వెచ్చిస్తారు. ఎన్‌హెచ్ 440లో వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఉన్న 78.95 కిలోమీటర్ల రహదారిని రూ. 1321 కోట్లతో రెండు, నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 716 జి లోని ముద్దనూరు-హిందూపురం సెక్షన్‌లో 33.58 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 808 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.

## 2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ యేడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకు న్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో నిఖిత విజయం సాధిం చారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేత నిఖిత పోర్వాల్‌కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక తాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్ లుగా నిలిచారు. ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాలభామలు పోటీ పడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

### డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకో వాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యా నించారు.హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్లకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడు వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ డి.సిఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచెత్తిన సముద్రం

>> దోళనలకు గురయ్యారు. ఉప్పాడ, సూరాడపేట, మాయాపట్నం, జగ్గరాజుపేట, కోనపలపపేట గ్రామాల్లోకి సముద్రం ముంచుకుని వచ్చింది. వందలాది ఇళ్లలో సముద్రం నీరు చేరడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అర్థరాత్రి నుంచి తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో సముద్రం కిలోమీటరు నుంచి అరకిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మలికిపురం, కేశవదాసుపాలెం, చింతలమమోరి, కేసనపల్లి, తూర్పుప్రాంతం, గొల్లపాలెం. పడమటిపాలెం ప్రాంతాల్లో సముద్రపునీరు మోకాలి లోతు ప్రవహించింది. పౌర్ణమి నాడు సహజంగానే సముద్రం కొంతముందుకువస్తుంది. అయితే దీనికి అల్పపీడనం తోడుకావడంతో సముద్రం మరింత అల్లకల్లోలంగా మారింది.

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో అల్పపీడన ప్రభావం ఎక్కువగా కనిపించింది. వెలిగండ్ల, చంద్రశేఖరపురం మండలాల్లో వేలాది ఎకరాల పంట దెబ్బతినింది. సముద్రపునీరు పంటపొలా ల్లోకి దూసుకురావడంతో ఇసుక మేటలు వేశాయి. కడప జిల్లాలో కుందూనది గతంలో ఎన్నడూ లేనంతగా ఉధృతంగా ప్రవహించింది. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అనేక ప్రాంతాల్లోల ఇళ్లు శిధిలమయ్యాయి. కొన్ని చోట్ల మిద్దెలు కూలి ప్రజలు నిరాశ్రయులయ్యారు. కడప జిల్లాలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. తిరుపతి జిల్లా నాయుడుపేటలో వరినారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెన్నానదికి భారీగా వర్షం నీరు చేరడంతో పొంగి ప్రవహిం చింది. సిద్దవటం వద్ద పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తోంది. కావలి డివిజన్‌లో భారీవర్షాలు నమోదు అయ్యాయి. జలదంకిలో ఏకంగా 38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలోని ఆత్మకూరు. నెల్లూరు పట్టణంలో భారీ వర్షాలు కురిసాయి. ప్రకాశం జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం ఎడతెరిపిలేకుండా గురువారం మధ్యాహ్నం వరకు కురిసింది. కుండపోత వర్షంతో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో కుండపోతగా వర్షం కురిసింది. స్థానికంగా పాఠశాలలను సెలవు ప్రకటించారు. జిల్లా రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టారు. అయిదు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్లు ఎప్పటి కప్పుడు సమీక్షించారు.

ముఖ్యంగా తీరప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. ప్రకాశం జిల్లాలో సముద్రతీర ప్రాంతా లకు ప్రజలు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. కాకినాడలో ఉప్పాడ, వాకలపూడి, వాకలతిప్ప, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతపురం జిల్లాలో ఎడతెరిపిలేకుండా పడిన వర్షాలకు ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో మిరప, కంది, జొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయి. చిత్రావతి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహించింది. నదీపరివాహక ప్రాంతాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కావలసిన ఆహారపదార్థాలను, మంచినీటి అందించాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి ద.1.16
అశ్వని ద.1.26
వర్జ్యం:ఉ.9.55-11.19 (2)రా.9.58-11.23
దు.ఉ.8.30-9.17, (2) ద.12.24-1.11
శుభసమయం:ఉ.9.00-9.30,సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**మిథునం:** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**కన్య :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్య క్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**మకరం:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :**బంధువులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 17/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 879328
2nd Prize Rs.7000/- 60043
3rd Prize Rs.3500/-
02683 02885 07484 15739 36364
48692 64023 68443 76131 77637
4th Prize Rs.200/-
1208 4182 4854 5898 6512
6776 7004 8356 8706 9778
5th Prize Rs.100/-
0493 0631 2194 3393 4563
6449 7590 7728 8323 9042
6th Prize Rs.50/-
0139 1284 3332 4941 6213 8051
0171 1398 3430 4954 6327 8264
0229 1458 3556 5070 6587 8297
0253 1561 3765 5181 6620 8548
0261 1735 3879 5191 6690 8659
0309 1750 3950 5197 6693 8680
0445 1872 3987 5354 6722 8728
0455 2002 4071 5414 6745 8957
0471 2160 4131 5476 6839 9267
0627 2409 4260 5482 6931 9289
0756 2677 4472 5584 7031 9553
0870 2756 4697 5955 7237 9589
0964 3008 4728 5984 7255 9640
1025 3035 4736 6046 7351 9659
1033 3089 4845 6107 7490 9973
1090 3154 4864 6134 7805
1111 3329 4897 6147 8033

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 509061
2nd Prize Rs.7000/- 37829
3rd Prize Rs.3500/-
29467 32732 35750 50505 52607
54376 67379 74528 84748 95709
4th Prize Rs.200/-
0737 2124 2449 2996 3309
4348 5305 7091 8082 8399
5th Prize Rs.100/-
1273 4058 4872 5282 5559
7127 7369 7647 8501 9236
6th Prize Rs.50/-
0133 2901 4882 6366 7645 8867
0250 3088 4951 6501 7751 8949
0356 3141 4964 6667 7762 9012
0507 3283 4969 6919 7764 9074
0649 3336 5145 6955 7980 9234
0738 3345 5319 6995 8042 9252
0775 3448 5377 7005 8064 9343
1163 3497 5509 7056 8086 9469
1530 3504 5549 7071 8111 9547
1714 3701 5575 7293 8162 9718
1852 4186 5840 7373 8167 9861
1874 4243 5988 7408 8241 9883
2053 4602 6020 7452 8283 9905
2110 4636 6022 7460 8306 9908
2248 4697 6066 7491 8466 9992
2501 4725 6076 7533 8599
2876 4726 6190 7640 8781

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389242
2nd Prize Rs.7000/- 21343
3rd Prize Rs.3500/-
26395 27458 42656 47393 48863
56322 77935 81762 84877 89224
4th Prize Rs.200/-
0668 0973 1583 2806 3215
4483 6932 7837 8398 8848
5th Prize Rs.100/-
1398 1423 4120 5045 5966
6467 7599 8249 8251 9604
6th Prize Rs.50/-
0073 2117 3596 4961 6266 8244
0665 2127 3606 5021 6431 8270
0666 2176 3746 5069 6459 8326
0697 2252 3827 5106 6577 8641
0835 2278 3929 5150 6610 8751
0992 2575 3940 5154 6717 8902
1195 2674 3983 5213 6806 8965
1439 2762 4026 5285 6842 9056
1497 2823 4109 5544 6939 9259
1568 2906 4178 5728 7153 9569
1598 2907 4350 5729 7261 9586
1715 3268 4383 5813 7373 9659
1716 3319 4389 5904 7509 9808
1833 3372 4416 6016 7605 9896
1905 3491 4612 6103 7638 9942
1959 3560 4891 6251 7753
1992 3585 4901 6265 7909

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 865376
2nd Prize Rs.7000/- 36299
3rd Prize Rs.3500/-
00379 09294 09684 24563 56744
66994 70091 76331 86398 93080
4th Prize Rs.200/-
0296 0442 0470 0856 1536
4182 5635 6735 7119 9220
5th Prize Rs.100/-
2496 3231 6271 6423 8021
8326 8332 8953 9269 9473
6th Prize Rs.50/-
0082 1375 2760 5154 6356 8041
0090 1494 2798 5183 6506 8080
0258 1666 2902 5257 6703 8094
0354 1692 3025 5286 6711 8372
0381 1738 3047 5379 7068 8433
0384 1933 3306 5457 7310 8740
0420 2048 3359 5517 7430 8773
0530 2074 3545 5524 7435 9157
0543 2222 3737 5648 7515 9225
0621 2309 4361 5712 7666 9292
0660 2502 4452 5781 7730 9428
0736 2539 4467 5860 7750 9494
0829 2558 4635 5899 7754 9716
0894 2614 4646 5976 7861 9936
0951 2641 4888 6128 7951 9974
0976 2671 5008 6234 7986
1328 2700 5088 6324 8038

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 447423
2nd Prize Rs.7000/- 94776
3rd Prize Rs.3500/-
10632 18305 28046 30125 33636
38389 47368 63215 78261 87234
4th Prize Rs.200/-
0041 0074 0531 1197 2024
2197 7326 7381 9109 9399
5th Prize Rs.100/-
0077 2149 2455 3622 4528
5424 7355 7953 8767 9644
6th Prize Rs.50/-
0474 2006 3856 5473 7106 8545
0520 2085 3861 5602 7270 8614
0621 2257 3879 5672 7271 8837
0717 2354 4248 5919 7313 8844
0876 2421 4288 6049 7382 8858
0929 2751 4418 6101 7480 8904
0998 2844 4587 6116 7527 9257
1248 2848 4617 6261 7624 9496
1433 2933 4623 6326 7741 9558
1501 3021 4733 6489 7783 9630
1563 3169 4804 6653 8232 9649
1580 3276 4838 6661 8391 9651
1772 3339 4877 6772 8439 9713
1824 3480 4928 6795 8496 9822
1845 3539 4990 6854 8519 9950
1859 3708 5279 7005 8528
1995 3718 5468 7066 8541

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 639537
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
02969 35313 47256 57563 61480
69468 79806 80502 87701 93438
4th Prize Rs.200/-
2104 2192 2832 3274 3817
5474 5911 6110 7353 7396
5th Prize Rs.100/-
1246 2068 2216 2934 3122
3260 5689 6589 6802 6899
6th Prize Rs.50/-
0032 1588 3521 4788 5996 8235
0206 1784 3717 4818 6071 8603
0303 1956 3893 4861 6116 8631
0323 1962 3923 4863 6133 8648
0344 1982 3932 4959 6204 8744
0348 2064 4038 5009 6351 9077
0411 2318 4049 5217 6490 9102
0579 2784 4133 5270 6557 9179
0890 2883 4243 5351 6849 9354
0917 2895 4276 5369 6975 9535
1019 2915 4285 5489 7114 9571
1066 3190 4467 5508 7115 9729
1106 3202 4476 5767 7188 9857
1394 3276 4637 5768 7299 9930
1411 3413 4660 5869 7371 9979
1436 3455 4742 5930 7932
1457 3463 4770 5960 8023

## THE GOVERNMENT OF BODOLAND

Results of 17/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 126648
2nd Prize Rs.7000/- 83488
3rd Prize Rs.3500/-
08953 14367 19325 37576 43966
52383 78133 83915 94465 96433
4th Prize Rs.200/-
0772 1436 1611 2262 2802
5098 5158 6393 9597 9654
5th Prize Rs.100/-
1133 1634 1721 2367 4080
5275 5991 7703 8198 9565
6th Prize Rs.50/-
0109 1412 2729 4672 6958 8941
0231 1418 2876 4989 7083 8951
0307 1567 3089 5293 7242 8952
0390 1692 3092 5299 7496 9078
0500 1903 3125 5489 7724 9100
0533 1939 3227 5496 7759 9151
0605 1982 3509 5522 8005 9284
0622 2019 3628 5716 8023 9340
0720 2037 3738 5843 8329 9442
0783 2144 3951 5851 8356 9465
0961 2304 4038 5933 8446 9529
1031 2405 4106 6153 8599 9608
1066 2450 4107 6200 8617 9714
1138 2598 4204 6243 8637 9721
1202 2638 4403 6263 8652 9914
1287 2668 4655 6309 8729
1380 2692 4661 6550 8841

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 375259
2nd Prize Rs.7000/- 62037
3rd Prize Rs.3500/-
05520 13630 14679 19072 22254
28137 49160 55576 62913 82858
4th Prize Rs.200/-
0140 0259 1879 2328 6176
6473 7646 8084 8435 9163
5th Prize Rs.100/-
0387 1171 1851 1988 2234
3163 3667 6985 8442 8633
6th Prize Rs.50/-
0009 1805 3660 5436 7290 8400
0266 2026 3709 5450 7291 8595
0269 2079 3801 5492 7308 8684
0347 2212 3842 5496 7405 8754
0533 2232 3873 5523 7420 8783
0630 2392 4091 5738 7440 8886
1033 2433 4146 5858 7461 8987
1143 2580 4186 6043 7547 9052
1268 2793 4455 6057 7645 9274
1286 2834 4502 6196 7647 9450
1292 2837 4612 6249 7681 9642
1305 3002 4711 6349 7726 9806
1375 3371 4840 6534 8051 9907
1391 3401 4890 6566 8178 9938
1564 3434 4994 6588 8182 9960
1706 3529 5195 7192 8330
1802 3534 5433 7211 8347

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 926305
2nd Prize Rs.7000/- 13913
3rd Prize Rs.3500/-
07862 09288 09949 12086 34916
50477 77220 81291 87812 99060
4th Prize Rs.200/-
1612 1978 2310 3077 3583
4934 6095 7404 7565 9823
5th Prize Rs.100/-
0119 0243 1425 2593 2854
4634 5081 5538 9785 9848
6th Prize Rs.50/-
0173 2158 3846 5142 6531 7995
0816 2206 3864 5188 6679 8019
0940 2214 4068 5259 6692 8073
1026 2416 4108 5362 6733 8187
1162 2430 4258 5388 6952 8688
1264 2498 4333 5393 6972 8725
1294 2953 4388 5397 6983 8945
1389 3039 4594 5711 7008 9038
1441 3065 4638 5751 7009 9040
1460 3233 4676 5852 7177 9043
1464 3249 4779 5946 7351 9054
1670 3398 4843 5987 7366 9382
1713 3420 4868 6091 7604 9400
1731 3510 4979 6203 7648 9587
1818 3577 5012 6216 7735 9948
1873 3596 5020 6237 7789
1980 3770 5075 6276 7991

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 768422
2nd Prize Rs.7000/- 00514
3rd Prize Rs.3500/-
17216 33048 37647 41738 43403
47318 48384 80290 90118 99102
4th Prize Rs.200/-
0488 1001 2401 3458 3965
4412 5564 8674 8714 9083
5th Prize Rs.100/-
0754 0763 1223 1589 1790
3550 3831 8429 8787 9116
6th Prize Rs.50/-
0159 1503 3062 4714 6613 8557
0273 1653 3263 4746 6718 8733
0325 1743 3358 4773 6918 8740
0328 1815 3360 5105 6999 8772
0573 1974 3608 5303 7075 9023
0688 1990 3819 5456 7282 9163
0690 2029 3828 5570 7417 9246
0870 2116 3938 5742 7446 9350
0929 2183 4035 5772 7489 9389
0974 2247 4060 5779 7700 9414
0975 2370 4107 5812 7740 9434
1073 2469 4268 5954 8265 9763
1100 2634 4313 5995 8283 9951
1105 2683 4411 6265 8405 9988
1201 2685 4449 6350 8414 9992
1347 2736 4551 6458 8471
1478 2992 4632 6548 8551

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173243
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
16999 27191 27749 38343 49326
51130 62335 73681 84815 95293
4th Prize Rs.200/-
0477 0551 2613 3811 5357
7137 8195 8592 8995 9276
5th Prize Rs.100/-
0904 3781 4961 5147 6624
6721 6907 7171 8374 9349
6th Prize Rs.50/-
0145 1824 3942 6297 7232 8368
0318 1893 4465 6352 7268 8388
0474 2029 4550 6449 7270 8425
0487 2053 4570 6519 7290 9013
0594 2113 4684 6582 7541 9027
0763 2578 4765 6597 7640 9145
0771 2593 5317 6629 7695 9236
0826 2625 5358 6645 7703 9328
0970 2682 5497 6656 7779 9336
1135 2792 5613 6659 7820 9508
1233 3006 5761 6700 7971 9510
1280 3051 5792 6719 8102 9545
1305 3335 5873 6722 8114 9612
1411 3461 5977 6891 8146 9775
1417 3470 6020 6926 8147 9796
1714 3474 6030 6971 8238
1764 3616 6274 7200 8311

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859321
2nd Prize Rs.7000/- 83785
3rd Prize Rs.3500/-
15122 15771 26396 37542 48600
48904 59745 61506 72241 72886
4th Prize Rs.200/-
2127 2463 3975 5484 6688
7484 7815 8339 8790 9001
5th Prize Rs.100/-
0830 1580 2059 3750 3775
3985 4664 6277 6285 6449
6th Prize Rs.50/-
0034 1881 3520 5107 7108 8400
0203 2103 3782 5123 7145 8405
0355 2193 3784 5379 7168 8679
0450 2325 3871 5477 7194 8873
0576 2397 3877 5597 7255 9071
0730 2441 3885 5707 7329 9156
0774 2481 3896 5750 7753 9176
0805 2593 3952 5917 7809 9178
0883 2707 4212 5970 7908 9444
0948 2905 4242 6040 8011 9535
1053 2907 4392 6094 8092 9578
1177 2968 4582 6119 8168 9611
1248 3072 4612 6139 8172 9703
1475 3100 4677 6169 8248 9786
1637 3309 4763 6264 8312 9875
1668 3387 4962 6350 8322
1820 3466 4995 7044 8369

# ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి లోని సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఈ ఎస్ఎల్బీసీ భేటీ కొనసాగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, నాబార్డు అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా సంఘాలకు సహా వివిధ వర్గాలకు బ్యాంకర్లు అందించాల్సిన రుణాలపై సమీక్షించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరమని మంత్రి చెప్పుకొచ్చారు. ముద్ర పిఎంజిపి వ్యవసాయం పారిశ్రామిక రుణాలపై ప్రధానంగా చర్చించారు. ఇక కౌలు రైతులకు రుణాల మంజూరులో కృషి చేయాలనే కోణంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీ రుణాల మంజూరుపై చర్చించారు. కౌలు రైతుల రుణాలపై ప్రత్యేకంగా డిస్కషన్ చేశారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెప్పుకొచ్చారు. సిబిల్ స్కోరును ప్రత్యేకంగా చర్చించకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల్లో రుణాల మంజూరుపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్ఎల్బిసి లీడ్ బ్యాంక్ గా ఉన్న యూనియన్ బ్యాంక్ జీఎం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 228 వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ఆర్థిక వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఆగిపోయిన సంక్షేమం ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టడమే మా ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం కష్టపడి పని చేసే యువత ఏపీకి ఉన్న అదృష్టం ప్రధాని అత్యంత అద్భుతమైన స్కీంలు పెట్టి బ్యాంకులకు టార్గెట్లు ఇస్తున్నారు. బ్యాంకులు టార్గెట్లు పూర్తి చేకుండా ఇలా సమావేశాలు పెట్టుకోవడమే సరిపోతుంది. ఒక కో ఆర్డినేషన్ కమిటీ వేసి కనుక్కుంటున్నా ఇంకా ఏదీ ముందుకు వెళ్ళడం లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖా కార్యదర్శి నాగరాజు మద్దిరాల, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ రాష్ట్ర శ్థాయి బ్యాంకర్ల కన్వీనర్ సివియన్ భాస్కరరావు నబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ , జి ఎస్ రావత్, సిడ్బి సిఎండి మనోజ్ మిత్తల్, ఎస్ఎల్బిసి కోఆర్డినేటర్ రాజబాబు, చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఆర్థిక శాఖా కార్యదర్శి జానకి, అదనపు కార్యదర్శి నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరై చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరై తెలుసుకోవాలి. వేట గాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మికిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడ వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

## ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఈ విధానాన్ని అనుసరించి, ఆహార శుద్ధి రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా మూడు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. స్థానిక ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు ఉత్పత్తి-మార్కెట్ అనుసంధానంపై దృష్టి సారించే విధంగా సమగ్ర విధానాన్ని విడుదల చేసింది పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ సర్టిఫికేషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు విలువ జోడింపు శీతల గడ్డం గులు, ల్యాబ్‌లకు ప్రోత్సాహకాలు అందించ నున్నట్లు పేర్కొంది. ఈ దిశగా రూ.250 కోట్ల కార్పస్ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

# భారీ వర్షాలతో కూలిన గుడిసెలు: పారుతున్న కలుజులు

## శ్రీకాళహస్తిలో డివిజన్‌లో రోడ్లన్ని అస్తవ్యస్తం- పరిశీలించిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ప్రజా జీవనం స్థంభించింది. గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించి జనజీవనంలో ఏర్పడ్డ అవాంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. తొండమనాడు చెరువు కలుజు పారుతుండటంతో పరిస్థితిని పరిశీలించారు. ఏడు గ్రామాలకు ఈ చెరువు ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు 238 మి.మీల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులోనే 152 మి.మీల వర్షపాతం నమోదైంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తిలో సాధారణ సగటు వర్షపాతం కన్నా 9 మి.మిలు అధికంగా నయోదైంది. అలాగే ఏర్పేడులో సాధారణ సగటు వర్షపాతం 212.4 మీ.మిలు కాగా 252 మి.మీలు, తొట్టంబేడు మండలంలో సాధారణ సగటు వర్షపాతం 223.9 మి.మీలు కాగా 208 మి.మీలు రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 167.3 మి.మీలు కాగా 183 మి.మీలు నమోదైంది. అంటే అక్టోబర్ సాధరణ సగటు వర్షపాతం కన్నా అధికంగా నమోదైంది. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అల్పపీడనంతో కురిసిన వర్షాల్లో ఒక్క రోజు ఏర్పేడు మండలంలో అత్యధికంగా 98 మి.మీలు వర్షపాతం నమోదైంది. మండలంలోని కందాడు పంచాయతీలోని చిన్నప్పగుంట గిరిజన కాలనీలో పర్యటించారు. ఇక్కడ కూలి గుడిసెలు, నేలకొరిగిన మట్టి ఇళ్ళను గమనించిన కలెక్టర్ వెంకటే శ్వరన్ చలించారు. ఈ గిరిజనులకు ఎందుకు ఇంకా పక్కా ఇళ్ళు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ కాలనీలో జి.గంగమ్మ, చంద్రమ్మ, ఎం.చెంచమ్మ, మట్టి మిద్దెలు కూలిపోవటాన్ని గుర్తించారు. అక్కడ గిరిజనుల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పేదలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఇంకెంత కాలం మీరు ఇలా కూలిపోయే గుడిసెల్లో నివాసముంటారు? నేను మీకు ఎన్‌టిఆర్ హౌసింగ్ కింద ఇళ్ళు నిర్మించి ఇస్తాము. బాధితులు అందరూ చక్కగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గిరిజన కాలనీ వాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జేజేఎం పథకంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి రన్నింగ్ వాటర్ కావాలని కోరారు. గిరిజనుల కాలనీ వాసులకు ఇచ్చిన హామీని 'దీపావళి' శుభసమయంలో ప్రారంభించాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులకు సూచించారు. ఇక్కడ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు, పట్టాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం పాల్గొన్నారు.



గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్

# శాంతించిన వరుణుడు - తిరుమలకు తప్పిన తుఫాన్ ముప్పు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం మూడు రోజులు తిరుపతిజిల్లాతోబాటు తిరుమలను వణికించింది. బుధవారం సాయంత్రానికి తిరుపతి, తిరుమల, శ్రీకాళహస్తి, పుత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లో వాయుగుండం ప్రభావం తగ్గుముఖం పట్టింది, గురూవారం ఉదయం తడ సమీపంలో వాయుగుండం తీరం దాటినా శాంతించింది. దీంతో ఊహించినపరిస్థితులకంటే భిన్నంగా వరుణుడు కరుణించాడు. గురువారం ఉదయం 6గంటలకు సూర్యుడు కనిపించడంతో తిరుమల, తిరుపతివాసులు కొంత సంతోషం చెందారు. గత మూడురోజులు అల్పపీడనం ప్రభావంతో వరదలతో అతలాకుతలమైన జనజీవనం గురువారం ఉదయం నుండి కొంత మెల్లగా తేరుకుని పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. మరీ తిరుమలను వణికించిన వరదలు గురువారం ఉదయానికి పూర్తిగా చినుకులేకుండా పోయింది. దీంతో తిరుమల ఘాట్‌రోడ్లు కూడా శుభ్రంగా మారాయి. వాహనాలు తిరుమలకు సాఫీగా సాగాయి. ఎక్కడా ఎటువంటి అంతరాయం కలగలేదు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఘాట్ రోడ్లు ఉన్నాయి. మూడు రోజులు బలమైన వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం కూడా రెండోఘాట్‌లో పెద్దపెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. వీటిని తొలగించినా భక్తుల్లో భయం తొలగలేదు. గురువారం ఉదయానికి వరదలు పూర్తిగా శాంతించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి అధికారులు మరింత దృష్టి సారించారు. తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలు పులు, పూర్తిగా కొండచరియలు జారిపడే అవకాశం ఉంది. గత మూడురోజులు తిరుమలలో 103మిల్లీమీటర్ల వర్షపాతంనమోదైంది. భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి బండరాళ్ళు పడేసూచనలు ఉన్నాయి. తిరుమలకు తుఫాన్‌ముప్పు తప్పింది.





## వైఎస్సార్సీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ రాజ్యాంగం దుష్ట చర్యలను సహించమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు. కుట్రలు, కుయుక్తులతో తమను, పార్టీని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఆయఆపార్టీ జిల్లాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. పార్టీ నేతలు, కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎవ్వరు ఇందుకు భయపడవద్దని, తగిన రీతిలో బదులిద్దామన్నారు. మీకు అండగా నేను నిలుస్తానన్నారు. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తాను. చంద్రబాబు విష్ప్రచారాన్ని, ప్రభుత్వ దురాగతాలను గట్టిగానే తిప్పి కోడదామన్నారు.. ఈ సమావేశంలో పార్టీ పూర్తి స్థాయి కార్యవర్గాల ఏర్పాటు సహా పలు అంశాలపై చర్చించారు.. బూత్ లెవల్‌లో పార్టీ కేడార్‌ను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసు కోంటున్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల వారీచారు.. ఇక పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి :మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ సమస్యలను ఏకరవు పెట్టారు. ప్రతి ఒక్కరి విజ్ఞపి_ని పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలసి హత్య చేశారని, విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీ నగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడంకు చెందిన పిల్లపాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## సెక్రటేరియట్‌లో అందుబాటులో గుండెపోటు నివారణ ఇంజక్షన్లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం సివిల్ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజక్షన్ టెనెక్టెప్లేస్ అందు బాటులో ఉందని, అత్యవసర సమయాల్లో ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.హదస్సా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన అదనపు ఎస్పీ బి.సాంబయ్య తీవ్రమైన గెండెపటుతో తమ డిస్పెన్సరీకి రాగా వెంటనే ఆయనకు టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి, స్టెబిలైజ్ చేసి ప్రాణాలను కాపాడటం జరిగిందని ఆమె తెలిపారు. సెక్రటేరియట్ 108 వాహనంలో గుంటూరు గవర్నమెంట్ ఆసు పత్రికి తదుపరి వైద్యసేవలకై వెంటనే తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శులు హెల్త్ డైరెక్టర్లు ఉన్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

## విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచరాణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాదికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. తమపై రెడ్‌బుక్ రాజకీయం చేయడం సాధ్యం కాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.



# తిరుమల సమాచారం

## హిమగిరులుగా ఏడుకొండలు

### - పొంగమంచులో వెంకన్న ఆలయం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత మూడురోజులుగా కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్‌సి టోల్‌గేట్, దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి. ొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీ హిల్స్‌లో చలి కాలంలో మంచుతో కప్పేసినట్లు తిరుమలలో ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గరుడునిపై మలయప్పఅభయం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిండుపున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి భక్తులకు గరుడునిపై కటాక్షించాడు. పౌర్ణమిఘడియలు సందర్భంగా రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దగరుడునిపై కొలువుదీరిన స్వామివారికి ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢవీధుల్లో కదిలింది. ఈనెలలో బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని 8వతేదీ రాత్రి విశేష గరుడసేవ జరగ్గా మళ్ళీ గురువారం పున్నమివేళ ఈ వాహనంపై దేవదేవుడు భక్తులను అభయమిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ భాస్కర్, సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విఎస్ఓలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో మల్టీలెవెల్ పార్కింగ్ పై దృష్టి

### - ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు నిర్దిష్టమైన పార్కింగ్ ఏర్పాటు - టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యతో బాటు వాహనాలు పెరిగిపోతున్నాయని, పార్కింగ్ సమస్య అదిగమించేందుకు మల్టీలెవల్‌పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమలకు వచ్చే వివిధ వర్గాల భక్తులు, ప్రైవేటువాహనాలు, ట్యాక్సీలుకు సూచిక బోర్డులు ,నిర్ధిష్టమైన పార్కింగ్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులతోబాటు టిటిడి సిబ్బంది కూడా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సేవలందించాలని సూచించారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై గురూవారం సాయంత్రం టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, సిఐ హరిప్రసాద్, విజిలెన్స్ అధికారులతో కలసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించే ట్యాక్సీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని, విధిగా నిబంధనలు పాటించేలా విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు రాష్ట్రరవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దత్తాత్రేయ ఆలయంలో నేడు బృందావనార్చన సేవ



**తిరుపతి,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల దత్తాత్రేయ స్వామి మందిరంలో నేడు శుక్రవారం ఉదయం 9.30గంటలకు బృందావనార్చనసేవ జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలంలోని మొగలిచెర్ల గ్రామంలో వెలసిన దత్తాత్రేయ స్వామి మందిరంలో జరిగే ఈ సేవలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఇసుక, లిక్కర్ జోలికొస్తే తీవ్ర పరిణామాలు!

## - ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

**ఒంగోలు, ప్రభాతవార్త** ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఎమ్మెల్యేల వల్లే వస్తుంది. సంపాదన కోసం వారు నియోజకవర్గంలో ప్రతి దాంట్లో కమీషన్లు తీసుకోవడం ప్రతి పని తమ కనుసన్నల్లో జరగాలని కోరుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది. గత అనుభవాలతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఈ సారి రూట్ మార్చారు. ఎమ్మెల్యేలను మొదటి నుండి కట్టడి చేసి సరైన మార్గంలో వెళ్లేలా చేయాలనుకుంటున్నారు. అందుకే సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. తాజాగా బుధవారం కేబినెట్ భేటీలోనూ అదే చెప్పారు. ప్రత్యేకంగా టీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి అవే హెచ్చరికలు వినిపించబోతున్నారు. గత ప్రభుత్వం ఇసుక దోపిడికి పాల్పడిందని, టీడీపీ ఆరోపిస్తూ వచ్చింది. అందుకే తాము రాగానే ఉచిత ఇసుక పాలసీని ఇస్తామని హామీ ఇచ్చింది. అన్నట్లుగానే ఉచిత ఇసుక పాలసీ తెచ్చింది. కాని చాలా చోట్ల నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. దీనికి కారణం ఎమ్మెల్యేల జోక్యమేనని ఆరోపణలు వచ్చాయి. అంతే కాకుండా మంత్రి ఇలాకలో జరుగుమల్లి మండలం నుంచి ప్రతి రోజు రాత్రులు ఇతర జిల్లాలకు చెందిన 15 టిప్పర్లతో రోజంతా ఇతర జిల్లాలకు ఇసుక తరలిస్తున్నా దానిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని అన్నారు. రాష్ట్రమంతటా అనేక ప్రాంతాల్లో ఇసుక మాఫియాలు అధికంగా ఉన్నాయి. తాజాగా లిక్కర్ పాలసీ విషయంలో కొంత మంది ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్నారని నివేదికలు చంద్రబాబుకి వచ్చాయి. సిండికేట్ అయ్యారని, లాటరీలో దుకాణాలు వచ్చిన వారిని బెదిరించారని చెప్పుకున్నారు. దీంతో చంద్రబాబు నేరుగా ఇంటిలిజెన్స్ నుంచి నివేదికలు తెప్పించుకుని ఇలాంటి పనులు చేస్తున్న వారికి హెచ్చరిక సంకేతాలు పంపించారు. ఎమ్మెల్యేలు ఇలా అక్రమ సంపాదనకు అలవాటు పడకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మొదట్లోనే వారిని అడ్డుకుంటే సమస్య ఉండదని అను కుంటున్నారు. నిజానికి ఇసుక, లిక్కర్ అనేది ఎమ్మెల్యేలకు ప్రధాన ఆధాయ వనరుల్లో ఒకటిగా ఉండేది. గత ప్రభుత్వంలో ఇది కేవలం పై స్థాయిలో ఉన్న వారికి మాత్రమే ఆదాయ వనరులుగా మారిందని అందుకే వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేశారని చెబుతున్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో పాత విధానాలే తీసుకువచ్చినా నిజాయితీగా లిక్కర్ దుకాణాలను వేలం పాటలో దక్కించుకుంటే పర్వాలేదు. కానీ దందాలు చేయాలనుకుంటే మాత్రం సాధ్యం కాదని సంకేతాలు పంపుతున్నారు. ఇలా ఎమ్మెల్యేలు లిక్కర్, ఇసుకలో పదే పదే జోక్యం చేసుకుంటే ప్రజావ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది అందుకే వారిని కట్టడి చేస్తున్నారు.

వార్త


దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్.జి.ఇంగర్సాల్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య!


రానురాను ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణలో విద్యాప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయి. విద్యనేకాదు విద్యార్థులతోసహాఏకంగా విద్యాసంస్థలను అమ్ముకొని వ్యాపారంచేసే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు కాంట్రాక్టర్లు వీరందరిని మించి రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగే సామర్థ్యంగల అధికారులున్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యను అందించే సామాజిక బాధ్యతగా భావించి నిర్వాహకులు ఆ బడులు నడిపేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.పాఠశాల విద్యతోనే చదువులకు స్వస్తి చెప్తున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉండొచ్చు. మొన్న కరోనా సమయంలో బడులు నెలల తరబడి మూతపడడంతో బడిబాట వదిలిపెట్టారు. ఇప్పుడు తిరిగి తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించినా కొనసాగలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నాణ్యత అయినచదువు లభ్యంకాదనే నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలంగాణప్రభుత్వం కొత్తగా యంగ్‌ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల భవనాలకు మొన్నఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రతిపాఠశాలలో 2,500మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేవిధంగా తొలిదశలో ఇరవైఎనిమిది నియోజకవర్గాల్లోయంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్ణయించినా కొన్ని అనివార్య కారణాల వల్ల ఇరవై భవనాలకు శంకుస్థాపన చేశారు. పేద, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాలల ద్వారా కృషిచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గా లకు విస్తరించే ప్రతిపాదనలున్నాయి. ఈ పాఠశాలల్లో నైనా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందా?అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మౌలికవసతులు, అవసరం మేరకు సిబ్బంది చేకూర్చగలుగుతారా? అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలు అందించేవిధంగా బోధకులకు శిక్షణ ఇప్పించగలుగుతారా? లాంటి ప్రశ్నలు ఎన్నో కిందిస్థాయిలోతర్జన భర్జనలు అవుతున్నాయి. వాస్తవంగా చూస్తే పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని రాజకీయ జోక్యంతోనే విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపేమొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు.గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. మొన్న శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యకు సంబంధించి విస్తుపోయేవిషయాలు వెలుగుచూశాయి. 2021-22లో విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిది వేల నూటఎనభై తొమ్మిది మందిఉండగా, ప్రైవేట్‌బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23నాటికిప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతగ్గి, ప్రైవేట్ స్కూళ్లలోపెరిగిపోయింది. సర్కారు బడుల్లోకంటే ప్రైవేట్ స్కూళ్లలో దాదాపు రెండు లక్షల మందికిపైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24నాటికి ప్రభుత్వ స్కూళ్లవారీసంఖ్య మరింత దిగజారింది.సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్పైనాలుగు లక్షలకు పైగా ప్రవేశాలు చేరుకున్నాయి. అంటే ప్రస్తుతం దాదాపు ప్రభుత్వస్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ప్రవేశాలు పొందారు.ఇదేపరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? కారకులెవరు,కారణాలు ఏమిటి అనేది అటు పాలకులకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ తెలియందేమీకాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకుబాగానే ఉంటున్నాయి.ఆచరణకువచ్చేసరికి అసలు సమస్యలు బయటకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా విద్యా రంగంపై వేలాది కోట్లు వెచ్చిస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.బాలబాలికలనుభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే కొత్తకొత్త పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేయడం కాదు విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.




బెంజిమెన్ ఫ్రాంక్లిన్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### యుద్ధాలను పట్టించుకోని యుఎన్‌ఓ

భయంకరమైన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక 1920లో యుద్ధ నివారణ నిమిత్తం నానాజాతి సమితి ఏర్పడింది.1939లో రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. దీన్ని కట్టడి చేయడంలో విఫలమైన కారణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 1945లోపెద్ద దేశాల కలయికతో ఐక్యరాజ్యసమితి నిర్మితమయింది. కానీ యుద్ధోన్మాదులు యుద్ధాలను చేస్తూనేఉన్నారు.అపార ప్రాణ నష్టం, ఆస్తిపాస్తులుధ్వంసం జరుగుతూనేఉంది. కానీ ఐక్యరాజ్య సమితిలోనిసెక్యూరిటీ కౌన్సిల్ యుద్ధాలను నియంత్రించలేక తన చేతకానితనాన్ని నిరూపించుకుంటున్నది. మన దేశం మీద చైనా, పాకిస్థాన్‌లు అడపా దడపా యుద్ధాలను చేస్తూనే ఉన్నాయి. ఏ యుద్ధాలు జరిగినా యుఎన్‌ఓలో చలనం మాత్రం కనబడుట లేదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఓట్ల రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

సనాతన ధర్మం గురించి డిప్యూటీ సిఎమ్‌గారు న్యాయ సమ్మతంగా పోరాడుతుంటే ఆయన ఏమిచేసినా ఏవో అర్థం పర్థం లేని వీడియోలు పెట్టి, చెత్త ఇంస్టాగ్రామ్‌లు జోడించి కొంత మంది ప్రజ్ఞాపాటవాలు తమకే అన్న భావనతో ఆయనను అదే పనిగా దూషించడం చేస్తున్నఈ పెద్ద మనుషులకు,సెక్యూలరిజంఅంటే వారేస్వయంగా శాసనాలు రాసినట్టు ఫోజుకొట్టు ఈ మహానుభావులు మరీ హిందూదేవతల విగ్రహాల ధ్వంసాలు, వాటికి చేసే అవమానాల గురించి నోరు విప్పరే.తేలుకుట్టిన దొంగల్లగానోరు కుట్టేసుకున్నారేందుకు? కేవలంవిషయాలను రాజకీయంగా మలచి మతాలను మనుషులనువిడదీసి పైశాచిక ఆనందం పొందడం న్యాయమా?.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### రెగ్యులర్ వి.సిల నియామకం చేపట్టాలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ ఉపకులపతి పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వివిధఐ.ఏ.ఎస్ అధికారులను ఇన్చార్జి వి.సిలుగా నియమించారు.వారు సక్రమంగా యూనివర్సిటీ వైపు రాకపోవడం సమస్యలు తెలుసుకోకపోవడం వల్ల యూనివర్సిటీలలో పాలన గాడి తప్పింది. రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు.తక్షణమే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిలను నియమించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజీనామా చేయండి

రాష్ట్రానికి బదలీ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులు, రాష్ట్రంలో పనిచేయడానికి విముఖతతో డిఓపిటి ఆదేశాలపై క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడా చుక్కెదురవడంతో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా వీరి పిటిషన్‌ను తిరస్కరించినందున వీరు వెంటనే తమఉద్యోగాలకు రాజీనామా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది.ఇష్టంలేని చోట పనిచేసినా, ప్రజలకు ఏమాత్రం సేవ చేయరు! నిజానికి ఇటీవలి కాలంలో ఈ ఐ.ఎ.ఎస్.లు ఏమాత్రం సేవా భావంతో పనిచేయడం లేదు. అధికారంలోఉన్నవారితో లాలూచీ అయిప్రజలను పిండుకు తింటున్నారు. వీరికి భారీవేతనాలు, సకల సదుపాయాలు కల్పించినా పనికిపోతురాజు,తిండికి తిమ్మరాజుల్లాతయారయ్యారు. అసలు కాలం చెల్లిన ఈఐఎఎస్ వ్యవస్థను రద్దు చేయాలి. జమిలి ఎన్నికల కంటే ఇది ముఖ్యమైన అంశం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అంతరిక్ష ప్రయోగాల్లో అద్భుతం

అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష రంగ సంస్థ స్పేస్ ఎక్స్ అద్భుతం సాధించింది. ఇందుకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్ బేస్ ప్రయోగ వేదిక సాక్ష్యంగా నిలిచింది. రాకెట్‌ను నింగిలోకి పంపాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించేందుకు సాయపడే కొత్త రకం సాంకేతికతను స్పేస్ ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. రాకెట్‌లోని 71 మీటర్ల ఎత్తైన బూస్టర్ స్పేస్ క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంఛ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. భారీ ఫస్ట్ స్టేజీ బూస్టర్ తిరిగి లాంఛ్ ప్యాడ్‌కు తిరిగి రావడం ఇదే తొలిసారి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సుప్రీం మొట్టికాయలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతీ శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను దహనం చేయడమే. ఆయా ప్రభుత్వాలు తూతూ మంత్రంగా జరిమానాలతో సరిపెడుతూ పంట వ్యర్థాల నిర్వహణ సరిగ్గా పట్టించుకోవడం లేదు. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు ఆయా ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. కాలుష్య రక్కసిపై పోరులో విజయం సాధించాలంటే పౌరసమాజం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్దిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యుపిఎస్‌తో లాభనష్టాలు ఇవే!

**పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.**

**సి.వి.ప్రసాద్**

దేశంలో, రాష్ట్రంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు పరచాలంటూ 2004 సెప్టెంబర్ నుండి ఉద్యోగ వర్గాల్నీ డిమాండ్ చేస్తూనే ఉన్నవి. కాని వస్తూపోతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు.కాని అసలుసమస్య 2019 నుండి ప్రారంభమైంది. ఓపిఎస్ ఇస్తామన్న వారి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభమైంది వారం రోజులే అయినా ఓపిఎస్ అమలుకు నోచుకోలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో రేకెత్తించిన ఉద్యమ జ్వాలలు ప్రభుత్వంతో చర్చల వైపు అడుగులు వేశాయి. దీంతో అసలు రంగు బయటకు వచ్చేసింది. సిపిఎస్ రద్దు చేసే ప్రసక్తే లేదని తేలిపోయింది. జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానం వెలుగులోకి వచ్చింది. జిపిఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే ఉద్యమాలు ఏపీలో జరగకపోవటం వల్లే అసెంబ్లీ తీర్మానాలు, యాక్ట్‌లు, ఉత్తర్వులు వెలువడ్డాయి. 21 అక్టోబర్ 2023 నుండి ఉద్యోగులకు వర్తించేలా జీవో 54 విడుదలైంది. ఇంత జరుగుతూ ఉండగానే ప్రభుత్వం మారిపోయింది. సిపిఎస్ రద్దుపై ఆశలు చిగురించే విధంగా అడుగులు వేయాల్సిన కొత్త ప్రభుత్వం జిపిఎస్ అమలు తేదీని నోటిఫై చేస్తూ, పాత గెజిట్ విడుదల చేయటం వివాదాస్పదంగా మారింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ జిపిఎస్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించటంతో ఉద్యోగ సంఘాలు హర్షించాయి. దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పింఛను పథకంపై వెల్లువెత్తుతున్న నిరసనలను గుర్తించిన ఎన్‌డిఏ-2 ప్రభుత్వం ఎస్‌పిఎస్ సమీక్షించుటకై కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఆధ్వర్యంలో గత ఏడాది కమిటీని వేయటం జరిగింది. సిపిఎస్ సమీక్ష కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపిఎస్)పై పలు సిఫారసులు చేసింది. వీటిని ఆమోదిస్తూ కేంద్ర క్యాబినెట్ 24 ఆగస్టు 2024 నిర్ణయం ప్రకటించింది. యుపిఎస్‌తో 25లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల అభీష్టం మేరకు 90లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు లబ్ధి పొందేటట్లు రూపొందించారు. వీటిలో మూడు అంశాలు ముఖ్యమైనవి. 25 ఏళ్ల సర్వీస్‌కు పూర్తి పెన్షన్, ఉద్యోగి (పింఛనుదారుడు) మరణించిన సందర్భంగా 60 శాతం కుటుంబ పింఛన్,పదేళ్ల సర్వీసు నుండి ఉద్యోగులకు కనీస పింఛను 10,000 కల్పిస్తామంటూ, ఇతర పింఛను ఆర్థిక లాభాలపై స్పష్టమైన వైఖరి వెల్లడించలేదు. 28 ఏళ్లకు పూర్తి పింఛను ఓపిఎస్‌లో వస్తే యుపిఎస్‌లో 25 ఏళ్లకే చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇది ఓపిఎస్ కంటే యుపిఎస్‌లోనే మేలు కలిగిస్తున్నది.ఓపిఎస్‌లో చివరి మూల వేతనం ఆధారంగా పింఛను లెక్కిస్తారు. కాని యుపిఎస్‌లో 12 నెలల మూల వేతన సగటును పింఛనుగా నిర్ణయిస్తారని తెలపటం వల్ల కొంతమేర పింఛను తగ్గే అవకాశం ఉంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముగానే యుపిఎస్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేయటం జరిగింది.ఇది ఉద్యోగుల సర్వీస్ పెన్షన్ హక్కును పూర్తిగా కాలరాస్తుంది. వేతనంలో మూలవేతనం కరువు భత్యాల మొత్తంలో 10శాతం కొత్త పెన్షన్‌కు మినహాయింపులు కొనసాగిస్తూ దీనికి ప్రభుత్వం జమ చేసే అనుబంధం మొత్తాన్ని 14 నుంచి 18.5




శాతానికి పెంచారు. మొత్తం కాంట్రిబ్యూషన్ ఉద్యోగినచ్చిన పథకాలలో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవటం, పదవీ విరమణ నాడు దాచుకున్న మొత్తాలు, చెల్లింపులపై స్పష్టత లేకపోవటం యుపిఎస్ లోపం. యుపిఎస్‌లో హామీ ఇవ్వబడిన పెన్షన్,కుటుంబ పెన్షన్,కనీస పెన్షన్‌పై ఆల్‌ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామన్నారు. కాని పిఆర్‌సిని అనువర్తింప చేస్తామని తెలపలేదు. దీంతో మూలపింఛను జీవితకాలంలో మార్పు ఉండదు. దీంతో జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదు. సూపర్ యాన్యుయేషన్ పదవీవిరమణ తేదీ నాటికి గ్రాట్యూటీతో పాటు (మూల వేతనం + కరువు భత్యం)లో 1/10 వంతు నెలవారీ పారితోషికం పూర్తి చేసిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు చెల్లిస్తామని, ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదనే యుపిఎస్ నియమం ఓపిఎస్‌లో మూలపింఛను తగ్గించే కమ్యుటేషన్ పెన్షన్ ఆర్థిక లాభాన్ని పోలిఉంది.దీంతో 40 శాతం పెన్షన్ తగ్గే ఓపిఎస్ కమ్యుటేషన్ నిబంధనకు ఉపశమనం కలిగించినట్లయింది. ఇక్కడ యుపిఎస్ నిబంధన ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నదని స్పష్టం అవుతున్నది.ఇక్కడ పింఛను ఆర్థిక లాభం తగ్గిందేగాని నెలవారీ పింఛనులో కోత పడలేదు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, డెత్ కంరిటైర్మెంట్ గ్రాట్యూటీ,సర్వీసుగ్రాట్యూటీ లెక్కింపు విధానంపై యుపి ఎస్‌లో స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ పింఛను ఉద్యోగి మరణానంతరం హామీ ఇవ్వబడిన పింఛన్‌లో 60 శాతం చెల్లిస్తామని యుపిఎస్ నిబంధన తెలియజేస్తున్నది. కాని సర్వీసులోఉండి ఉద్యోగి మరణించినప్పుడు చెల్లించే కుటుంబ పింఛనుపై స్పష్టత లేదు. యుపిఎస్‌లో ఓపిఎస్ పెన్షన్ తగ్గింపు లేకుండా చెల్లించే ఎన్‌హాన్స్‌డ్ ఫ్యామిలీ పెన్షన్‌కు తిలోదకాలు ఇవ్వటం జరిగింది. నార్మల్ కుటుంబ పింఛన్ మాత్రమే కొనసాగిస్తున్నట్లు యుపిఎస్‌లో స్పష్ట పరిచారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులకుజీవన భద్రత కొంతమేర తగ్గినట్లుఅయింది.ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ అమలుకు కేంద్రం ఆమోదిస్తూ రాష్ట్రాల్లో కూడా అమలుకు ఐచ్ఛికం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎటువంటి వేతన మినహాయింపులు లేకుండా ఓపిఎస్ విధానంతో భద్రతగల నెలవారీ పింఛను,గ్రాట్యూటీ కమ్యుటేషన్ మొదలగు పింఛన్ ఆర్థిక లాభాలు లభిస్తాయి. కాని నెలవారీ వేతన కత్తిరింపులతో యుపిఎస్‌లో అరకొర భద్రత లేనిపింఛను, కుటుంబ పింఛను, గ్రాట్యూటీ చెల్లిస్తారు.ఈ తేడాను ప్రభుత్వంవెచ్చించే 15.5శాతం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ సమన్వయం చేస్తుందన్న ఆశ లేకుండా పోయింది. పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. ●

# మేక్ ఇన్ ఇండియా ఉద్యోగ ఉత్పత్తి ఎంత?

**డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు**

రెండువేల పద్నాలుగు సెప్టెంబరు 25న ప్రారంభించిన మేకిన్ ఇన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగితను పెంచాలని అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ,విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలిరోజుల్లోనే నిర్ణయించారు. 2014 నుంచి 2023వరకు ఎఫ్‌డిఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఎఫ్‌డిఐ నిబంధనలను సులభతరం చేయడం వలన వ్యాపారాన్ని సులభంగా కొనసాగించడానికి వీలు కల్పించడం వలన ఈ ఎఫ్‌డిఐలు భారీగా పెరిగాయి.ఆటోమొబైల్ రంగంలో పురోగతి, ఫార్మాస్యూటికల్ రంగం గ్లోబల్ హబ్‌గామారడం, ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి, రక్షణ రంగంలో కూడా స్వాలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు,విద్యుత్ నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే జరిగింది. ఆర్థికాభివృద్ధిలో 10 సంవత్సరాల ఫలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టేకాలానికిఫలాలు అందుకునే కాలానికి మధ్యగల కాలం చాలా ఎక్కువనే చెప్పాలి. ఈపథకాన్ని ప్రారంభించిన పాలకులు పది సంవత్సరాల కాలం వారే అధికారంలో ఉండటం గమనార్హం. అభివృద్ధి స్థాయిని పెంచలేకపోవడానికి ఈ పథకం పురోగమనానికి అనేకరంగాల అల్పాభివృద్ధికి అవరోధాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధిలేకపోవడం మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఒకవైపు, మరొకవైపు స్వదేశీ విదేశీ పెట్టుబడులే మేక్ ఇన్ ఇండియా ముందుకు తీసుకొనిపోలేక పెట్టుబడిదారులకు ముందుగా దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడులు పెట్టలేరు. అటువంటప్పుడువీరిపై ఆధారపడ్డ మేక్ ఇన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. 2014లో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 15నుండి 25శాతానికి పెంచాలని పారిశ్రామిక రంగంలో అదనంగా 100 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పించాలని 2014లో ఏర్పడిన కొత్తప్రభుత్వం నిర్ణయించింది. 2001-2012 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల వాటా జిడిపిలో 8.1శాతం కాగా 2012-2023 మధ్యకాలం నాటికి 5.5శాతం పడిపోయింది. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 2013-14లో 16.7శాతం కాగా 2023-24నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉద్యోగిత శాతం 2012లో 12.6శాతం కాగా 2023 నాటికి 11.4 శాతానికి తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ఓ అధికారికంగా తెలియచేసింది. అత్యధికంగా ఉద్యోగితను ఉపాధిని కల్పించే అసంఘటిత రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుండగా 2022-23 నాటికి 30.6 మిలియన్లకు తగ్గిపోయింది. అనగా 8.2 మిలియన్ల మంది అసంఘటిత రంగంలో నిరుద్యోగులైనారు.ఫలితంగా 2018-19లోశ్రామిక జనాభాలో 42.5శాతం వ్యవసాయరంగంలో పనిచేస్తుండగా 2022-23 నాటికి 45.8 శాతానికి పెరిగిపోయింది. ఈ విధంగా మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగితను కల్పించే బదులుగా నిరుద్యోగిత పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్నతరహా,మధ్యతరహా పరిశ్రమలనునిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండు,పెట్టుబడులలో ఆర్థికవ్యవస్థలో తగ్గిపోయిప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది.ఫలితంగా 2024 ఆకలి సూచికలో 127దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది.కొనుగోలు శక్తి లేకప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 10 సం॥లైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశప్రజలకు నిరాశ మిగిలింది. ●

# భారత్‌పై అమెరికా ఎన్నికలు ప్రభావం చూపేనా?

**డా: చిట్యాల రవీందర్**


అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఆధారపడి, భారత్‌తో అమెరికా సంబంధాలు ఎలా మారతాయో అనేది మనకు ముఖ్యం. బైడెన్ ప్రస్తుత అధ్యక్షుడు, కమలా హారిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పటి పరిస్థితి అలా వుండగా, 2020లో ఈ ఇద్దరు నాయకత్వంలో, అమెరికా-భారత్ సంబంధాలే కొద్దిగా సుస్థిరంగా ఉన్నాయి. ఈ కాంపైన్ గెలిస్తే, పలు మార్పులు, ముఖ్యంగా వలసవాదులు, వాణిజ్యం, సాంకేతిక సహకారం, పౌర హక్కుల పరిరక్షణలో చూపించే సానుకూల ధోరణి కనిపించవచ్చు. భారత వలసవాదులకు ముఖ్యంగా హెచ్-1బి వీసాల కోసం సౌకర్యాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. భారతీయ ఐటి వర్కర్లకు ఇది చాలా ఉపయోగకరం. ఆర్థిక సహకారం అంశం పరిశీలిస్తే భారత్, అమెరికా మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి. యూఎస్ టెక్నాలజీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావటానికి బైడెన్-హారిస్ పాలన మరింత ప్రోత్సాహకరంగా వుండవచ్చు. ఈ విషయంలో, భారత్‌కు పర్యావరణ అనుకూల సాంకేతికత, ఎనర్జీ ట్రాన్సిషన్‌కు మద్దతు లభించే అవకాశం ఉంది. ఇక మన దేశానికి ముఖ్యమైన భారతీయ అమెరికన్ వలసవాదుల విషయాన్ని చూస్తే, కమలా హారిస్ భారతీయ మూలాలు కలిగిన నేత కావటంతో, ఆమె వలసవాదుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిఉంటారు. ఇక డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఆయన అధ్యక్షతన 2016 నుండి 2020వరకు ఉండిన విధానాలను కొనసాగించవచ్చు. అయితే, ఆయన విధానాలు పలు అంశాల్లో కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా వలస విధానాలు, చైనా పట్ల వ్యతిరేక విధానాలు గతంలో కొన్ని వున్నాయి. ట్రంప్, చైనా పట్ల కఠినంగా ఉన్నారు. ఇది భారత్‌కు లాభసాటిగా ఉంటుంది. చైనా-భారత్ విభేదాల సమయంలో ట్రంప్ భారతీయ సైనిక, వ్యాపార ప్రయోజనాలను కాపాడినట్లు ఉన్నారు. చైనా వ్యతిరేక విధానాలు భారత్‌కు సహాయపడే అవకాశం ఉంది. భారత్-అమెరికా రక్షణ ఒప్పందాలు గమనిస్తే,ట్రంప్ పాలనలో బలంగా పెరిగాయి. ఆయన గెలిస్తే, ఈ సహకారం కొనసాగవచ్చు. భారత్‌కు అమెరికా నుండి మరింత రక్షణ పరికరాలు దిగుమతి చేసుకోవచ్చు. వలస విధానాలు చూస్తే,ట్రంప్ వలసవిధానాలు కఠినంగాఉంటాయి.హెచ్-1బి వీసాలపై ఆయన నిర్దిష్ట చర్యలు తీసుకోవటం వల్ల భారతీయ ఐటి వర్కర్లకు ఇబ్బందులు రావచ్చు. అంతర్జాతీయ సహకారం పరంగా చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానానికి కట్టుబడి ఉంటారు. ఈ విధానం వల్ల భారత్, అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు కష్టసాధ్యమవొచ్చు. కాని,అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు ఉండే అవకాశం ఉంది.ఇందువల్ల, భారత్ కోసం సరైన నాయకత్వం ఎవరిదన్నది, ఆ దేశం తన ప్రాధాన్యాలను బట్టినిర్ణయించుకోవటం మంచిది.భారతదేశ విదేశాంగ విధానం పట్లహారిస్, ట్రంప్ విధానాలను పరిశీలిస్తే, ఒక్కో నేత ఒక్కో విధానాన్ని అవలంబిస్తారు. భారత్‌తో సంబంధాలు ఇలా ఉంటాయన్న దానిపై వారిదృక్పథం,గత అనుభవాలు, తాజా రాజకీయ పరిస్థితులను ఆధారంగా తీసుకోవాలి. కమలా హారిస్ బైడెన్ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున, ఆమె విదేశాంగ విధా



నం బైడెన్ విధానాలనే కొనసాగించవచ్చు. 2020 నుండి బైడెన్ పాలనలో భారత్-అమెరికా సంబంధాలు సుస్థిరంగా ఉండటం గమనార్హం.పారదర్శకత, మౌలికత అంశం ముఖ్యమైనదే. హారిస్, మౌలిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు వంటి అంశాలపై దృష్టి సారించవచ్చు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పౌరహక్కుల పరిరక్షణకు మద్దతు ఇవ్వవచ్చు.ఇది భారత్‌కు ఒక విధంగా అనుకూలంగా ఉంటే, మరోవైపు జాతీయ భద్రతా వ్యవహారాల్లో అంతరాయం కలిగించే అంశాలు బయటపడొచ్చు. పర్యావరణ విధానం పరిశీలిస్తే, హారిస్, బైడెన్ పర్యావరణ పరిరక్షణపై గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ఇది భారతదేశంలో పర్యావరణ సమస్యలపై మరింత సాంకేతిక, ఆర్థిక సహాయం లభించవచ్చు.చైనా వ్యతిరేకత అనేది ఇంకోఅంశం. బైడెన్-హారిస్ ప్రభుత్వానికి చైనా పట్ల మితవాదమైన ధోరణి ఉంటుంది. కాని పూర్తిగా సానుకూలంగా అనిపించదు. భారత్-చైనా సరిహద్దు సమస్యల్లో పరోక్ష మద్దతు ఇవ్వవచ్చు. కాని ట్రంప్ కంటే కఠినమైన చైనా వ్యతిరేక విధానం కనిపించకపోవచ్చు. ట్రంప్ విదేశాంగ విధానం ప్రత్యేకం. ట్రంప్ విదేశాంగ విధానం తన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి ఉంటుంది. ఆయన భారత్‌తో తన క్షేత్రస్థాయి రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేశారు. భారతదేశం పట్ల సహానుభూతితో వ్యవహరించారు. దీనివల్ల, భారత్‌కు రక్షణ సామగ్రి, సైనిక సహకారం పెరిగింది.ఆయన తిరిగి గెలిస్తే, భారత్‌కు మరిన్ని రక్షణ పరికరాలు, సైనిక సహకారం అందించవచ్చు. ఆర్థిక సంబంధాలు చూస్తే, ట్రంప్ వ్యాపార విధానాలు, ముఖ్యంగా టారిఫ్‌ల అమలు,వాణిజ్య సంబంధాలపై కఠినంగా ఉంటాయి. భారతదేశం ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, దిగుమతుల పరంగా ఎవరి గెలుపు మెరుగ్గా ఉంటుంది అనేప్రశ్న, అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలను ఎంతగా ప్రోత్సహిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బైడెన్-హారిస్ గెలిస్తే, వాణిజ్య సంబంధాలు ఆలోచిస్తే, బైడెన్-హారిస్ పాలన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై మరింత స్వేచ్ఛను చూపించే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ ఎగుమతులు, అమెరికా మార్కెట్లోకి దిగుమతులు పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. సాంకేతిక సహకారం విషయం ఆలోచిస్తే, బైడెన-హారిస్ పాలన భారతదేశంలోని సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. మళ్లీ ఈ విధానం భారతీయ కంపెనీలు అమెరికా టెక్నాలజీ మార్కెట్లో మరింత భాగస్వామ్యం పెంచుకోవటానికి, భారతదేశంలో మరింత సాంకేతిక వృద్ధికి దోహదపడుతుంది. వలస విధానం, హెచ్-1బి వీసాలపై సానుకూల విధానం భారత ఐటి రంగానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటివి భారతదేశానికి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచు తాయి.తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. పర్యావరణ ఆధారిత వ్యాపారాలు అనేవి, పర్యావరణ అనుకూల వ్యాపా రాలు, శుద్ధమైన ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా బైడెన్- హారిస్ పాలన ఆర్థిక విస్తరణకు మరింత అవకాశాలు ఇవ్వ వచ్చు.ముఖ్యంగా శుద్ధమైన ఇంధనరంగాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే,టారిఫ్‌లు,వాణిజ్య అనుమతులు స్థితి చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం కింద, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల్లో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇది భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతులపై నెగిటివ్ ప్రభావం చూపవచ్చు. అయితే, ట్రంప్ చైనా పట్ల వ్యతిరేక విధానం కొనసాగితే, భారతదేశానికి ప్రత్యామ్నాయసరఫరాదారు అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లో చైనాతో పోటీ చేసే ఉత్పత్తుల్లో. రక్షణ రంగంలో భారతదేశం అమెరికా నుండి పరికరాలు కొనుగోలు చేయటంవలన ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయి. ఇది భారతీయ వ్యాపారులకు, ఉత్పత్తులకు అమెరికాలో మరింత అవకాశాలను తెరిచి పెట్టవచ్చు. ●

# పాక్‌నుంచి ఆయుధాలు, 25 లక్షల క్యాష్‌డీల్

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ను హత్యచేసేందుకు లారెన్స్ బిష్ణోయ్ పథకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను హత్యచేసేందుకు 25 లక్షలు సుపారీ కాంట్రాక్టు తీసుకున్నారని నవీముంబయి పోలీసులు తమ ఛార్జిషీట్‌లో చెప్పారు. మహారాష్ట్రలోని పన్వేల్‌లో ఉన్న ఫామ్ హౌస్‌లోనే సల్మాన్‌ను కాల్చిచంపాలని దుండగులు రెక్కీ కూడా నిర్వహించినట్లు ఛార్జిషీటులో వివరించారు. ఇందులో ఐదుగురి పేర్లు ఉన్నాయి. 25 లక్షల క్యాష్‌తోపాటు పాక్‌నుంచి రప్పించిన ఎకె 47, ఎకె 92, ఎం16 రైఫిళ్లు కూడా సమకూర్చుకున్నట్లు వివరించారు. టర్కిష్ తయారీ జిగానా ఆయుధం కూడా వీరికి ఇచ్చినట్లు తెలుస్తోంది. పంజాబి గాయకుడు సిద్దూ మూసేవాలాను చంపినట్లే ఫామ్‌హౌస్‌లో సల్మాన్‌ను కూడా హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తమ ఛార్జిషీటులో వివరించారు. 18 ఏళ్లలోపు వారినే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇందుకోసం నియమించిందని వీరంతాకూడా పూణె, రాయ్‌గఢ్, నవీముంబయి, థాణె, గుజరాత్ ప్రాంతాల్లో నక్కి ఉన్నట్లు పోలీసులు వివరించారు. సల్మాన్‌ఖాన్ కదలికలు మొత్తం 60 నుంచి 70 మంది నిఘాలో ఉంచారని, ప్రత్యేకించి బాంద్రా ఇల్లు, పన్వేల్ ఫామ్ హౌస్, గోరేగాంవ్ ఫిలిమ్ సిటీ ఈ మూడుచోట్ల ఎక్కువ నిఘా పెట్టారన్నారు. 2023 ఆగస్టు, 2024 ఏప్రిల్ మధ్య కాలంలోనే ఈకుట్రకు పథకరచన జరిగిందని ఛార్జిషీటులో వివరించారు.

హర్యానాలోని పానిపట్‌నుంచి అరెస్టుచేసిన సుక్కా అనే నిందితుడు మొత్తం కుట్రవివరాలు వెల్లడించారు. అజయ్ కశ్యప్ అలియాస్ ఎకె మరో నలుగురు ఈ కుట్రలో భాగం అయ్యారని, ఇందుకు సంబంధించి కశ్యప్ టీమ్ రెక్కీ కూడా చేసిందని తేలింది. అయితే సల్మాన్‌కు ఉన్న టైట్ సెక్యూరిటీ, అత్యాధునిక ఆయుధాలతో గార్డులు ఉండటంతో ఆతడిని అంతంచేయాలంటే అత్యాధునిక ఆయుధాలు అవసరం అవుతాయని అన్నారు. ఇందుకోసం సుక్కా పాకిస్తాన్ ఆయుధ వ్యాపారి డోగార్‌ను విడియోకాల్‌లో సంప్రదించి ఎకె 47 మరికొన్ని అత్యాధునిక ఆయుధాలు కావాలనికోరారు.

డీల్ కుదిరిందని, డోగార్ ఆయుధాలు సమకూర్చినట్లు వెల్లడించారు. 50శాతం అడ్వాన్సు చెల్లింపులు మిగిలిన మొత్తం ఆయుధాలు భారత్‌లో డెలివరీ అయిన తర్వాత ఇస్తామన్న ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే కెనడాలో ఉన్న గోల్డీబ్రార్‌నుంచి సంకేతాలకోసం ఎదురుచూస్తున్నారు. అలాగే లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ నుంచి కూడా ఆదేశాలు అందాల్సి ఉంది. కన్యాకుమారిలో ఈషూటర్లు సమావేశం అయి 48 ఏళ్ల నటుడిని చంపేందుకు నిర్ణయించారు. కన్యాకుమారినుంచి పడవలో శ్రీలంకకు వెళ్లి అక్కడినుంచి దర్యాప్తు అధికారులు రాలేని దేశానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాంద్రాలో తన ఇంటిముందు కాల్పులుజరిగిన సంఘటనపై దర్యాప్తుచేస్తున్న పోలీసులకు పన్వేల్ ఫామ్ హౌస్ సంఘటన తెలిపింది. దీనితో సల్మాన్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇపుడు సల్మాన్ మిత్రుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీహత్యతో సల్మాన్‌కు బందోబస్తును మరింత పటిష్టం చేసారు. సిద్దికీ ఎన్సీపి అజిత్‌పవార్ వర్గం నాయకుడు. బాంద్రాలోని నిర్మల్‌నగర్‌లోనే ఆయన్ను బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపిన సంగతితెలిసిందే. ఇపుడు ఆయన కుమారుడు కూడా తమకు టార్గెట్ అయినట్లు చెప్పారు.

## మలావితో దౌత్యబంధంలో మొదటి దేశం భారత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**లిలాంగ్వే(మలావి), అక్టోబరు 17:** భారత్ మలావి రెండుదేశాలమధ్య ఎంతో స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మలావి రాజధాని లిలాంగ్వేలో మలావి బిజినెస్ మీట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. 1964లో మలావికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత్ మొట్టమొదటి దేశంగా మలావితో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్నదని అన్నారు. దౌత్య బంధంతో పాటు ఆర్థికబంధంకూడా రెండుదేశాల మధ్య పటిష్టంగాఉందన్నారు. మలావికి భారత్ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని భారత్‌పరంగా మలావిలో అత్యధిక పెట్టుబడులు పెడుతున్న దేశం అని ద్రౌపది ముర్ము వెల్లడించారు. విభిన్నరంగాల్లో రెండుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నాయని అన్నారు. రెండుదేశాల్లోని వాణిజ్యసంస్థలు, అధిపతులు మంచి ఆర్థికసంబంధాలు కొనసాగే విధంగా రెండువైపులా కృషిచేయాలని కోరారు. అంతకుముందు రాష్ట్రపతి తన వారం రోజుల విదేశీ పర్యటనలో చివరిదేశంగా పర్యటిస్తున్న మలావి ఎయిర్‌పోర్టుకు రాగానే ముర్ముకు సాదర స్వాగతం పలికింది. భారత రాష్ట్రపతి మొదటిసారిగా మలావి పర్యటన చేసినట్లు ఆదేశ ప్రభుత్వం ప్రకటించింది. దేశ అత్యున్నత నాయకత్వంతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించిన రాష్ట్రపతి తదనంతరం భారతసంతతికి చెందిన వారిని కలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం మలావి బిజినెస్‌మీట్‌లో పాల్గొని భారత్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వారికి వివరించారు.

మలావి ఉపాధ్యక్షుడు మేఖేల్ ఊసి ఆమెకు సాదర స్వాగతం పలికారు. రహదారి పొడవునా చిన్నారులు మహిళలు ఆదేశ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముర్ము గౌరవార్థం ఆదేశ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈనెల 19వ తేదీవరకూ రాష్ట్రపతి మలావిలోనే ఉంటారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరాతో ఆమె భేటీ అవుతారు. ఇప్ప టికే అల్జీరియా, మారుటేనియాల్లో పర్యటించిన రాష్ట్రపతి ఆదేశ పాలకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయి, మారుటేనియాలో భారత సంతతినుద్దేశించి మాట్లాడుతూ 2047కల్లా భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

## హర్యానా ఫలితాలు మహారాష్ట్రను ప్రభావితం చేయవు: శరద్ పవార్



**పుణే, అక్టోబరు 17:** హర్యానా ఎన్నికల ఫలితాలు మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయలేవని ఎన్‌సిపి (ఎస్‌పి) ఛీఫ్ శరద్ పవార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే. సతారా జిల్లాలోని కరాడ్‌లో మీడియాతో మాట్లాడుతూ, "జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, మహారాష్ట్ర ఎన్నికలపై హర్యానా ఎన్నికలు ఎటువంటి ప్రభావం చూపించవని భావిస్తున్నాను. జమ్మూ కశ్మీర్ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నంత వరకు యావత్ ప్రపంచం దృష్టి దీని పైనే దృష్టి సారిస్తూ ఉంటుంది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలు మనదేశానికి చాలా ముఖ్యమైనవి" అని పేర్కొన్నారు. 288 సభ్యులు గల మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబరు 20న ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో, బిజెపి అనూహ్యంగా ముచ్చటగా మూడోసారి విజయ పరంపర కొనసాగించింది. నయాబ్ సింగ్ సైనీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

## అధ్యక్షురాలిగా తొలి సంతకం వలస వ్యవస్థ సవరణ బిల్లుపైనే!

### యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సవరించే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. 'అమెరికాలో వలసల సమస్య ప్రధానమైనది. ఈ సమస్య పరిష్కారంపై మేం దృష్టి సారించాం.

అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై సంతకం చేస్తాను. ఈ బిల్లులో వలసల సమస్య పరిష్కారానికి వనరులు పెంచడం, ఎక్కువమంది న్యాయమూర్తులను నియమిం చడం, జరిమానాలు కఠినతరం చేయడం వంటి అంశాలు ఉంటాయి. సరిహద్దులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌లోని సంప్రదాయ సభ్యులతో పాటు ద్వైపాక్షిక ప్రయత్నానికి మద్దతుగా 1,500 మంది సరిహద్దు ఏజెంట్లను నియమిస్తాం. ఇది అక్రమ వలసలను నియంత్రించడంతోపాటు, సరిహద్దుల వెంబడి దేశంలోకి వస్తున్న మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. మరో 20 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించగలిగే అధ్యక్షుడు ఎవరనేది ప్రజలు నిర్ణయిస్తారు' అని హారిస్ పేర్కొన్నారు.

ఇటీవల కమలాహారిస్ యుఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో అక్రమ వలసలను నివారించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అయితే హారిస్ వ్యాఖ్యలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా పదవిలో ఉండి పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలను ఆమె శరణార్థి శిబిరాలుగా మార్చేశారంటూ ఆరోపించారు.

## మహారాష్ట్రలో భారీ స్కాం దర్యాప్తులో ఫోర్జరీ

### ఐపిఎస్ అధికారిణిపై సిబిఐ కేసు



**ముంబై, అక్టోబరు 17:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపిఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సిఐడి దర్యాప్తులో ఇది వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ. 1,200కోట్ల కుంభకోణంవెలుగు చూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేరవిభాగం డిసిపిగా ఉన్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు.

అయితే ఒకేరోజు ఒకే నేరంకింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదు దారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించ డంలో ఆమె ప్రమేయంఉన్నట్లు సిఐడి విచార ణలో వెల్లడైంది. దీంతో సిఐడి నివేదిక ఆధా రంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుచేయాలని పుణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సిబిఐకి బదలీ చేశారు.

దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, మోసం కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సిబిఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బి, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## పట్టాలు తప్పిన లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్



**గువాహతి, అక్టోబరు 17:** త్రిపురలోని అగర్తలనుంచి ముంబయికి వెళుతున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది. ఇంజన్‌తోపాటు మరో ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. ఇప్పటివరకూ ఎవ్వరికీ ప్రాణహాని లేదని, అలాగే తీవ్రస్థాయిలో గాయాలు కూడా కాలేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఈరైలుకు ఉన్న పవర్‌కార్ కూడా పట్టాలు తప్పింది. 12520 నెంబరుతో వచ్చే అగర్తలా లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా నుంచి గురువారం ఉదయం బయలుదేరింది. అస్సాంలోని కొండ ప్రాంతం అయిన లండింగ్, బదార్‌పూర్ ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైలును వెంటనే ఆప్రాంతానికి పంపించారు. ఈ రైలుతోపాటు మెడికల్ బోగీలు కూడా అక్కడకు చేరుకున్నట్లు రైల్వే అధికారులుత ఎలిపారు. లండింగ్ బదార్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలన్నింటినీ సస్పెండ్‌చేసినట్లు ఈశాన్య ప్రాంటియర్ రైల్వే ప్రకటించింది. ఈరూటు సింగల్‌లైన్ రూట్ కావడంతో ఇతరత్రా రాకపోకలన్నింటినీ బంద్ చేసి ప్రమాద బాధితులకోసం రైల్వే హెల్ప్‌లైన్లు కూడా ప్రారంభించినట్లుఈ శాన్యప్రాంటియర్ రైల్వే సిపిఆర్ఓ వెల్లడించారు.

## నేరస్తుల అప్పగింతపై కెనడా స్పందన నిల్

### భారత విదేశాంగ ప్రతినిధి ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవస్థీకృత నేరగాళ్లకు భారత్ ఆశ్రయం కల్పిస్తోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. రణధీర్‌జైస్వాల్‌మాట్లాడుతూ కెనడా ఇప్పటికీ తాము కోరిన వ్యక్తులను అప్పగించేందుకు ఎలాంటి స్పందన చూపించడం లేదని ఆరోపించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రముఖ మాఫియా డాన్ గ్యాంగ్ అని వారందరూ కెనడానుంచే నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెనడా ప్రభుత్వం వద్ద తాము పంపిన 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఇప్పటికే పలు పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా కెనడా పెడచెవిన పెట్టిందన్నారు. 2023 సెప్టెంబరునుంచి కూడా భారత్ కెనడాలమధ్య దౌత్యబంధాలు బెడిసికొట్టాయి. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూప్ సభ్యుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోనే హత్యకు గురయినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ఇప్పటికీ కూడా కెనడా నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల పాత్ర ఉందని వెల్లడించారు. అంతేకాకుండా దౌత్య అధికారుల ప్రమేయం కూడా లేకపోలేదని కెనడా దర్యాప్తుసంస్థలుతేల్చాయని కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఓజె)' పరిశోధన విశ్లేషణ విభాగం (రా') మాజీ అధికారి సిసివన్ అని వెల్లడించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గురుపత్వంత్ సింగ్ ఫన్ను హత్యకు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. అయితే భారత్ ఘాటుగా స్పందించింది.

ఆతడు ఎంతమాత్రం భారత ప్రభుత్వ ఉద్యోగి కానేకాదనివెల్లడించింది. అయితే ట్రూడో కూడా భారత్ ఏజెన్సీలపాత్రపై ఆధారాలు ఇప్పటికీ అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జి20 సదస్సులోనే తాను ప్రధానితో తన వాదనలు వినిపించానన్నారు. భారత్‌కు సంక్లిష్టంగామారిన వ్యక్తులు కొందరు కెనడాలో తిష్టవేసారని, వారితీరు భారత్‌కు ఆందోళనగా ఉందని, వెంటనే వారిని అరెస్టుచేయాలని కూడా చెప్పారనిట్రూడో చెప్పారు.

## పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఎ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్థించింది. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టితో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్ 6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడంతో పాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్లు అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు అని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం 1966 జనవరినుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు.

అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీనిచట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారంట్



**ఢాకా, అక్టోబరు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అరెస్టు వారంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. నవంబరు 18 లోపు షేక్ హసీనాను నిర్బంధించి, తమ ఎదుట హాజరు పరచమని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్ల గురించి విద్యార్థుల హింసాత్మక నిరసనలు వెల్లువెత్తటంతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగటం విదితమే. ఆ తర్వాత హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు చెలరేగిన దారుణ మారణహోమంతో పాటు ఇతర ఆరోపణలు ఎదుర్కొన్న హసీనాపై 60 వ్యతిరేక ఫిర్యాదులు ఐసిటికి వచ్చాయి. ఇటీవల ట్రిబ్యునల్ దర్యాప్తు చేయటం ఆరంభించింది. భారత్‌లో తలదాచుకొన్న ఆమెను బంగ్లాదేశ్‌కు ఎలాగైనా తిరిగి రప్పిస్తామని ఐసిటి కొత్త ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించటానికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా పాలనలో అసంతృప్తి చెందిన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళనలు జరిపి, ఆమె భారత్‌లో ఆశ్రయం పొందటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టబద్ధంగా బంగ్లాదేశ్‌కు హసీనాను అప్పగించమంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయింది. ఆమె పాలనలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటువంటి పాస్‌పోర్టు కలిగి ఉన్నవారు కొన్ని పరిమిత దేశాలు వీసా లేకుండానే ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. ప్రధాని పదవినుండి వైదొలగి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా ఎక్కడా బాహాటంగా కనిపించలేదు. కాగా, బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, హసీనాను అప్పగించటంపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత భారత ప్రభుత్వం పైనే ఉందని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.

## ఎస్టీగురుకుల పాఠశాలలకు మహర్షి వాల్మీకి పేరు

### కర్ణాటకప్రభుత్వం కీలక నిర్ణయం

**బెంగళూరు, అక్టోబరు 17:** వాల్మీకి జయంతి సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలన్నింటికీ కూడా మహర్షి వాల్మీకి గురుకుల విద్యాసంస్థలుగా పేరు మార్చినట్లు ఉత్తర్వులు జారీచేసింది. అదనంగా రాయ్‌చూర్ యూనివర్సిటీకికూడా మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా పేరును మార్చినట్లు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. విశిష్టకవి మహర్షి వాల్మీకి జయంతిని గురువారం పర్వదినంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా తన సోషల్‌మీడియా ఖాతాలో ఇదేఅంశాన్ని ప్రకటించారు. దళిత జీనియస్, ఆదికవివాల్మీకి మహోన్నత రామాయణాన్ని రచించారని, జన్మతహా వచ్చిన అత్యంత విలువైన గుణంగా భావించామన్నారు. క్షేత్రస్థాయినుంచి అనేకమంది భావితరం ప్రతిభావంతులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా అందరికీ నాదబంధాస్ అని ప్రకటించారు. విధాన సౌధకు ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని స్కూళ్లు, కళాశాలలు కూడా వాల్మీకి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఇవ్వడంతో మూతపడ్డాయి.


## సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలోచేర్చారు. న్యాయదేవత మరో చేతిలో కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది.

వార్త, తిరుపతి, శుక్రవారం 18, అక్టోబరు 2024

# ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది. ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. ఈ విధాన కాల వ్యవధి ఐదేళ్లుగా నిర్దేశించింది. 2025-2030 మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ విధానం వర్తిస్తుంది. వాటి ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రభుత్వానికి రూ.67 వేల కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తోంది. ప్రాజెక్టు జీవిత కాలంలో ప్రభుత్వానికీ వివిధ పన్నుల రూపేణా రూ.1.98 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని భావిస్తోంది. అన్ని పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి తయారీ ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తిస్తుంది. మొదట వచ్చిన ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యం ఇస్తారు. అన్ని ప్రాజెక్టులకు భూముల మార్పిడి ఛార్జీల మిన మాయి ంపు. గతంలో కేటాయించిన ప్రాజెక్టులను కూడా నూతన క్లీన్ ఎనర్జీ పాలసీలోకి మార్చుకునే వెసులుబాటు. సింగిల్ విండో విధానంలో అనుమతులు. ఈ రంగంలో వచ్చే సాంకేతిక మార్పులపై శిక్షణ కోసం క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.

# మూడు నెలల్లో 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం : డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్



జెడ్డంగిలో బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త** మూడు నెలల్లో ఇండియాలో 69 జోన్ల పరిధిలో గల 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లు ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం వచ్చిందని,విశాఖ జోన్ ప్రథమస్థానంలో నిలిచినట్లు డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జెడ్డంగి గ్రామంలో నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్రాంచ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈబ్రాంచ్ ద్వారా బంగారు రుణం తీసుకునే సౌకర్యం ఉందన్నారు.అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంక్ ఆఫ్ ఇండియాను 2020సం.లో విశాఖపట్టణం, విజయవాడ రెండు జోన్లుగా విభజన జరిగిందన్నారు. విజయవాడ జోన్‌కు 83 బ్రాంచ్‌లు, విశాఖపట్టణం జోన్‌కు 76 బ్రాంచ్‌లు కేటాయించి ఒక్కో జోన్‌కు రూ.5వేల కోట్లు వ్యాపార లావాదీవీలకు ఇవ్వడం జరిగిం దన్నారు. నేడు విశాఖ జోన్ 12 వేల కోట్లు ప్రగతితో నేడు ప్రథమస్థానంలో ఉందన్నారు. రూ.3వేల కోట్లు బంగార రుణాలను ఇచ్చినట్లు వెల్లడించారు. విశాఖజోన్ పరిధిలో రూ.3వేల కోట్లు బంగారు రుణాలను ఇచ్చామన్నారు. పార్వతీపురం, బోగాపురం, నరసన్నపేట, జగ్గంపేట ప్రాంతాల్లో నూతనంగా బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 92 ఎటియంలు పనిచేస్తున్నాయని అన్నారు. 10 శాతం మార్జిన్ మనీతో బ్యాంక్ గ్యారంటీ ఇచ్చే సౌకర్యం ఉందన్నారు. గృహ, వాహన రుణాలు కూడా ఆర్‌బిఐ నిబంధనలు ప్రకారం ఇస్తామన్నారు. అనంతంం వినియోగదారులుతో జరిగిన సమావేశంలో సీతారామ్ మాట్లాడుతూ బ్యాంక్ కామదేనువు లాంటిదని అన్నారు. బ్యాంక్ అభివృద్ధి మీఅందరి సహాకారంతో ముందుకు వెళ్తుందన్నారు. జడ్డంగి బ్రాంచ్ ఏర్పాటు చేసి 43 సం.లు అయ్యిందన్నారు. 40 గిరిజన గ్రామాల ప్రజలకు బ్యాంక్ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఈఏడాది ఈ బ్రాంచ్ ద్వారా రూ.60 లక్షలు పంట రుణాలు, రూ.3 కోట్లుమహిళా సంఘ రుణాలను ఇచ్చామన్నారు. నూతన భవనం వేగంగా పూర్తి కావడానికి కృషిచేసిన సర్పంచ్ మురళీకృష్ణను డిప్యూటీ జోనల్ మేనేజర్, బ్రాంచ్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలను ఇచ్చి, శాలువాని కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్, సెక్యూరిటీ ఆఫీసరు జగదీష్, జనరల్ ఆపురేషన్స్, సీనియర్ మేనేజర్ అజారుద్దీన్, యూనియన్ మెంబర్సు స్వామి, అప్పారావు, జెడ్డంగి బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్, టి.సునీల్, కె.నూకరాజు, కె.అప్పన్నబాబు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, మాజీ సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి. పూర కామేశ్వరరావు, తోట సూరిబాబు, పూర తాతాజీ, అడపా వెంకటరమణ, వాశంశెట్టి గంగాధర్, పూర సూరిబాబు, చెక్కా పండుబాబు, కురుముళ్ళ శ్రీనివాస్, గణజాల నాగేశ్వరరావు, బారంగి భూషణం, కొప్పిశెట్టి దుర్గబాబు, సింగిరెడ్డి సురేష్, మహిళా సంఘ సభ్యులు పద్మసుందరి, లావణ్య, చిన్ని, భూదేవి, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాల్లో ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారి ప్రైవేటు పరిశ్రమల పార్కుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలు అందించే పాలసీని ప్రభత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ విధానం ప్రకారం ఎవరైనా ఔత్సాహికులు ప్రైవేటు పరిశ్రమల పార్కులను అభవృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగాను 175 నియోజకవర్గాల్లోనూ ఒక్కొక్కటి చొప్పున ప్రైవేటు పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూమి కొని, పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిర్వహించడం భారమయ్యే చిన్న పరిశ్రమలకు ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు దన్నుగా నిలుస్తాయి. పరిశ్రమలకు అవసరమయ్యే స్టోరేజి ఉత్పత్తులకు అనువైన స్థలం, రవాణ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తారు. ఇలాంటి ప్రైవటే ఇండస్ట్రియల్ పార్కులను కేరళలాంటి రాష్ట్రాల్లో అభివృద్ధి చేశారు. మన రాష్ట్రంలో సరికొత్త ప్రయోగం. వీటి ఏర్పాటుతో పెట్టుబడులు రావడంతోపాటు ఉత్పత్తి రంగమూ అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. స్థలాన్ని సేకరించుకోలేని చిన్న పరిశ్రమలకు చేయూతగా నిలుస్తాయి అని పరిశ్రమల వర్గాలు చెబుతున్నాయి. ఆక్వా వ్యవసాయం ఉద్యాన ఉత్పత్తుల ప్రాసెసింగ్, బయో టెక్నాలజీ డిఫెన్స్ ఏరోస్పేస్ డ్రోన్ల ఎలక్ట్రిక్ వాహనాలు, జెమ్స్ జువెలనరీ తోళ్లు ఫుట్‌వేర్ ఫార్మాస్యూటికల్స్ , సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ టెక్స్‌టైల్స్ బొమ్మల తయారీ పరిశ్రమల ఈ పార్కులను వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

# పోలవరం ప్రాజెక్టు పనులకు రూ.788కోట్లతో టెండర్లు

## 86కిలో మీటర్ల ఎడమ ప్రధాన కాలువ పనులకు మోక్షం

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పాటు పనులు ప్రారంభించేందుకు కూడ దూకుడు పెంచింది. వారం రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.2807కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. అందులో భాగంగా గురువారం పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను చేపట్టేందుకు 788కోట్లు మంజూరు చేయడమే కాకుండా టెండర్లు కూడ పిలిచింది. 86కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. 135, 5ఏ, 6ఏ ప్యాకేజీల్లో అసంపూర్తి పనులను చేపట్టేందుకు టెండర్లు పిలిచింది. ఎడమ ప్రధాన కాలువలో డిజైన్లు సిద్ధం చేయడంతో పాటు అంచనాలు తయారి, మెయిన్ కెనాల్ తవ్వకం, లైనింగ్ పనులు చేపట్టేందుకు 25.600కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 69.63కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 51.600 నుండి 69.145కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 107.84కోట్లతోనూ టెండర్లు పిలిచారు. అదేవిధంగా 93.700కిలో మీటర్ల నుండి 111కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 293.66కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 111కిలో మీటర్ల నుండి 136.780కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 317.17కోట్లతో టెండర్లు పిలిచింది. నేటి నుండి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. టెండర్లు దాఖలు చేసేందుకు నవంబర్ 1 చివరి గడువుగా పేర్కొన్నారు.

# స్వర్ణకారుల 60యేళ్ల కల నెరవేర్చారు

## - స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీనరసింహా గోల్డ్‌స్మిత్ వెల్ఫేర్ సొసైటీ



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే స్వర్ణకార కారో ్రేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టకున్నారు.ఈ మేరకు కారో ్రేషన్ ఏర్పాటుపై మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.దీ ంతో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరికి చెందిన లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలసి కృతజ్ఞతలు తెలిపారు.కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

అనంతరం మంత్రిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబందించి అందరూ కలసి కూర్చొని విదివిధానాలు రూపొందించాలని కోరారు.మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులతో పాటు పెద్దఎత్తున స్వర్ణ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా దామోదర నాయుడు పదవీ బాధ్యతల స్వీకరణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా డా.టి. దామోదర నాయుడు విజయవాడ ఎంజీ రోడ్ లోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకుల వారి కార్యాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది. శ్రేయోభిలాషులు డా.దామోదర నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖా సంచాలకులు డా.దామోదర నాయుడు అధికారులతో సమీక్షించారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి డా.ఎమ్.శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా.దామోదర నాయుడుకు అభినందనలు తెలియజేశారు.

# మహిళలను అన్నిరకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా? ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** మహిళలను పట్టించుకోకుండా అన్ని రకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా వారి నాయకత్వంలో మీరు పనిచేశారు అంటూ హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక విడియో ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నేడు మహిళ పట్ల ప్రేమ ఉన్నట్లు హరీష్‌రావు తెగ మాట్లాడుతున్నారని గతంలో మీ ప్రభుత్వ పాలనతో మంత్రి వర్గంలో మహిళలకు అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశారు. మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేయ డంతోపాటు అభయహస్తం ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. బతుకమ్మ చీరలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీమంత్రి మీరు ఇచ్చిన చీరలు పాత ఇనుప సామాన్లకు పొలాల్లో పక్షులను భయపెట్టడానికి వాడినారని తెలంగాణ అక్క చెల్లెమ్మలకు అంతా మీ గురించి తెలుసని అన్నారు,. మహిళలపై అపారమైన ప్రేమను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చూతున్నారని మహిళా సాధికారత కోసం ఉన్నతంగా జీవించడానికి వారికి ఉచితంగా ఆర్టీసిలో బస్సు ప్రయాణం వసతి కల్పించామని తెలిపారు. రూ.500 గ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరాచేస్తున్నామని తెలిపారు. మహిళల పేరిట హెల్త్ డిజిటల్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. ఆదివాసి బిడ్డ సీతక్కకు బిసి కమ్యూనిటికి చెందిన కొండా సురేఖకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు.

# కమనీయం ఆది దంపతుల గిరిప్రదక్షిణ

## - రెండోరోజు హుండీల లెక్కింపుల ద్వారా రు.2కోట్ల 76లక్షలు



గిరి ప్రదక్షణలో ప్రత్యేక రథంపై నుండి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను గురువారం ఆశ్వయుజ మాస పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభి ంచారు. ఇఒ కెఎస్‌రామారావు ముందుగా గిరి ప్రదక్షణకు సంబంధించిన పూజాది కార్యక్రమాల్లో పాల్గొని టెంకాయకొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను రెండో రోజు గురువారం లెక్కింగా రు.2,76,68,347లు నగదు, 140 గ్రాముల బంగారం, 6కెజిల 498 గ్రాముల వెండి లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర సామివార్ల దేవస్థానం డిప్యూటి ఇఒ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 70 యుఎస్ఏ డాలర్లు, 5 యూరోలు, ఒమన్ 1 రియల్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 1 రియాల్ చొప్పున లభించాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. మొత్తం రెండు రోజుల లెక్కింపుల్లో 6,26,97,047త నడవు, 412 గ్రాముల బంగారం, వెండి 15కెజిల 823 గ్రాములు వున్నాయని, విదేశీ కరెన్సీ 335 యుఎస్ఏ డాలర్స్, 5 యూరోలు, ఒమన్ 1.5రియాల్స్ మరియు 900 బైసాలు, ఇంగ్లాండ్ 35పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 16 రియాల్స్, యుఎఇ 20 దిర్హమ్స్, మలేషియా 2 రింగెట్లు, 50 కెనడా డాలర్లు, 5 కువైట్ దినార్లు, 160 ఆస్ట్రేలియన్ డాలర్స్, 6 సింగపూర్ డాలర్సు భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. అలాగే ఈనెల 21న సోమవారం నాడు కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఒలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ గురువారం కమనీయంగా జరిగింది. సర్వజగత్తుకు మూలాధారమైన ఆదిదంపతులు గిరి ప్రదక్షణలో భక్తులను తమ చల్లని చూపులతో చిద్విలాసంగా రథంలోని పల్లకీపై వేంచేసి అనుగ్రహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి టెంకాయలు సమర్పించారు. కోలాట ప్రదర్శనలు, నృత్యకార్యక్రమాలు, పలు రకాల దేవీదేవతా వేషధారణలు, ప్రముఖ వాగ్గేయకారుల భక్తి కీర్తనలను ఆలపిస్తూ కళాకారులు శ్రీ స్వామి అమ్మవార్ల రథానికి ముందుగా ప్రదర్శనలిచ్చారు. భక్తుల జయజయ నాదాల నడుమ ప్రత్యేకరథంలో వేంచేసియున్న శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణలో భక్తులను అనుగ్రహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, మంత్రపఠనాలు, వేదనాదాల తో ముందుగా ఊరేగింపుగా పండితులు, ఆలయ ఇఒ, అధికారులు, సిబ్బంది భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. మహామండపంకు చేరుకున్న అనంతరం అక్కడ శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మను గురువారం నాడు పలువురు నూతన వధూవరులు దర్శించుకున్నారు. వారికి ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మవారి ప్రత్యేక దర్శనం కలిగించిన అనంతరం వారికి ప్రసాదం, శ్రీ దుర్గమ్మవారి తరపున వేదాశీర్వచనాలను వేదపండితులు



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న డిప్యూటి ఇఓ రత్నరాజు

# శ్రీకాళహస్తి గ్రామాల అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు

**తొట్టంబేడు,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రూ.పది కోట్లు మంజూరు చేసారు.దాతో గ్రామాల్లో అభివృద్ధి సంబరాలు చోటు చేసుకున్నాయి.ఐదేళ్ళ పాటుపంచాయతీల్లో అభివృద్ధి ఊసే లేదు.పంచాయతీ,ఎంపిటిసి,జడ్‌పిటిసి ఎన్నికలను వ్యాపారంగా మార్చారు. తరువాత కకేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధుల్ని కూడా విద్యుత్ బకాయిలంటూ సర్దుబాటు చేసుకున్నారు.దాంతో గ్రామాల్లో సర్పంచ్‌లు దిష్టిబొమ్మలుగా మారారు. ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు.పంచాయతీరాజ్ శాఖా మాత్యులుగా పవన్ కళ్యాణ్ మొదటి ప్రాధాన్యతగా నిధులను మంజూరు చేసారు.ఈ నేపథ్యంలో గ్రామాల్లో సిమెంటు రోడ్లు,మురుగునీటి కాలువల నిర్మాణానికి టెండర్ల హంగామా చోటు చేసుకుంది. నాలుగు మండలాల్లో రూ.10కోట్లు మంజూరు: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట,ఏర్పేడు,శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని పంచాయతీల్లో అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు మంజూరు అయ్యింది.ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలంలోని 27 పంచాయతీలకు రూ.1.95కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 12 పంచాయతీల్లో 34 పనులను మంజూరు చేసారు. చియ్యవరం, సాంబయ్య పాళెం,పెద్ద కనపర్తి,చిట్టత్తూరు, పొయ్య,కొత్త కండ్రిగ గ్రామాల్లో ఒక్కక్క పని మంజూరు చేయగా చిన్నసింగమాల,గుండెలు గుంటలో రెండేసి పనులు మంజూరు చేసారు. అయితే తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన పంచాయతీలకు మాత్రం నిదుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.బోనువల్లిలో 3,బసవయ్యపాళెం6 పెద్ద కన్నలిలో 7,తాటిపర్తిలో 9 పనులు మంజూరు చేసారు.ఎన్నికలకు ముందు ఎంపిటిసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.కాబట్టి ఆ పంచాయతీలో 9 పనులు మంజూరు చేసి తమకు పంచాయతీల మీద గల గుర్తింపును చాటుకున్నారు. ఇందులో 24 సిసి రోడ్లు, 10మురుగునీటి కాలువలను నిర్మించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తి మండలంలో 24 గ్రామాల్లో 67 పనులు: ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని 47 పంచాయతీల్లో 24 గ్రామాలకు పనులు మంజూరు చేసారు. ఇక్కడ 67 పనులను చేపట్టుటకు టెండర్లు పిలిచారు. గ్రామాల్లో మూలపడ్డ పరిపాలనకు జవసత్తాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.అయితే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగానిలిచిన పంచాయతీల్లో మొదటి విడత నిధుల్లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని బి.వెంకటాపురం ఎస్‌టి కాలనీలో 3 పనులు,పెద్దమిట్టకండ్రిగ వేడాం పంచాయతీలో 4 పనులు, సుబ్బానాయుడు కండ్రిగలో 2 పనులకు మంగళవారం ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. కాగా కాపుగున్నేరి 5 పనులు, అబ్బాబట్ల పల్లిలో 1 చెర్లోపల్లిలో నాలుగు, చుక్కల నిడిగల్లు దళిత వాడ 1 గుంట కింద పల్లి 1,ఎంపెడు దళితవాడ, గ్రామంలో 3 ఇనగలూరులో 1పోలి పంచాయతీలో 3 పనులు, రామానుజపల్లిలో 2, యార్లపూడిలో ంరెండు,గంగల పూడిలో 3 కలవగుంటలో మూడు, ంరెడ్డిపల్లిలో 1పనిని మంజూరుచేసారు. ఏలవేడులో 4,మంగళపురిలో 7,ముచ్చివోలు 3, ఉడమలపాడులో 1 ఎగువవీధిలో 1, తొండమనాడులో 6, రామా పురంలో 1,కమ్మ కొత్తురులో 4 పనులు చేపట్టుటకు తీర్మానం చేసారు. ఆయా గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలను నిర్మించ నున్నారు. కాగా రేణిగుంట మండలంలోని 21 పంచాయతీల్లో 19 పంచాయతీలలో 78పనులను చేపట్టుటకు తీర్మానించారు. ఏర్పేడు మండలంలోని 40పంచాయతీల్లో కకూడా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.



గ్రామాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు దృశ్యం

# అమరావతి అభివృద్ధి పనులకు డిసెంబరు మాసానికల్లా టెండర్లు

## పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అసెంబ్లీ హైకోర్టు నిర్మాణాలు మినహా మిగిలిన అన్ని పనులకు టెండర్లను డిశంబరు మాసాంతానికల్లా పిలువనున్నామని రాష్ట్ర పురపాలక మరియు పట్టనాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ తెలిపారు. ఈ పనులు అన్నీ ఏడాది నుండి రెండున్నరేళ్లలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బుదవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 38వ సీఆర్డీఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి రాజధాని ప్రాంతంలో దాదాపు 3600 అపార్టుమెంట్లను కట్టడం జరిగిందన్నారు. వాటిలోశాసన సభ్యులు శాసన మండలి సభ్యులు మరియు ఐ.ఏ.ఎస్ అధికారులు నివాసానికి సంబంధించి 432 ప్లాట్లతో కూడిన 18 టవర్ల నిర్మాణాలను గతంలో చేపట్టి దాదాపు పూర్తి చేయడమైందన్నారు. అయితే సివరేజ్ ప్లాంట్ త్రాగునీటి సరఫరా క్లబ్ హౌస్ నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని రూ.524 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు నేటి సమావేశంలో క్లియరెన్సు ఇచ్చిన నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో వాటిని సంబంధించిన టెండర్లను పిలిచి 20 రోజుల్లో ఈ పనులను ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సీఆర్డీఏ కార్యాలయం కోసం గతంలో తమ ప్రభుత్వం జి 7 ని భవన నిర్మాణాన్ని చేపట్టి స్ట్రక్చర్ పూర్తిచేయడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. రూ.160 కోట్లతో దాన్ని పూర్తి చేసేందుకు నేటి సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని, గతంలోనే ఈ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు అయిన నేపథ్యంలో వీటి పనులను నాలుగు ఐదు రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీఆర్‌డీఏ, ఏడీసీ, మెప్మా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మునిసిపల్ ఆఫీసు తదితర కార్యాలయాన్ని ఈ భవనంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి డెవల్మెంట్ కార్పొరేషన్ దాదాపు 360 కి.మి మేర ట్రంక్ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని అవి వివిద దశల్లో ఉన్నాయన్నారు. అయితే వాటి కాలపరిధి పూర్తి అయిన నేపథ్యంలో డిశంబరు మాసాంతానికల్లా తిరిగి టెండర్లను పిలువనున్నామన్నారు.

రాజధాని ప్రాంతం ఎటు వంటి వరదలకు ముంపుకు గురి అయ్యే అవకాశం లేకుండా ఉండేందుకై కొండవీటివాగు, పాలవాగు, గ్రామీటి కెనాల్ డిజైన్లనను రూపొందించే పనిని నెథర్లాండ్ వారికి అప్పగించడం జరిగిందన్నారు.

అమరావతి డెవలెప్మంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిన కెసిఆర్, కెటిఆర్

గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికా రాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ యస్.రాజేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగుబోతు, తిరుగుబోతు తండ్రి ఉంటే సంసారం ఎలా దెబ్బతింటుందో.. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రం కేసీఆర్, కేటీఆర్ హయాంలో అదే తీరుగా నాశనమైందని దుయ్యబట్టారు. రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల రూ. 7 వేల కోటులన వడ్డీ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన పాత అప్పులు కట్టడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, అప్పు లేని పక్షంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికే అమలు చేసేవారమని అన్నారు. 2017 లోబీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నెంబర్ 44 ద్వారా పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని, నేడు కేటీఆర్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.రాజేష్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ రాజేష్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రంధాలయాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ గ్రామాలలోని ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా గ్రంధాలయానికి గతంలో గొప్ప వ్యక్తులు చైర్మన్ బాధ్యతలు నిర్వ హించారని, వారి మార్గంలో రాజేష్‌రెడ్డి పనిచేసి గ్రంధాలయాలను గ్రామాలకు విస్తరించేందుకు కృషి చేయాలన్నారు.

# నిరుద్యోగులను రెచ్చగొడుతున్న కెటిఆర్

## గ్రూప్-1 అభ్యర్థుల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

### టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిరుద్యోగులను రెచ్చగొడుతున్నాడు, పదేళ్ల నిరంత రాయంగా పరిపాలించి మీరు ఇచ్చిన ఉద్యోగాలెన్నో ముందు చెప్పండి మేం వచ్చిన 9నెలలలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చాం అని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో గ్రూప్-1 ఔత్సాహిక అభ్యర్థులతో టిపిసిసి చీఫ్ గురువారం సమావేశమై మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల మాకు చిత్తశుద్ధి ఉందని మీ నాయన ఏడున్నర లక్షల అప్పు మా నెత్తిలో పెట్టడం వల్ల ఆర్థికంగా ఎంత ఇబ్బంది అయినా ఒక్కొక్క గ్యారెంటీ అమలు చేస్తున్నా మని అన్నారు. రైతు రుణమాఫీ చేశాము, ఉచిత బస్సుప్రయాణం వసతి కల్పించాము, 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాము అని కాంగ్రెస్ సంక్షేమపథకాల జాబితాను బి.ఎం.కె.గౌడ్ ఏకరువు పెట్టారు. అంతేకాదు అభివృద్ధి కూడా ముందుకు తీసుకొని పోతున్నాం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంశాన్ని ప్రస్తావిస్తూ అభివృద్ధిపై తమ చిత్తశుద్ధిని కూడా టిపిసిసి చీఫ్ వివరించారు. కులగణ గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడు తున్నారు మీరు ఎప్పుడైనా కులగణ ఎప్పుడైనా చేశారా? సకలజనుల సర్వే చేశారు ఆ రిపోర్టు ఎందుకు బయటపెట్టలేదు అని ఆయన ప్రశ్నించారు. మాకు చిత్తశుద్ధి ఉండటం వల్లే మేం కమిటీ వేశాం అని అన్నారు. బహుజన అణగారిన వర్గాల గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని మా ధ్యేయం ఆదిశలోనే మా కాంగ్రెస్ పాలన సాగుతోందని బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గ్రూప్-1 అభ్య ర్థులు పరీక్షను రీషెడ్యూల్ చేయమన్నారని వాయిదా కోరడంలేదని ఆయన చెప్పారు. సాయంత్రంలోగా ఒక నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుతామని తెలిపారు.

అభ్యర్థులు చెప్పిన అంశాలపై అధికారులతో కూడా మాట్లాడుతాను అని ఆయన తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత మాదని మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. జివో29 వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని జివో 55 మాత్రమే అమలు చేయాలని గ్రూప్ వన్ అభ్యర్థులు మహేష్‌కుమార్‌తో చర్చల సందర్భంగా పట్టుపట్టినారు. కోర్టు డైరెక్షన్‌వచ్చాకే క్లారిటితో పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు సూచించారు. మొన్న గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో తప్పులు ఉన్నాయని తెలిపారు.



# కొమురంభీమ్ పోరాటస్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

## గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతిలో మహేష్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** కొమురంభీమ్ పోరాట స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి బాటలు వేద్దామని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఇద్దరు మహానుభావులు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చరిత్రలో ఉంటారని ఆయన కొనియాడారు. గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ ట్రైకెర్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ పొడెం వీరయ్య, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ రాథోడ్, ఇ.కిషన్‌నాయక్, గణేష్‌నాయక్ సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళ్ళు అర్పించారు. 84వ వర్ధంతి సందర్భంగా కొమురంభీమ్ పోరాటాలను వారు గుర్తు చేసుకొన్నారు.

### ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలు

తొలి సంస్కృత కవిగా పిలవబడే వాల్మీకి గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదని ఎక్సైజ్ అడిషన్ కమిషనర్ అజయ్ రావు అన్నారు. గురువారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్కారీ కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అజయ్ రావుతో పాటు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, రంగారెడ్డి, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ను నిరుద్యోగులు నమ్మరు

## టిపిసిసి అధికార ప్రతినిధి చలగాని దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ నిరుద్యోగులు కెటిఆర్‌ను నమ్మరని చనగాని దయాకర్ టిపిసిసి అధికార ప్రతినిధి అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తొమ్మిది నెలలలో 60వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. పదేళ్లలో యూనివర్సిటీలలో ఎందుకు నియమాకాలు చేయలేదని నిలదీశారు. జీతాలు అడిగిన ఆశా వర్కర్‌లను లాఠీలతో కొట్టిన విషయం కెటిఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. గ్రూప్ వన్ లీకేజిలో మీ పాత్ర ఉందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పదేపదే చెప్పారు కదా అని ఆయన గుర్తుచేశారు. పదేళ్ళు అధికారంలో ఉండి గ్రూప్ వన్ నిర్వహించలేని దద్దమ్మలు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం ఏంటని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో గురుకులాలను నిర్లక్ష్యం చేశారు. మెడికల్ కళాశాలలో ఇసిజి లేదు కులాలవారిగా విద్యను విభజించి నాశనం చేశారని దుయ్య బట్టారు. తెలంగాణలో అక్రమసంపాదనలతో పెయిడ్ ఉద్యమాలను పెంచి కెటిఆర్ పోషిస్తున్నాడు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు మీరు కారణం కాదా అని నిలదీశారు.

# ప్రతి జిల్లాకు ఎలక్ట్రిక్ సూపర్‌లగ్జరీ బస్సులు

## ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు పెరిగిన డిమాండ్

## ఇప్పటికే గ్రేటర్ పరిధిలో 6 ఏర్పాటు

## త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పేందుకు సన్నాహాలు

## స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నిర్వ హణ వ్యయాన్ని తగ్గించుకునే దిశగా టీజీఎస్‌ఆర్టీసీ చర్యలు చేప ట్టింది. ఇందులో భాగంగా రాబోయే రెండేళ్లలో భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపై ప్రవేశపెట్టే దిశగా కసరత్తు చేస్తోంది. భవిష్యత్‌లో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు రూపొంది స్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నుంచి అన్ని జిల్లాలకు ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను నడపాలని టీజీఎస్‌ఆర్టీసీ యోచిస్తోంది. ఇటీవలే జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 35 బస్సులను ప్రారంభించారు. ఇదే తరహాలో ప్రతీ జిల్లాకు నగరం నుంచి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను తిప్పాలని టి ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు డిపోలో 80 నుంచి 100 బస్సులకు ఒకేసారి చార్జింగ్ పెట్టేలా చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్‌లో ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్‌సియు, ముషీరాబాద్, హయత్‌నగర్ డిపోల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటితో బస్సులను చార్జింగ్ చేసి నడుపుతుండటంతో టీ ఆర్టీసీకి డీజిల్ భారం అధిక శాతం తగ్గినట్లయింది. దీంతో రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో ఒక్కో డిపోను రూ.100 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా 10 ఎలక్ట్రిక్ బస్ డిపోలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కోకాపేట, ఐటీ కారిడార్ వంటి ఎలక్ట్రిక్ బస్ డిపోల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలంటూ ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది. కాగా, ప్రస్తుతం గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ మొత్తం 2800 బస్సులు నడుపుతుండగా, వాటిలో 40 పుష్పక్ బస్సులతో కలిపి 115 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయి. 2024 డిసెంబర్ నాటికి 500, 2025లో 1900 ఎలక్ట్రిక్ బస్సులు అవుటర్ లోపల అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. డీజిల్ బస్సులను క్రమంగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. నూతన ఎలక్ట్రిక్ బస్సు డిపోల ఏర్పాటు కోసం పలు ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులతో టీ ఆర్టీసీ ఉన్నతాధికారులు సంప్రదింపులు జరిపారు.

# ఒయు పోలీసులు తమను అకారణంగా కొట్టారు: సందీప్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 17, ప్రభాతవార్త:** తమను ఒ.యూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసులు అకారణంగా కొట్టారని తార్నాకకు చెందిన ఇంద్రసేనారెడ్డి కుమారులు సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ ఎవరో తమపై ఫిర్యాదు చేస్తేతమను ఇన్స్‌పెక్టర్ పిలిపించాడని దీంతో తాము అకారణంగా ఎందుకు పిలిపించారని చెప్పడంతో తమపై పోలీసులు విచక్షణారహితంగా మొఖంపై, చాతిపై దాడి చేయడంతో పాటు బూతు మాటలు తిట్టారని బాదితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాగా ఈ విషయంపై ఒయు ఏసీపీ జగన్‌ను వివరణ కోరగా తార్నాకలో స్పోర్ట్స్ స్క్వేర్ గేమింగ్ జోన్ నిర్వహించే ఇంద్రసేనా రెడ్డి అతని కుమారులైన సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామి రెడ్డిలను స్టేషన్‌కు పిలిపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తమను స్టేషన్‌కు ఎలాంటి ఫిర్యాదు లేకుండా పరువు గల తమను ఎందుకు పిలిపిస్తారని పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారని అయితే తమ పోలీసులు, వారికి మధ్య వాగ్వాదం తోపులాట జరిగిందని తెలిపారు. స్టేషన్‌పై ఎలాంటి దాడి జరుగలేదని ఏసీపి వివరణ ఇచ్చారు.



తనను పోలీసులు కొట్టారని చూపిస్తున్న సందీప్ రెడ్డి

# ఆర్‌జియుకెటి ఇన్‌ఛార్జి విసిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్

## హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ) ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్స్‌లర్‌గా జేఎన్‌టీయూకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ బాధ్యతలు తీసుకున్నారు. ఆర్‌జీయూకేటీ ఇన్‌ఛార్జ్ వీసీగా గోవర్ధన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. గురువారం హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ క్యాంపస కార్యాలయంలో ప్రొఫెసర్ గోవర్ధన్ ఇన్‌ఛార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జ్ వీసీగా వ్యవహారించిన ప్రొఫెసర్ వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్ నేడు(శుక్రవారం) బాసరలోని యూనివర్సిటీలో పర్యటించనున్నారు. నల్గొండ జిల్లాకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ జేఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. గతంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా రెక్టార్‌గానూ పనిచేశారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్, దేవి రవీందర్, మన్నెరాజు తదితరులు

# తెలుగు వర్సిటీ యుజి, పిజి కోర్సుల ప్రవేశ కౌన్సెలింగ్

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 17, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25 విద్యాసంవత్సరానికి యుజి, పీజి కోర్సులకు ఈ నెల 3, 4తేదీల్లో నిర్వహించిన ప్రవేశపరీక్షా ఫలితాలను ప్రకటించడం జరిగిందని, వాటి ఫలితాలను పిఎస్‌టియు. ఆర్గ్; డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ.ఎసి.ఇన్ లలో చూడవచ్చునని, ప్రవేశపరీక్షలో కనీస ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మాత్రమే కౌన్సిలింగ్‌కు అర్హులని విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ, హైదరాబాద్ డైరెక్టర్ డా. బి.రాధ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగుకు హాజరు కావాలని, రిజర్వేషన్ పొందే విద్యార్థులు కులధ్రువీకరణ, ప్రస్తుత సంవత్సర ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో కౌన్సిలింగుకు హాజరు కావాలన్నారు. అదనపు సమాచారం కోసం కౌన్సిలింగ్‌కు ముందు డైరెక్టర్, సెంట్రల్ అడ్మిషన్ కమిటీ వారిని సంప్రదించవచ్చాన్నారు.

**కౌన్సెలింగ్ వివరాలు**

1). ఎంఎ తెలుగు (వరంగల్), 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్ ప్రాంగణం; 2). ఎంఎ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 3). ఎంఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజం, 24 గురువారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 4). ఎంఎ తెలుగు (హైదరాబాద్), 24 గురువారం మధ్యాహ్నం 2గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 5). ఎంఎ జ్యోతిషం, 25 శుక్రవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్.

బిఎఫ్ఎ., ఎంపిఎ డ్యాన్స్, ఎంపిఎ ఫ్లోక్‌ఆర్ట్స్, పీజి డిప్లొమా ఇన్ యోగా, డిప్లొమా ఇన్ లైట్‌మ్యూజిక్, సర్టిఫికెట్ ఇన్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, సర్టిఫికెట్ ఇన్ యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్ కోర్సులలో అర్హత (ప్రొవిజనల్) పొందిన అభ్యర్థులు 23 నుండి 26వ తేదీలోపు సంబంధిత శాఖల్లో నిబంధనల మేరకు నిర్ణీత ఫీజులను చెల్లించి ప్రవేశం పొందవచ్చు.

కౌన్సిలింగ్/కోర్సుల్లో ప్రవేశాలకు హాజరమ్యే అభ్యర్థులు దిగువ పేర్కొన్న సర్టిఫికెట్లతో 1. ఎస్ఎస్‌సి, 2. ఇంటర్మీడియట్, 3. డిగ్రీ సర్టిఫికెట్, 4. క్యాస్ట్ సర్టిఫికెట్, 5. ఇన్‌కం సర్టిఫికెట్, 6. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, 7. మైగ్రేషన్ సర్టిఫికెట్, 8. గ్యాప్ సర్టిఫికెట్ అండ్ అన్ని సర్టిఫికేట్ల 3 జీరాక్స్ కాపీలు.... 3 ఫోటోలతోసహా హాజరు కావలసి ఉంటుందని డైరెక్టర్ వివరించారు.

# ఇందిరమ్మ కమిటీలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి

## రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గడీల కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు జారీ చేసిన జీవో 33లో ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిల భాగస్వామ్యం లేకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులను అవమానించడమేనని తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గడీల కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో సర్పంచ్ లేదా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామంలోని కొందరి భాగస్వామ్యంతో కమిటీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రజలనుంచి ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ ఎంటిసి, జెడ్పీటిసి, ఎంపిపిలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజాసంక్షేమంకోసం పనిచేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధుల పట్ల చిన్నచూపు సరికాదన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి వంటి ప్రజాప్రతినిధులు లేని కమిటీని వాలంటరీ కమిటీ లేదా కార్యకర్తల కమిటీగానే ఎంపిటిసిల సంఘం భావిస్తుందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం దీనిపై పునరాలోచించి ఇందిరమ్మ కమిటీలో ప్రజాప్రతినిధు లందరినీ చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధిలేక పారిశుద్ధ్యం కుంటుపడుతుందని ప్రభుత్వం వెంటనే కులగణన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఉపాధ్యక్షులు మన్నెరాజు, రాష్ట్ర నాయకులు తమన్నగారి సంగన్న, హరిగే అశోక్, మోహన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులుగా కాలేజీలు నడవడం లేదు

## పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించండి

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో నాలుగు రోజులుగా రాష్ట్రంలోని సుమారు 1,800 కాలేజీలు బంద్‌ను పాటిస్తు న్నాయని దీంతో దాదాపు 20లక్షలమంది ఇంటర్, డిగ్రీ, పిజివిద్యార్థులకు కాలేజీలకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న 4వేలకోట్ల ఫీజుల బకాయిలను విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఉపమఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు గురువారం ప్రజాభవన్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గతనాలుగు రోజులుగా 1800 కాలేజీలు బంద్ జరుపుతున్నాయని ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తయినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఉన్నత కోర్సుల్లోకి వెళ్లే విద్యార్థులకు సీట్లు వచ్చినా చదవలేని పరిస్తితి నెలకొందన్నారు. అలాగే కళాశాల యాజమాన్యాల పరిస్థితి సైతం అస్తవ్యస్తంగా మారి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, భవనాలకు అద్దెలు, కరెంట్‌బిల్లులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో భవనాల యజమానులు సైతం ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని కనీసం రోజు వారి నిర్వాహణ చేసే పరిస్థితి లేదన్నారు. కావున ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే తప్పా కళాశాలలు నిర్వహించలేని పరిస్థితుల్లో బంద్‌కు పిలుపునిచ్చుటన్లు తెలిపారు. కావున డిప్యూటీ సిఎం చొరవతీసుని కాలేజీలకు ఫీజుల బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీల యాజమాన్యాల అధ్యక్షులు సూర్యనారాణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సుభాష్‌రెడ్డి, నరసింహ యాదవ్, రమేష్‌గౌడ్, గొరిగె మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

# అద్దెలు చెల్లించడం లేదని తరగతులు బంద్ చేస్తే చర్యలు

## ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల బకాయిల బాధ్యత మాదే

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు రీయింబర్స్ మెంట్, గురుకుల పాఠశాలల అద్దెలు చెల్లించడం లేదని తాళలు వేసి తరగతులు బంద్ చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కేడెం లింగమూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని..బకాయిలు చెల్లించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని కాలేజీలు మూసి వేసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టె కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అద్దె బకాయిల కోసం రూ.వంద కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ గత ప్రభుత్వం వందల కోట్లు పెండింగ్‌లో పెట్టింది ప్రతిదీ చెల్లిస్తామన్నారు. 5 వేల కోట్లతో 29 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్‌లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలలో ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్ నిర్మించడానికి స్థల సేకరణ చేస్తే నరెండో దశలో నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న సమర్థవంతంగా పాలన సాగిస్తూ ఇచ్చిన హామీలను నెరవేరు స్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ నాలుగు దశల్లో చేయని వారు రూ.2 లక్షల రుణమాఫీపై మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రూ,2 లక్షల రుణమాఫీ చేశామని రూ.2 క్షల పైన ఉన్న వారికి కూడా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు పొందేలా చూడాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

## సిపిఐ నిరసన దీక్షలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా హాజరై చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఉపా చట్టానికి మోదీ ప్రభుత్వం మరింత విషపు కోరలు పెంచిందని విమర్శించారు. వికాలాంగుడైన సాయిబాబాపై దుర్మార్గమైన కేసులు పెట్టి పదేళ్ల జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా చట్టాన్ని నిర్భంధంగా అమలుచేస్తూ ఉంటే ప్రజాస్వామ్యం ఎక్కడ కొనసాగుతుందని ప్రశ్నించారు. గౌరీ లంకేష్ వంటి వాళ్లను ఫాసిస్టు శక్తులు చంపేస్తున్నాయని, వరవరరావు పరిస్థితి ఘోరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని, దేశంలో నియంతృత్వం ఉన్నంత వరకు కమ్యూనిస్టులను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామిక వాదులంతా ఒకే వేదిక మీదకు వచ్చి మోదీ మెడలు వంచి, ఉపా చట్టం రద్దు కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రొఫె సర్ సాయిబాబా మర ణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉపా దుర్మార్గమైన చట్టమని, ఉపా చట్టంలో అరెస్ట్ అయిన వారిలో మూడు శాతం మాత్రమే నేరాలు నిరూపించారని, 97 శాతం నిరూపణ కాలేదని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణం రాజ్యం చేసిన కక్షనే అన్నారు. దేశంలో ఉపా చట్టం ఉంటే ప్రజాస్వామ్యం ఉండదని, ఉపా చట్టం రద్దు అయ్యేంత వరకు పోరా డాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ మాట్లాడుతూ అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఉపా చట్టం కింద కేసులు పెడుతున్నారని అన్నారు. ఉపా చట్టంతో ప్రజాస్వామిక వాదులందరూ భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉపా చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో సీపీఐ నేతలు వి.ఎస్.బోస్, బొమ్మగాని ప్రభాకర్, ఏ.రవీంద్రా చారి, పి.ప్రేమ్‌పావని, ఎస్.ఛాయాదేవి, కే.యా దగిరి, బి.స్టాలిన్, ఎం.ఆదిరెడ్డి, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ నాయకులు భల్లా రవి, మానవ హక్కుల సంఘం నాయకులు అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న చాడ వెంకటరెడ్డి

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

## ప్రభుత్వమే సరుకులను సరఫరా చేయాలి

## ప్రభుత్వానికి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ గురుకుల పాఠశాలలన్నింటికీ సొంత భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అలాగే గురుకులాలకి ప్రభుత్వమే సరుకులను సరఫరా చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో అద్దెభవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకి అద్దె చెల్లించకపోవడంతో యజమానులు హాస్టల్స్‌కి తాళాలువేసి మూసివేశారని తమ్మినేని గుర్తు చేశారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్నారు.

వెంటనే మూసివేసిన గురుకుల భవనాలు తెరిపించి విద్యార్థుల చదువులకి ఆటంకం కలగకుండా నడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ కూడా గురుకులాలకి స్వంత భవనాల నిర్మాణాలను చేపట్టలేదన్నారు. అద్దె భవనాలకి సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్







**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్రలో అత్యంత్య స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్భుతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోపోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆటగాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనరల్‌గా భావిస్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హేడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సి వచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్డ్ మెక్‌గల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచే. షేన్ వార్న్ హయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా ఉన్న ఇతడిరి వలర్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

## డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన ఝుంగ్ చేతిలో పరాజయం చెందింది.

## షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

## ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

### మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిధ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారారష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.





# తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుఓ టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కే 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరగులు

**46 పరుగులకే ఆలౌట్**

**134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం**

చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

# వాణిజ్యం

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా




అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.

## లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..

**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందుబాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.





## హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.




## మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతేడాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఎ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.




## అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పూలేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పూలేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్లే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.





## టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళ నాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు



తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించడానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్ఎహెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 3rd Mile Stone Renigunta Road, Tirupati-517506 Ph No :2238770, Fax:08772238790, RNI NO.64860/96, Editor: *Damerla Sai Baba, * Responsible for Selection of News under the PRB Act, Regd.:No.H/H.T.P/57, Postal Licence/TRP104/2006/2008 Surcharge:Delhi:40 Ps.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## డిపివోలో మహర్షి వాల్మీక జయంతి వేడుకలు

### నడవడికకు మార్గదర్శకం రామాయణం
### జిల్లా ఎస్పి కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 17, ప్రభాతవార్త** విలువలతో కూడిన నడవడికను ప్రబోధించే మహాకావ్యం రామాయణం అని, అంతటి కావ్యాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి సదా చిరస్మరణీయుడని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ కొనియాడారు. మహర్షి వాల్లీకి జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొంచుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఆదర్శభావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. రామాయణకర్త వాల్మీక స్వగుణ దర్మముతో మహర్షిగా రూపాంతరం చెందడమే గాక ఆదికవిగా ఎంతో గౌరవించబడి, సాంప్రదాయ రచయితగా కీర్తించబడ్డారని కొనియాడారు. ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్ధకమైన వ్యూహ రచన మొదలైన వాటికి రామాయణ రచన నిధి వంటిదని, ఇంత విలువైన సత్యాలను చెప్పి ఇంతటి మహత్తర కావ్యాన్ని అందించిన కవి వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, అడిషనల్ ఎస్వి (ఎఆర్), శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పి శ్రీనివాస రావు, డిఎస్పి (ఎఆర్) వెంకటేశ్వరావు, డిటిసి డిఎస్పి గిరిధర్ రావు, ఏవో చంద్రమౌళి, పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్స్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నలుగురు మేస్త్రీలకు హెల్త్ అసిస్టెంట్ లుగా ఉద్యోగోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రీలుగా విధులు నిర్వహిస్తున్న దారా జయకుమార్, ఎస్.శ్రీనివాసులు, వై.శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు లకు హెల్త్ అసిస్టెంట్ లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్యతేజ గురువారం ఉత్తర్వులు అందజేశారు. నూతన విధుల నిర్వహణలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఆర్అండ్‌డీఈ చక్రధర్



**కందుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** కందుకూరు నూతన ఆర్అండ్‌బి డీఈగా బాధ్యతలు స్వీకరించిన కే.చక్రధర్ గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం



**కందుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు డీఎస్పీ వి.బాలసుబ్రహ్మణ్యం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## కావలి ఎమ్మెల్యేను కలిసిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్




**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐ.శేషు గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆక్రమణలకు గురవుతున్న అడవులను సంరక్షించాలని, అటవీ శాఖకు మంచిపేరు తేవాలని కోరారు.

## అన్ని పంచాయితీలలో పారిశుద్ధ్యం పనులు ముమ్మరం



**సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త** సంగం ఎంపిడిఒ కార్యాలయాన్ని జెడ్పి సిఇఒ మోహన్‌రావు ఆఖస్మికంగా తీనికి చేశారు. ఎంపిడిఒ షాలెట్‌తో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పంచాయితీలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వర్షాల నేపద్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగిని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. ప్రతి పంచాయితీలో పారిశుద్ధ్యం లోపు లేకుండా చూడాలని అన్నారు.

## సోమశిల జలాశయానికి పెరుగుతున్న వరదప్రవాహం



**అనంతసాగరం, అక్టోబర్17ప్రభాతవార్త:** కురుస్తున్న వర్షాలకు మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 32977 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం క్రమేపీ పెరుగుతూ ఉంది. జలాశయం పూరి_ త సామర్థ్యం 78టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 55.099 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 40, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరదకాలువకు 9వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జలాశయం అధికారులు తెలిపారు.

## తక్కువ ధరకే ఇసుక : డీవైడర్లలో, పోస్టర్, ఫ్లెక్సీలు నిషేధం



**నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇసుకను తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలోని కోవూరు, పెన్నా నదిలో ప్రారంభం కానున్న ఇసుక రీచ్‌లను ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్, కమీషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతలతో కలిసి సందర్శించారు. ఇసుక రీచ్‌లను వివరాలను కలెక్టర్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు జూన్ నుండి అక్టోబర్ 15వరకు డ్రెడ్జింగ్ చేయవచ్చు కాని.. ఓపెన్ గా ఇసుక తీయకూడదని చెప్పడంతో ఇసుక కొరత కొంత మేర ఉందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు వలన ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో మూడు స్టాక్ పాయింట్లులో 6 వేల టన్నుల ఇసుక తీస్తున్నామన్నారు. ఈ ఆరు వేల టన్నుల ఇసుకను మన జిల్లాకే కాకుండా ఇతర జిల్లాలైన ప్రకాశం, బాపట్లకు కూడా పంపించాలని చెప్పడంతో అందువల్లే కొంత ఏర్పడిన మాట వాస్తవమేనన్నారు. ఆ ఇబ్బందిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల్లూరు సిటిలో కొత్తగా సోమవారం నుండి మూడు ఇసుక రీచ్‌లు రాబోతున్నాయని చెప్పారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా మరో నాలుగు ఇసుక రీచ్‌లు వస్తాయన్నారు. అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా రివ్యూ చేయాలని ఇప్పటికే కలెక్టర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. రేటు తగ్గాలంటే ఇసుక సప్లయ్ పెరగాలని తెలిపారు. నిన్న జరిగిన కేబినెట్‌లో ఇసుక విక్రయాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్ధేశం చేశారన్నారు. అన్ని రీచ్‌లు అందుబాటులోకి వస్తే జిల్లాలో రోజుకు 22వేల టన్నులు ఇసుక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మరో 5 రోజుల్లో ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటుందన్నారు. నెల్లూరు సిటీలోని కాలువల్లో పూడికలు తీయడం వల్లే ఎక్కడా కూడా వరద నీరు ఆగలేదన్నారు. సిటీ అందంగా మారాలన్న ఉద్దేశంతో సెంట్రల్ డీవైడర్లలో పోస్టర్లను నిషేధిస్తున్నామన్నారు. ఆల్ రెడీ కొన్ని రాష్ట్రాల్లో దీనిని చట్టం చేశారని, త్వరలోనే మన రాష్ట్రంలో కూడా చట్టం చేస్తామని చెప్పారు. అలాగే నగరంలోని గోడలకు ఎవరైనా పోస్టర్లు అంటిస్తే పక్క రోజే తీసేస్తామన్నారు. ఫ్లెక్సీలు కూడా 48 గంటలు మాత్రమే ఉంచుకోవాలని ఆ తరువాత వాటిని కూడా తీసేయాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని మంత్రి కోరారు. అదే విధంగా రోడ్లపై ఆవులు, పశువులు ఉండటం కరెక్ట్ కాదన్నారు. ఎవరి వారు పశువులను వారే షెడ్లలో ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా రూ.54 కోట్లతో సిటిలో డ్రైన్లు డిజైన్ చేయమని ఇప్పటికే అధికారుల్ని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విధంగా నెల్లూరు సిటీని వన్‌బై వన్ డవలప్ చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మరో సారి మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప భావజాలం గల మహాకావ్యం రామాయణమని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బిసి నాయకులు వెంట రాగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మహర్షి వాల్మీకి, చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప మహాకావ్యం రామాయణమని, అటువంటి సుందర కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చిన్నప్పటి నుండి వింటూ ఉంటారని, కానీ జీవితంలో ఎదిగే కొద్ది రామాయణ మహాకావ్య స్ఫూర్తి అందరికి అర్ధమవుతుందన్నారు. భారతదేశంలోని ప్రతి గ్రామంలో రామాయణ ఇతిహాస గాధ విన్పిస్తూ ఉంటుందన్నారు. దేశమంతటిని ఒకటిగా నిలిపే శక్తి రామాయణ మహాకావ్యానికే ఉందన్నారు. మరో వెయ్యేళ్ళు గడిచినప్పటికి రామాయణ మహాకావ్యం ప్రజల మనసుల్లో ఎప్పటికి నిలిచి ఉంటుందన్నారు. అదే విధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఎక్కువగా పేద పిల్లలు ఉంటారని, అటువంటి వసతి గృహాలను అభివృద్ధి చేయడానికి వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. ఏడు ఖండాలుగా విభజించిన రామాయణ మహాకావ్యం ఎంతో సుందరమైందని, సీతారాముల గుణగణాలను స్థుతిస్తూ బీసీ నాయకులు చల్లా వెంకటసుబ్బయ్య రామాయణ శ్లోకాలను వీనుల విందుగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాసులు, బిసి నాయకులు బూదాటి రాధాకృష్ణయ్య, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ మరమ్మత్తులకు రూ.5లక్షలు



**నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆలయాల మరమ్మత్తుల కోసం రూ.5లక్షలు నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. గురువారం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అనుమసముద్రంపేట మండల పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఆనం నిర్వహించారు. అనుమసముద్రం పేట మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్ధేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాలు మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తావున్నాడు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నాలన్నారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని రామనారాయణరెడ్డి కోరారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి రూ.100 ఆన్‌లైన్‌లోనే చెల్లించాలన్నారు. సభ్యత్వం చెల్లించిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ కృసి చేస్తోందన్నారు.

## ఆత్మకూరులో ఈ ఏడాది బాలికల రెసిడెన్షియల్ పాఠశాల
### మండలానికి 50 గోకులాలు

ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నానన్నాడు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గోకులాలు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు, ఇరిగేషన్ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆనం తెలియజేశారు. పారదర్శకంగా టెండర్ ద్వారా లాటరీ పద్దతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ.99కే దొరుకుతాయన్నారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టాడని ఆయన తెలియజేశారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్న వారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్ళవచ్చన్నారు. ఏ అధికారి కూడా అడ్డుకోరని, ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆత్మకూరు అభివృద్ధితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రూ. 52 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో 12 సిమెంట్ రోడ్ల నిర్మాణానికి గురువారం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ పంచాయతీలో తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్ప గత ఐదేళ్లలో ఆశించిన మేర అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం పంచాయతీలో జరిగే ప్రతి అభివృద్ధి పనిని గోడలపై రాయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఆదేశాలు ఇచ్చారన్నారు. దీని వలన చేపట్టే పనులు ప్రజలకు తెలియడమే కాకుండా పనుల్లో పారదర్శకత వస్తుందన్నారు. ఈ వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అనేక అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే అనేక కార్యక్రమాలను అమలు చేశారని, రానున్న దీపావళి రోజుల మహిళలకు ఉచిత సిలిండర్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా శ్రమిస్తున్న ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమన్నారు. ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు వృద్ధులకు 7 వేలు పింఛన్ ఇచ్చి సంక్షేమంతో పాలన ప్రారంభించారన్నారు. ఇసుక దోపిడీని అరికట్టేందుకు పారదర్శకంగా ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వం రహదారుల మరమ్మతులకై ఆశించిన మేర నిధులు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం రహదారుల మరమ్మతులకై ముఖ్యమంత్రి 290 కోట్లు విడుదల చేశారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బరాజు, డీఈ మోహన్‌రావు, ఏఈ పరమేశ్వర లింగం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులురెడ్డి, ఏఈ కృష్ణచైతన్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, ఏపీఎం సుబ్బరాజు, డ్వామా ఏపీడీ మృదుల మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ, ఎంపీఒ, పార్టీ సీనియర్ నాయకులు పి. మధుసూదన్‌రావు, బాల రవి, టి. అశోక్‌రెడ్డి,, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, ఎన్. వెంకట్, ఎం. సుధాకర్, అశోక్‌కుమాం వై. వెంకటరమణమ్మ,శ్రీనివాసులు, విన్నకోట రాఖీ హరి,జమీర్, జహంగీర్, నాగరాజు ఎ జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, బీజేపీ నాయకులు సుబ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## సీసీరోడ్లుకు ప్రారంభోత్సవ చేసిన ఎమ్మెల్యే : వలేటివారిపాలెం మండలంలో పల్లెపండగ కార్యక్రమం



**వలేటివారిపాలెం అక్టోబరు 17, ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని గురువారం వలేటివారిపాలెం మండలంలో నిర్వహించారు.ఇందులో బాగంగా బడేవారిపాలెం,పోకూరు, శాఖవరం గ్రామాల్లోని అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా బలోపేతం చేసెందుకు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని కార్యకర్తలు ఆయనకు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు.ఉదయం 10.30సమయంలో సుమారు రూ.58లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లుకు బడేవారిపాలెం తూర్పు బజారులో భూమి పూజచేశారు. పూజారి సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యేచే ప్రత్యేక పూజలు చేయించారు.తదుపరి పోకూరులో రూ.25లక్షలు,శాఖవరంలో రూ.31లక్షలతో సీసీరోడ్లకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా పోకూరులో తెదేపా నాయకులు గట్టమనేని లక్ష్మినరసింహం,సోమినేని తిరుమలరావు,బొల్లినేని లక్ష్మినరసింహం తదితరులు పలు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.వీటి పరిష్కారమై కృషిచేయాల్సిందిగా డీఈ వెంకటేశ్వరరావు,విద్యుత్ ఏఈ మధుబాబులకు సూచించారు.అధికారులు సకాలంలో పనులు చేయాల్సిందిగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.తద్వారా ప్రభుత్వానికి మంచిపేరుతేవాలన్నారు. విద్యుత్ సమస్యపై వెంటనే తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఏఈ మధుబాబు చెప్పారు.అనంతరం పోకూరు పశువైద్యశాలలో మరుగుదొడ్ల సౌకర్యంలేక పశుపోషకులతోపాటు సిబ్బంది గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైద్యాధికారి వంశీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఇందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తగిన చర్య తీసుకోవాల్సిందిగా అక్కడే ఉన్న ఎంపీడీవో నాగేంద్రదేవ్‌కు సూచించారు. ఇందుకు సుమారు రూ.25వేలకి పైగా నిధులు అవసరమవుతాయని పీఆర్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు.నిధుల లభ్యతను గురించి పోకూరు పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ బరీని



వివరణ కోరారు.జనరల్ ఫండ్‌నుంచి నిధులు వెచ్చించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే ఎంపీడీవోకి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ బాబూరావు,ఏపీవో మహేష్,ఏపీఎం సురేష్,హౌసింగు ఏఈ నాగరాజు,ఎస్సై ఎం.నాయుడు మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, సీనియర్ నేతలు పొడపాటి నరసింహం,మాజీ డీలరు శంకర్,సింహాద్రి, వలేటివారిపాలెం నుంచి కొంకా రమేష్,కాకుమాని మాల్యాద్రి, వలేటి నరసింహం,డీలరు ఆంజనేయులు,అయ్యవారిపల్లె బాస్కర్‌రావు,మండల కార్యదర్శి బెంజమన్, యూత్ అధ్యక్షుడు శిఖామణి,లింగాబత్తిన మాల్యాద్రి, బెంజమన్, డి.నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన రామచంద్రారెడ్డి



**సీతారామపురం అక్టోబర్ 17 ప్రభాతవార్త :** సీతారామపురం మండలం చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి మండలానికి విచ్చేసినఎస్ఐ శివరామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం మెట్ట ప్రాంతంమైన ప్రజలను ఆదోకోవాలని కోరారు. ఈ సందర్బంగ ఎస్ఐ మాట్లాడుతు ఉన్నతాధికారుల సూచనలు సలహాలతో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. జూదం అక్రమ మద్యం తదితరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈకార్యక్రమంలో చిన కొండారెడ్డి,రంగారెడ్డి,మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఆహారం అందజేత



**అల్లూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త :** అల్లూరులోని రాజారామిరెడ్డి కాలనీలో నివసిస్తున్న పేదలకు వర్షాలు కారణంగా వంట చేసుకోలేని వారికి గురువారం కెఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కందల రాజారెడ్డి సహకారంతో అల్పాహారం, భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జోసఫ్, కమల్‌సింగ్, మల్లిసింగ్, శ్రీకాంత్, ప్రసాద్‌రెడ్డి, అల్లూరు ఆర్ఐ ప్రభుదీప్, విఆర్వో మనోహర్, దాసరి పోలయ్యలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం పలువురి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల ఈశ్వరరెడ్డి అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లారు. పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని కోరారు. ఇదే గ్రామంలో టిడిపి సీనియర్ నేత ఇండ్ల సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూర్యనారాయణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ అండగా వుంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, గౌరవరం టిడిపి నాయకులు చింతం బాబుల్‌రెడ్డి, సురే శ్రీనివాసులరెడ్డి, సురే హరిచంద్రరెడ్డి, గోసాల శ్రీనివాసులురెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు, చిన్నారులకు టీకాలు సకాలంలో వేయాలి

**– జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమామహేశ్వరి**



**ఇందుకూరుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డేవిస్ పేట, ఇందుకూరుపేటలోని పలు సచివాల యాల పరిధిలో చిన్నారులకు, గర్భవతులకు సక్రమ ంగా టీకాలు వేస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించి దానిలో భాగంగా స్వయంగా పలు ఇళ్లను సందర్శించి గర్భవతులకు, చిన్నారులకు టీకాలు సకాలంలో వేస్తున్నారా లేదా గర్భిణీ టైంలో హాస్పిటల్స్ చెకప్ విషయంలోనూ పౌష్టికాహారం విషయంలోనూ హై రిస్క్ కేసులను ఫాలో అప్ చేయడంలోనూ వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన తేదీల్లో గర్భవతులకు చిన్నారులకు టీకాలు వేయాలని, ప్రత్యేకించి ఇతర రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సంచార జాతుల గర్భవతులు, చిన్నారులు, బాలింతల ఆరోగ్యంపై దృష్టి సారించాలని, వారందరికి కూడా అంగన్‌వాడీ సెంటర్స్ ద్వారా పౌష్టికాహారం అందేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడు, డాక్టర్ కిషోర్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకరరావు, అశోక్, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ రమా, సతీష్‌బాబు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేట, తాళ్ళూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది



**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట, తాళ్ళూరు గ్రామాలలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కావలి వ్యవ సాయ శాఖ సహాయ సంచాలకులు నాగ రాజు, మండల వ్యవసాయ శాఖ అధికా రిణి విజయలక్ష్మిలు పాల్గొన్నా రు.ఈ సందర్భ ంగా రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**గుడ్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ సకల సుగుణాల శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణం మహాకావ్యంగా వ్రాసి లోకానికి అందజేసిన మహానుభావుడు వాల్మీకి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చలమారెడ్డి, వీఆర్ఏ నరసింహ తదితరులు

## కొమ్మలపూడి వద్ద రైల్వే బాక్స్ టైప్ వంతెన నిర్మించండి



**మనుబోలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** మండలంలోని కొమ్మలపూడికి వెళ్లే రోడ్డు మార్గంలో రైల్వే బ్రిడ్జి వద్ద రహదారి వర్షాలకు అస్తవ్యస్తంగా తయారైంది. భా రీ వర్షాలు కురిస్తే పొట్టేల కాలువ ఎల్ల వతో ఈ బ్రిడ్జి కింద నీరు ప్రవహి స్తా యి. అలాంటి సమయంలో ఈ మార్గం గుండా ఆటోలు, కార్లు, మోటారు సైకిల్ రాకపోకలు సాగించడం గగనం అవు తుంది. చాలా సంవత్సరాలుగా ఈ మార్గం కొమ్మలపూడి చెరుకుమూడి, ముద్దుమూడి గ్రామస్తులకు నరకం చూపిస్తుంది. ఇక్కడ బాక్స్‌టైప్ వంతెన నిర్మించాలని ఈ గ్రామస్తులు చాలా ఏళ్లుగా ఉన్నతాధికారులు దృష్టికి తెస్తున్నారు. కానీ బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మించడానికి రైల్వే అధికారులు సుముఖంగా లేరని చెబుతున్నారు. రాత్రి వేళ ఈ మార్గంలో రాకపోకలు సాగించడం చాలా అసౌకర్యంగా ఉంటుంది. దీంతో చవటపాలెం మార్గం గుండా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ మార్గం షార్ట్‌కట్‌గా ఉంటుందని చవటపాలెం చుట్టు తిరిగి రావాలని కొమ్మలపూడి గ్రామస్తులు ప్రభాతవార్తకు చెప్పారు. బాక్స్‌టైప్ వంతెన చేపడితే బస్సులు కూడా ఈ గ్రామాల మధ్య కసుమూరు మీదుగా రాకపోకలకు సౌకర్యం ఏర్పడుతుందని కొమ్మలపూడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉలవపాడు గ్రంధాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**ఉలవపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** ఉల వపాడు శాఖా గ్రంధాలయంలో వాల్మీకి ఆదికవి జయంతి వేడుకలను గ్రంథపాల కుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం గ్రంధపాలకుడు మా ట్లాడుతూ వాల్మీకి భారతీయ ఇతిహాస సాహిత్యంలో అత్యంత ప్రముఖమైన ప్రాచీన కవిని ఆయనే తొలి కవి అనే కారణంగా ఆదికవి అని పిలుస్తారని తెలిపారు. వాల్మీకి సంస్కృతంలో రాసిన రామాయణం ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధమైన కావ్యాలలో ఒకటని వాల్మీకి జీవితం కూడా చాలా ఆసక్తికరమైందని ఎందుకంటే దొంగవాడి నుండి మహాకవిగా తపస్సు చేసి కవి అయ్యారని ఆయన తెలిపారు.

## రామాయపట్నం పెదపట్టపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉలవపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త** ఉలవపాడు మండల పరిధిలోని రామాయపట్నం, పెదపట్టపు పా లెం గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి బి.తి రుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్షాలు పడి నార్లు పోసుకోవడానికి తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. వ్యవసాయానికి కావా ల్సి న ఎరువులను రైతు సేవ కేంద్రంలో అందు బాటులో ఉంచుతామని తెలియజేయడం జరిగింది. రైతులు లిక్విడ్ పెలిలైజర్ అయినా నానో యూరియా, నానో డీఏపీ వాడుకోవాలని, వాటి సామర్థ్యం గురించి, డ్రోన్ టెక్నాలజీ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పి.చరణ్ సాయి రైతులు పాల్గొన్నారు. తదుపరి చాకిచర్లలో సామాజిక తనిఖీ కొరకు ఈ క్రాప్ లిస్ట్ డిస్‌ప్లే పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఎం.యోగేష్‌బాబు, చాకిచర్ల రైతులు పాల్గొన్నారు.

## మన్నేటికోట తుఫాన్ బాధితుల మెడికల్ క్యాంపును సందర్శించిన డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రియంవద



ఉలవపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త ఉల వపాడు మండల పరిధిలోని మన్నేట కోటగ్రామంలో గురువారం జరిగినటువంటి తుఫాన్ బాధితుల మెడికల్ క్యాంపును కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రి యంవద సందర్శించారు. అక్కడ ఉన్నటు వంటి ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి ఎవరికైనా ఏమైనా వ్యాధులు ఉన్నా యా అని అడిగి తెలుసుకున్నారు. అందరూ శుద్ధి పరిచిన నీటిని తాగాలని తెలిపారు. సంబంధిత సిబ్బందికి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని వివరించారు. అలాగే కరేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఈఓ షేక్ అరీఫ్, పి.లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం శోభ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**ఉలవపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆటవికుడైన రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా మారిన వృత్తాంతాన్ని వివరించారు. తెలుగు అధ్యాపకుడు వై.సుధాకరబాబు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్య ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్లోరిన్ టాబ్లెట్‌లు పంపిణీ



**గుడ్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గుడ్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను వైద్యాధికారి గురువారం సందర్శించారు. ఇంటింటికి తిరిగి క్లోరిన్ టాబ్‌లెట్‌లను పంపిణీ చేశారు. అదే విధంగా పొట్లూరు గ్రామంలోని బీసీ కాలనీలో ఎంపీడీఓ, పీహెచ్‌సీ డాక్టర్ ఇంటింటికి తిరిగి టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. క్లోరిన్ టాబ్లెట్లను బిందెలో వేసి అనంతరం అర్ధగంట సేపు నీటిని కదల్చకుండా ఉంచి త్రాగినట్లయితే అంటువ్యాధులు ప్రబలే అవకాశం లేకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మారుతీరావు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి లత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలాంబరి, ఉపాధిహామీ సిబ్బంది, ఏఈ హౌసింగ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగూరు రమాదేవి జన్మదినోత్సవ వేడుకలు



నెల్లూరు,అక్టో బరు17 ప్రభాతవార్త-విద్య రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి జన్మదినోత్సవ వేడుకలను గురువారం జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నగరంలోని స్దానిక ప్రగతిచారిటీస్‌లో ఘనంగా నిర్వహించారు. చారిటీస్‌లోని చిన్నారుల మధ్య కేక్‌కట్ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. చిన్నారులకు స్కైల్ బోమ్మలు, నిత్యావసరాలను పంపిణీచేశారు. అనంతరం మదా ్యహ ్న బోజనాన్ని వితరణ చేశారు.ఈ సందర్బంగా గునుకుల విజయలక్ష్మి మాట్లాడుతు నమ్మిన వారిని అందరిని సతోషంగా చూడాలనే మంచి వ్యక్తులు మంత్రి నారాయణ దంపతులని, వారు నిండు నూరేళ ్ల సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రమాదేవి జన ్మదినోత్సవ వేడుకలను చిన్నారుల మధ్య జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ప్రగతి చారిటీస్‌లో వాష్‌రూం సరిగ్గా లేవని నిర్వాహకులు తెలుపగా రమాదేవి తో మాట్లాడి వాటిని బాగుచేయించేందుకు కృషిచేస్తామన్నారు. మంత్రి నారాయణ విజయంలో కీలక భూమిక పోషించిన రమాదేవి రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్దానాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు బ్రహ్మం గుప్త, శ్రీనివాసులు,రమణయ్య, సిరి శ్రీనివాసులు, పసుపర్తి కిషోర్, చక్రధర్, దోరబాబు, విశాలాక్షి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహించిన పొంగిన వాగులు, వంకలు













## తుఫాన్ తీరం దాటడంతో ఊపిరిపీల్చుకున్న ప్రజానీకం

**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ తడ సమీపంలో తీరం దాటడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. గత రెండు రోజుల నుండి ఈ తుఫాన్ జిల్లాకు నష్టం చేకూరుస్తుందని తీర ప్రాంతంలో సైతం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసి చెరువులు నిండుతాయనే ఆశతో రైతాంగం ఎదురుచూసింది. అయితే తుఫాన్ తీరం దాటడం, దాని ప్రభావం వల్ల భారీ వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర నిరాశ చెందారు.

## వరద బాధితులకు భోజనం పంపిణీ



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 9 వ వార్డులో పలు గిరిజన కుటుంబాలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో కౌన్సిలర్ యరబల్లి శివకుమార్‌రెడ్డి సహకారం అందించగా కో ఆప్షన్ మెంబర్ వస్తగిరి తన సొంత నిధులతో గిరిజన కుటుంబాలకు భోజనాలు అందజేశారు. గత రెండు రోజులుగా సుమారు 200 వందల మందికి మూడు పూటలా భోజనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకురాలు ప్రమీలమ్మ తదితరులున్నారు.

## పిడిఎస్ డిస్ట్రిబ్యూషన్ 18 వరకు పొడిగింపు

**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులు ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేసే గడువును ఈ నెల 18వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని కావలి సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ యం.విజయమ్మ తెలిపారు. కావున ఎండియు ఆపరేటర్లు ఇంకను గ్రామాలలో నిత్యావసర వస్తువులు అందని వారికి వెంటనే పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు.

## కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి జరిగింది.ప్రపంచానికి ఆదర్శవంతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన వాల్మీకి జయంతి సందర్భంగా నేలనూతల శ్రీధర్ మాట్లాడుతూ మనుషులు కృషి చేస్తే మహా ఋషులు అవుతారని నిరూపించిన ఋషి వాల్మీకి అని ఆయన కొనియాడారు.4 వేల సంవత్సరాల క్రితం రామాయణం గ్రంథం నేటికి పారాయణ గ్రంథంగా వెలుగొందడానికి కారకులు వాల్మీకి మహర్షి అని అన్నారు. నిరంతరం భారతజాతి నిరంతరం స్మరించుకుంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో గరుడ సేవ ఉత్సవం


**బిట్రగుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం ఆశ్వీజశుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీవారి గరుడ సేవ ఉత్సవం అత్యంత కనులపండుగగా నిర్వహించారు. ప్రతి నెలలో టిటిడి తరహాలో కొండబిట్రగుంటలో శ్రీవారి గరుడ సేవ ఉత్సవం నిర్వహిస్తుండటం తెలిసిందే. ఉభయకర్తల ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ పర్యవేక్షించారు.

## చేతనైతే అబివృద్ధి చేయండి,,అసత్యాలు మాట్లడటం సరికాదు



**వెంకటాచలం అక్టోబర్ 17 ప్రభాతవార్త :** చేతనైతే వెంకటాచలం జగనన్న కాలనీలో అబివృద్ధి చేయాలి తప్ప,అబివృద్ధి చేసిన వారిపై అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని జగనన్న కాలనీ గిరిజనలు తెలిపారు.గురువారం వెంకటాచలంలోని జగనన్న కాలనీలో విలేకర్లు సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు.అనంతరం గిరిజనలు మాట్లడుతూ గత 27 ఏళ్ల మండలంలోని రెవిన్యూ కార్యలయం సమీపంలో పట్టలు వేసుకోని జీవనం సాగించామన్నారు.ఎన్ని సార్లు ప్రజా ప్రతినిదులు చుట్టు తిరిగినా ఎవ్వరు ఇళ్ల నిర్మించలేదన్నారు.2020లో అప్పటి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతో వెంకటాచలంలోని జగనన్న కాలనీలో గిరిజన కుటుంబాలందరికి పక్కా ఇళ్ల మంజూరు చేసి ఇళ్ల కట్టించి ఇవ్వడం జరిగందన్నారు.మా ఇష్ట ప్రకారం ఇళ్ల నిర్మించుకున్నామని, మెట్లు కట్టుకునేందుకు కమ్ములు వదిలిపెట్టుకున్నామని,దానిని చూపించి రాజకీయాలు చేయడం దారుణమన్నారు.ఇప్పుడు ఉన్న ప్రజా ప్రతినిధులు మిగిలిపోయిన సిమెంట్ రోడ్లు సైడ్ కాలువలు గ్రావెల్ రోడ్లు వేసి కాలనీని అభివృద్ధి చేయలన్నారు.టిడిపి నాయకులు చెప్పే అసత్య ఆరోపణలు నమ్మవద్దన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకలు



**విడవలూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు తహశీల్దార్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించడం ఆయనకు మనం ఇచ్చే గౌరవమన్నారు. సంస్కృత సాహిత్యం యొక్క మొదటి కవిగా, ఆది కవిగా వాల్మీకి మహర్షి గౌరవించబడ్డారు. ఆయన రచనలు, ముఖ్యంగా రామాయణ ఇతిహాసాలు ఎప్పటికీ నిలిచే ఉంటాయని చెప్పారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుధీర్, ఆర్ఐ సలీం, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల తనిఖీ



**విడవలూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండలం రామతీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రెసీ ఎయిడ్స్ అండ్ టిబి అధికారి డాక్టర్ ఎస్కె ఖాదరవల్లి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని, టిబీ పరీక్షలు, టీబీ ఎగ్జామినేషన్స్‌ని, టిబి, లెప్రసీ, సీజనల్ వ్యాధుల గురించి పలు రికార్డులను తనిఖీ చేశారు. నెలవారీ కాన్పులు, ఆరోగ్య ఆసరా, ఆరోగ్యశ్రీ వివరాలు తెలుసుకొని పాతూరులో జరిగిన అడల్ట్ బిసి జి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు అవసరమయ్యే వ్యాధులకు చికిత్స సదుపాయాలు అందించడం సంతోషమని డాక్టర్‌ను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్, డిస్ట్రిక్ పిఎండిటి అండ్ టిబి హెచ్ఐవి కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, సూపర్వైజర్ సత్యనారాయణ, సవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలోని వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



**కావలి రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం రామమూర్తిపేటలోని ప్రాథమిక పాఠశాలలో తుఫాన్ కారణంగా పునరావాసం పొందుతున్న వరద బాధితులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. వలేటివారిపాళెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన జి.ప్రవీణ్‌కుమార్ జయంతి సందర్భంగా వారి బావ గుడ్లూరు మండలం అమ్మవారిపాళెంకు చెందిన అక్కిలిగుంట రమేష్ సహకారంతో సంయుక్త నృత్య కళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత సహాయంతో దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆనంద్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల వైద్యులు డాక్టర్ ఆనంద్ మాట్లాడారు. ఇటీవల కావలి పట్టణంలో కురిసిన భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాలలోని ఇళ్ళల్లోకి నీరు చేరి ఇబ్బందులు పడుతుండటంతో వారిని గుర్తించి ఈ పాఠశాలలోని పునరావాస కేంద్రంలో వుంచారన్నారు. వారికి దాతల సహకారంతో దుప్పట్లు అందజేయడం సంతోషంగా వుందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఎప్పటికప్పుడు వరద బాధితులకు అండగా నిలిచి సేవలందించడం గొప్ప విషయమని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, దుప్పట్లు అందజేసిన అక్కిలిగుంట రమేష్, నాట్యగురువు గంగపట్నం లిఖితలను అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎ.వి.ఎన్.ప్రసాదరావు, షేక్ ఖాదర్‌బాషా, యం.చంద్రశేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## కరటంపాడు తుఫాన్ షెల్టర్‌ను పరిశీలించిన ఆర్‌డిఒ



**ఆత్మకూరు, అక్టోబర్17ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు డివిజన్‌లో ఏర్పాటు చేఇన పునరావాస కేంద్రాలను గురువారం ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని పరిశీలించారు. ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామంలోని తుఫాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం అన్నం పెట్టలేదని వచ్చిన వార్త కథనాలపై స్పందించి కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. తమకు ప్రతిరోజు మూడు పూటలా ఆహారం అందిస్తున్నారని వాటికి తోడు మందులను కూడా అందిస్తున్నారని కేం ద్రంలో తమకు ఎటువంటి ఇబ్బందులు లేవని ఆర్‌డిఒ కు వారు తెలిపారు. ఇక్కడ ఉన్న కేంద్రంలో ఎటువంటి ఇబ్బంది తలెత్తినా తనకు సమాచారం ఇవ్వాలని ఆర్‌డిఓ వారికి తెలిపారు. ఆమె వెంట స్థానిక తహసిల్దార్ సుధీర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా



**వింజమూరు, అక్టోబర్17 ప్రభాతవార్త:** వింజమూరులో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎంపిటిసి సభ్యులు, కోఆప్షన్ సభ్యులు మొత్తం 14మంది హాజరు కావాల్సి ఉండగా కేవలం ఇద్దరు ఎంపిటిసి సభ్యులు మాత్రమే హాజరయ్యారు. ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు వేచి చూసి అప్పటికీ సభ్యులు రాకపోవడంతో కొద్దిసేపు వాయిదా వేసి తిరిగి సమావేశాన్ని ప్రారంభించి 12గంటల వరకు వేచి ఉన్నా సభ్యులు కాకపోవడంతో సభను వాయిదా వేస్తున్నామని ఎంపిడిఒ తెలిపారు. ఈసమావేశంలో ఎంపిడిఒ ముందుగా హాజరైన ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లతో మాట్లాడుతూ సమస్యలను సభ దృష్టికి తేవాలని కోరడంతో ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తున్నాయి. దాంతో ఆ ప్రాంతవాసులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అధికారులు పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. వింజమూరులోని దేవతామహల్ సమీపంలోని పంటకాలువను పైప్‌లతో పూడ్చివేసి బ్రిడ్జ్ వేశారని ఈపనులకు అనుమతులున్నాయా అంటూ ఆయన ప్రశ్నించారు. అనుమతులుంటే ఏ నిధుల నుండి పనులు చేశారన్న విషయాన్ని తెలియజేయాలని ఆయన కోరారు. ఒక వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఎప్పటినుండో ఉన్న పంటకాలువలను పూడ్చివేసి వ్యాపారం చేసుకోవడం , స్థానిక అధికారులు తోడ్పాటును అందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుతం నిర్మాణంలో బ్రిడ్జ్ ఎకు ౭వ ఎత్తులో ఉండడం వలన డ్రైనేజీ నీరు పోకపోవడంతో పైభాగాన పడ్డ వర్షపునీరు, డ్రైనేజీ నీరు సమీప నివాసాల్లోకి వెళుతున్నాయన్నారు. నల్లగొండ్ల పంచాయతీలో గ్రామ చివర ఉన్న పాడుపడిన బావి ఉపయోగంలో లేనందున దాన్ని పూడ్చివేయాలని కోరారు. ఎంపిడిఒ మాట్లాడుతూ సభ్యులు తెలిపిన సమస్యలను ప్రత్యేకించి చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఉపాదిహామీ పథకం ద్వారా చేపట్టే పనులు కూలీలకు ఉపయోగకరంగా ఉండాలన్నారు. కనీస వేతనం 300రూపాయలు వచ్చేలా చూడాలన్నారు. గృహనిర్మాణ శాఖ లబ్ధిదారుల ఖాతాకే 1.5లక్షల రూపాయలకు వస్తుందన్నారు. ఉపాది హామీ పథకం ద్వారా 20వేలు వస్తుందన్నారు. కావున నిర్మాణాలు త్వరితగతిన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల స్థాయి అధికారులు, స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన, జనార్ధనపురం సర్పంచ్ రమణయ్య, ఎంపిటిసి సభ్యులు లక్ష్మమ్మ, కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి



**వింజమూరు, అక్టోబర్ 17 ప్రభాత వార్త:** తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణం రచయిత, మహాగాయత్రీ వరప్రసా ధితుడు , వ్యాకరం, చందస్సుకు కారకుడు, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడన్నారు. ఆయన్ను పూజించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, తిరుపతాచారి, మహబూబ్‌బాషా, రమణయ్య, బొల్లినేని రామారావు, కృష్ణారెడ్డి , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సింగనపల్లిలో పొలం పిలుస్తోంది



**మర్రిపాడు, అక్టోబర్17ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని సింగనపల్లి, కంపసముద్రం గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసా యాధికారి ఎస్.రామ్మోహన్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని మిరప పంటను పరిశీలించారు. ఎకరా వరి పంటకు కావాల్సిన 5సెంట్ల నారుమడిలో ప్రధాన పొలంలో నాటి వారం రోజులు ముందు కేజీ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకుంటే కాండం తొలుచు పురుగు , ఉల్లికోడు నాటిన నెలరోజులు రాకుండా కాపాడుకోవచ్చునానఁడ. వరిలో నాటుకునే ముందు దుక్కిలో తప్పకుండా 10కేజీల జింక్ సల్ఫేట్‌ను వేయాలన్నారు. పైపాటుగా భాస్వరం, ఎరువులు వేసుకోరాదన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.


## మండలానికి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.3కోట్లు

**వలేటివారిపాలెం అక్టోబరు 17, ప్రభాతవార్త :** మండలంలో పలు గ్రామాలలోని అంతర్గత రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు మంజూరు అయ్యాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు గ్రామాలలో ఆవశ్యత మేర ఆయా గ్రామాలకు నిధులు కేటాయించనున్నారు.ఇందులో బాగంగా తొలివిడతగా బడేవారిపాలెం, పోకూరు, శాఖవరం, అంకభూపాలపురం గ్రామాలకు నిధులు కేటాయించారు.ఈ మేరు గురువారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు పలు గ్రామాలలో భూమిపూజ చేపట్టారు.మిగిలిన గ్రామాల్లో త్వరలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## పదోన్నతుల్లో ఉన్న లోపాలను సరిదిద్దాలి

**నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం :** పదోన్నతుల్లో ఉన్న లోపాలను సరిదిద్ది, సీనియారిటి ప్రకారం పదోన్నతుల కల్పించాలని ఏపీ హంస జిల్లా మహిళా విభాగ సెక్రటరీ సుకన్య విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రభుత్వం సచివాలయ ఏఎన్ఎం గ్రేడ్ త్రీ పదోన్నతుల జాబితా విడుదల చేసిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యని, ఏపీ హంస జిల్లా మహిళా విభాగం సెక్రటరీ సుకన్య కలిసి సచివాలయ ఏఎన్ఎం ప్రమోషన్స్‌లో విడుదల చేసిన లిస్టులో జాయినింగ్ డేట్, ర్యాంకింగ్స్ కొన్ని తప్పుగా పొందుపరచడం జరిగిందని అవి మార్పు చేయాలని, రిమార్క్స్ కాలమ్స్‌లో వితంతువులు వికలాంగులు, ఒంటరి మహిళలు సంబంధించినవి సరైన ఆర్డర్లో అప్డేట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పెంచలయ్య మాట్లాడుతూ పదోన్నతుల విషయంలో సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా, సవరించి పదోన్నతులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ హంస జాయింట్ సెక్రటరీ చాముండేశ్వరి, నెల్లూరు రూరల్ తాలూకా మహిళా వింగ్ సెక్రటరీ ఉమామహేశ్వరి, ప్రతీమారాణి, ఎం.ఇంద్రజ, సురేఖ, సుమతి, అర్బన్ ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్యకి ఏపీ హంస గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై.వెంకటేశ్వర్లు, ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా జనరల్ సెక్రటరీ బి.కమల్ కిరణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## నారుమడులపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ వ్యవసాయ సీజన్‌లో నారుమడులు పోసే రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తీసుకుని పలు జాగ్రత్తలు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం రైతుభరోసా కేంద్రంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నారుమడికి సంబంధించి రెండు రోజుల క్రితం వరి విత్తనాలు నీటిలో నానబెట్టి ఉంటే వెంటనే నీరు తీసి విత్తనాలను మండెకట్టె కట్టి గోనెసంచిలో నిలువుగా ఉంచాలన్నారు. గాలి తగిలితే మొలకెత్తడం ఆలస్యం అవుతుందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. మండెకట్టి విత్తనాలు పొలంలో చల్లే రైతులు పొలంలో ఉండే నీరు తీసేందుకు ప్రయత్నించాలన్నారు. అదేవిధంగా నీట మునిగిన నారుమడి ఉంటే ఆ నీటిని బయటకు పంపే మార్గం చేపట్టాలన్నారు. వర్షం ఆగిన తర్వాత 5 సెంట్ల నారుమడి ఎదుగుదల కోసం ఒక కేజీ యూరియా, ఒక కేజీ పొటాష్ పైపాటుగా వేసుకోవాలన్నారు. ప్రస్తుతం తెగుళ్ల ఆశించే అవకాశం ఉన్నందున ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల కార్బండిసమ్ మందు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలన్నారు. ఐదు రోజులు కన్నా ఎక్కువ రోజులు నీట మునిగిన నారుమడులను మరలా వేసుకోవడం మంచిదని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ మహా కావ్యాన్ని రచించిన మహనీయుడు ఆయనే అన్నారు. అటువంటి వ్యక్తి జయంతి వేడుకలు నిర్వహించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు రవికుమార్, మధుసూదన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, ఏఎస్‌వో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ , తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



**కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుధ్యం విషయంలో కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు విద్యుత్ సిబ్బంది పీడబ్ల్యూఎస్ స్కీమ్ ఆపరేటర్లకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా సేవలు చేశారని, అటువంటి వారికి రెయిన్ కోట్లు అందజేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు , సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు



**కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఽ డీవో శ్రీహరిరెడ్డి రామాయణ రచన విషయ ంలో మహర్షి చేసిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, ఏపీవో సుబ్బారావు, టైపిస్ట్ సురేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సుబ్బారాజు, సీసీలు రాజశేఖర్, రాము, చైతన్య, సంఘమిత్ర కార్యదర్శి ధనమ్మ, పొదుపు గ్రూపు మహిళలు ఉన్నారు.

## వరద బాధితులకు భోజనం అందజేసిన అద్వి ఫౌండేషన్



**కావలి రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు కావలి పట్టణంలోని శివరామసుబ్బయ్య కాలనీలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో వంట కూడా చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులకు గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనల మేరకు అద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్ సహకారంతో భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. భారీ వర్షాలకు గుడిసెల్లోకి నీరు చేరి వంట వండుకోలేని పరిస్థితిలో వున్న మాకు భోజనాన్ని అందించేందుకు సహకరించిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి, అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్‌లకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి 38వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ బెజవాడ రవీంద్ర, 36వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ కూరపాటి శ్రీనివాసులు, తాతా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా పెన్నాకు దారులు పూడ్చివేత



**విడవలూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** మండలం ముదివర్తి గ్రామ పరిధిలో పెన్నా పోర్లు కట్లను ఆక్రమదారులు ఆక్రమంగా దారులు ఏర్పరచుకో వడంతో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు 16 చోట్ల పెన్నా పొర్లు కట్టను ధ్వంసం చేసి దారులు ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించాం. వాటిని జెసిబి ద్వారా పూడ్చివేయడం జరిగిందని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెన్నా కట్టలకు దారులు ఏర్పాటు చేయడం దాని వలన వరదలకు గ్రామాల ప్రజలందరూ ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి, ఆర్ఐ సలీం, వీఆర్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణదారులు తప్పకుండా లైసెన్స్ పొందాలి



**లింగసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** లింగసముద్రం మండల పరిధిలో గల గ్రామాల్లో దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాల నిర్వాహకులు తప్పకుండా ప్రభుత్వాధికారుల నుంచి ముందస్తుగా లైసెన్సు పొందాలని లింగసముద్రం ఎస్సై మహబూబ్ సుభాని గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోవు దీపావళి పండుగ సందర్భంగా దీపావళి టపాసులు అమ్మదలచిన షాపు యజమానులు సంబంధిత ప్రభుత్వ అధికారులు వద్ద లైసెన్సు పొందిన తర్వాతనే టపాసులు అమ్మవలసి ఉంటుందని, ఒక వేళ అలా లైసెన్స్ తీసుకోకుండా ఎవరైనా దీపావళి టపాసులు అమ్మిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడుతుందని ఎస్సై ఎస్కే మహబూబ్ సుభాని ప్రజలకు, దుకాణాల నిర్వాహకులకు తెలియజేశారు. అదే విధంగా లైసెన్స్ పొంది టపాసులు అమ్మదలచిన షాపు యజమానులు ప్రతి ఒక్కరూ కూడా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## సాయిబాబాకి పూజలు



**విడవలూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** విడవలూరు గ్రామంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయిబాబాకి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, తైలాభిషేకం, కుంకుమార్చనలు చేశారు. భక్త భజన మండలి వారిచే భక్త గీతాలు ఆలపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు ఏర్పాటు చేశారు. స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ కమిటీ వ్యవహ రించారు.

## కావలి ఎమ్మెల్యేని సత్కరించిన ఆర్టీసీ ఎడిఎం



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త :** కావలి ఆర్టీసీ ఎడియంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యం.కల్పనారెడ్డి గురువారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించి కావలి ఆర్టీసీ డిపోకు మంచిపేరు తేవాలని ఆయన కోరారు.

## బచ్చాభాయి లేని లోటు తీర్చలేనిది : ఎమ్మెల్యే



**బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త** టిడిపి మైనార్టీ నాయకులు లేని లోటు తీర్చ లేనిదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఎమ్మెల్యే ఖాజానగర్‌లోని బచ్చాభాయి స్వగృహానికి వచ్చి ఆయన కుటుంబస భ్యులను పరామర్శించి తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. బచ్చాభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బచ్చాభాయి లేని లోటు తీర్చలేనిదని అన్నారు. బచ్చా భాయి మంచి తనానికి ,నీతి ,నిజాయితీకి నిదర్శనమని ఆమె కొనియాడారు.ఆయన కుటుంబానికి తమ సహాయసహకారం ఉంటుందని అన్నారు. బచ్చాభాయి కు టుంబసభ్యులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతులు పట్టుకొని హృదయ విదారకంగా రోదిం చిన తీరు ప్రతి ఒక్కరి కంట కన్నీరు పెట్టించింది.ఈకార్యక్రమంలో బచ్చాభాయి కుటుంబ సభ్యులు ఆయన అల్లుడు షేక్ షబ్బీర్, ఫర్హానా, మైనార్టీనాయకులు సర్దార్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎంవి శేషయ్య , బత్తల హరికృష్ణా, వింజం మహేష్‌నాయుడు, నెల్లూరు దయాకర్ రెడ్డి, తాళ్ళ నరసింహస్వామి, ఉసురుపాటి ప్రసాద్,కిషోర్,దుగ్గిశెట్టి హరినాథ్, కమి షనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉసురుపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సత్కరించిన అల్లూరు నగర పంచాయతీ కమిషనర్



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని అల్లూరు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.ఉమామహే శ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలి శారు. కావలిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎ మ్మెల్యే దగుమాటిని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అల్లూరు నగర పంచా యతీలోని సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించి ప్రభుత్వానికి మంచిపేరు తేవా లని ఎమ్మెల్యే కోరారు.

## వరద బాధితులకు లక్ష రూపాయలు చెక్కును అందజేసిన విశ్వోదయ సంస్థలు



**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** విజయవాడ పరిసర ప్రాంతాలలో సంభవిం చిన వరదల కారణంగా జరిగిన భారీ ప్రాణ, ఆస్తి, పంట నష్టాలకు, వరద బా ధితులను ఆదుకునేందుకు కావలి విశ్వోదయ విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యా పకులు లక్ష రూపాయల విరాళపు చెక్కును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి అందజేశారు. కావలి మునుసూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ సంస్థల బాధ్యులు వెళ్లి ఎమ్మెల్యేకు లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయమని ఇచ్చారు. ఈ విరాళాన్ని స్వచ్ఛందంగా విశ్వోద య బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, జవహర్ భారతి జూనియ ర్, డిగ్రీ కళాశాలలు, నర్సింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యా పకులు, అధ్యాపకేతర సిబ్బంది ఈ విరాళాన్ని సేకరించి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్ర మణ్యనాయుడు, స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్యూల్‌రాజ్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బూ లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.నాగేశ్వరరావు, ఎస్.కె.ఆయుబ్ అహ్మద్, డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ కట్టుబోయిన బ్రహ్మానందం, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ విద్యార్థిని, విద్యార్థులను, యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు.


## కావలి ట్రంకురోడ్డు ఆధునీకరణకు చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు





**కావలి, అక్టోబరు 17 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కు మార్, మున్సి పల్ సిబ్బంది, పోలీ సులతో గురువారం కావలి ట్రంకు రోడ్డుపై పలు ఆక్రమణల ను జెసిబి ద్వారాతొలగించారు.ఈ సంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడారు. కా వలి ట్రంకురోడ్డులో ట్రాఫిక్ సమస్యను నివారించి, రోడ్డు ఆధునీకరణ చేపట్టా లని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే చేతుల మీదుగా రోడ్డుకు ఇరువైపుల చిన్నపాటి ఐరన్ పోల్స్ నాటడం జరిగిందన్నారు. ఈ ఐరన్ పోల్స్ వెనుకనే తోపుడు బండ్లు కానీ, చిరు వ్యాపారాల బండ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ ఐరన్ పోల్స్ దాటి ఏ ఒక్కరు ముందుకు వచ్చి వ్యాపారం చేయాలన్నా చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. ట్రంకురోడ్డు ఆధునీకరణలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలకు వ్యాపారస్తులు, చిరు వ్యా పారస్తులు, ప్రజలు అందరు సహకరించాలన్నారు. కావలి ట్రంకురోడ్డు ఆధునీ కరణ జరిగితే ట్రాఫిక్ సమస్య వుండదన్నారు. రోడ్డు ఎంతో అందంగా వుంటుం దన్నారు. రాకపోకలు ఎటువంటి కష్టం లేకుండా సాగించవచ్చునన్నారు. కాలువలపై అడ్డంకులుతొలగించాలన్నారు. పాదాచారులు నడిచేలా చర్యలు చేపడు తున్నామన్నారు. అందరు సహకరించాలన్నారు.

## ఏఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ



**కోవూరు,అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కోవూ రు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా కె. సత్య నారాయణ గురువారం బాధ్యతలు స్వీక రించారు. ఆత్మకూరులో ఏఎస్సైగా పనిచేస్తున్న ఆయన బదిలీపై కోవూరు ఏఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## సంక్షేమం , అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**కోవూరు,అక్టోబర్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాలు ప్రగతి బాటను పట్టను న్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రూ. 52 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభు త్వం ఆగస్టు నెలలో నిర్వహించిన గ్రామ సభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 13,3 26 గ్రామ పంచాయతీల్లో 4,500 కోట్ల వ్యయంతో 30 వేల అభివృద్ధి పను లకు శ్రీకారం చుట్టారని , రానున్న రోజుల్లో పల్లెటూర్లకు పూర్వవైభవం వస్తుం దని ఈ సందర్భంగా ఆమె ధీమా వ్యక్తం చేశారు. రామాయణం రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ఆశించిన మేర దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో దశల వారీగా పల్లె పండుగ పేరిట ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే మరోఐపు కనీస వసతి లేని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దీంతో గ్రామాలు పూర్వ వైభవంకు వచ్చి తీరుతాయని ఈ సందర్భంగా ఆమె ధీమా వ్యక్తం చేశారు. చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా తాము తలపెట్టిన క్లీన్ కోవూరు సహకారం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా సహ కరించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తా చెదారాలను వేయడం ద్వారా మురుగునీటి కాలువల్లో ప్రవాహానికి ఆటంకం ఏర్పడి మురుగునీరు రోడ్లపై చేరే పరిస్థితి వస్తుందని, దీని పట్ల ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంద న్నారు.పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒప్పించి కోవూరు ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.గత పాలకులు ఈ గ్రామ సభలను పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగిం చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , పంచాయతీరాజ్, గ్రా మీనాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలకు శ్రీ కారం చుట్టారన్నారు. . గ్రామస్థాయిలో అభివృద్ధికి పునాది పడితే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బరాజు, డీఈ మోహన్‌రావు, ఏఈ పరమేశ్వర లింగం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులురెడ్డి, ఏఈ కృష్ణచైతన్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, ఏపీఎం సుబ్బరాజు, డ్వామా ఏపీడీ మృదుల మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ, ఎంపీఎ, పార్టీ సీనియర్ నాయకులు పి. మధుసూదన్‌రావు, బాల రవి, టి. అశోక్‌రెడ్డి,, లేగుంటపాడు సర్పంచ్ రాజగో పాల్‌రెడ్డి, ఎన్. వెంకట్, ఎం. సుధాకర్, అశోక్‌కుమాం వై. వెంకటరమణ మ్మ, శ్రీనివాసులు, విన్నకోట రాఖీ హరి,జమీర్, జహంగీర్, నాగరాజు ఎ జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, బీజేపీ నాయకులు సు బ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## సమిష్టి కృషితో విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం -కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్17,ప్రభాత వార్త :** నెల్లూరు నగర వ్యాప్తంగా గత మూ డు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ప్రాణ ఆస్థి నష్టాలు జరగకుండా నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల సమిష్టి కృషితో సమర్ధవంతంగా సహాయక చర్యలను చేపటా మని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు .అన్ని విభాగాల అధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్‌ను నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో సహాయక చర్యల్లో పాల్గొని,విధుల్లో నిబద్ధత పాటించిన అధికారులు,సిబ్బంది సేవలను అభినందించారు.గత మూడురోజులుగా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో సహాయక చర్యల్లో పాల్గొని జనజీవనానికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ విపత్తును ధీటుగా ఎదుర్కున్నామని కమిషనర్ ప్రశంసించారు.ముఖ్యంగా లోతట్టు ప్రాం తాల ప్రజలను గుర్తించి,వారిని పునరావాస కేంద్రాలకు తరలించి సంరక్షించే ప్రక్రియను ఆశించిన స్థాయిలో పూర్తి చేశామని కమిషనర్ ప్రకటించారు.అండర్ బ్రిడ్జిలలో నీరు నిల్వవుండకుండా నిరంతరం మోటార్ల సహాయంతో తోడివేస్తూ వాహనచోదకులు అసౌకర్యానికి గురవకుండా చర్యలు తీసుకున్నామని తెలి పారు.కొన్ని డివిజనుల్లో ఇప్పటికీ కొన్ని డ్రైను కాలువలు,ప్రధాన పారుదల కాలువలలో జెసిబి వాహనాల సహాయంతో పూడికతీత పనులను కొనసాగిస్తూనే ఉన్నామని,నగర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన దిశగా చర్యలు తీసు కుంటున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## వరి పంట సాగుకు రైతులు సిద్ధం అవ్వాలి



**సైదాపురం, అక్టోబర్ 17 ,ప్రభాతవార్త** మండలంలోని రైతులు వరి పంటలు వేసేందుకు సిద్ధం కావాలని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలి పారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చాగణం గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖకు సంబందించి సీసీఆర్సీ కార్డులు, వ్యవసాయ యాంత్రీకరణ, ఈ పంట నమోదు, ఈకేవైసీ, భూ సార పరీక్షలపై రైతులతో చర్చించారు. అదే విధంగా ఉద్యానశాఖ, అనుబంధ శాఖలకు సంబంధించి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షం రావడంతో రబీ సీజన్ మొదలు కావడం వల న రైతులు వరి పంటలు వేసేందుకు సిద్ధం కావాలని తెలిపారు. ఈకా ర్యక్ర మంలో గ్రామ ఉప సర్పంచ్ కందాటి రాఘవరెడ్డి, టీడీపీ నాయకులు కందాటి జయరాఘవరెడ్డి, కందాటి దయాకర్‌రెడ్డి, రైతులు చంద్రారెడ్డి, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



**సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త**సంగం త హసి ల్దారు కార్యా ల యంలో శ్రీ వాల్మీకి జ యంతి ఘనంగా నిర్వహించారు.త హసిల్దారు సోమ్లానాయక్ శ్రీవాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహ సిల్దారు మాట్లాడుతు శ్రీవాల్మీకి లాంటి మహానీయులు కృషి అనిర్వచనీయమని అన్నారు.ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామీణాభివృద్ధికి శ్రీకారం



**ఇందుకూరుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త** ఇందుకూరుపేట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పల్లె పం డుగతో గ్రామీణాభివృద్ధికి శ్రీకాం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్ర శాంతిరెడ్డి తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం మె పాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి పడమరపాలెం మ త్స్యకారులు ఘన స్వాగతం పలికారు. మత్స్యకార సంఘాలకు చెందిన పెద్ద కాపులు శాలువాలు పూల బొకేలతో సన్మానించారు. పడమరపాలెం మత్స్యకార కాలనీలో నిర్మిస్తున్న బంగారమ్మ ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 10 లక్షల వ్యయంతో మైపాడు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మా ణం, రూ.82 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ది పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడునేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగష్టు 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తగా నిర్వహించిన గ్రామ సభల ద్వారా తీర్మాణాలు చేసి 13 వేల 326 గ్రామ పంచాయతీల్లో రూ.4500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు చేస్తూ పల్లెలకు పూర్వవైభవం తెచ్చే దిశగా కృషి చేస్తోందన్నారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా గ్రామస్తులే నాణ్యతా ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి వమర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. పల్లె పండుగ పేరిట దశల వారీగా ప్రతి గ్రామానికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, మెరుగైన పారిశుధ్య నిర్వహణ డ్రైన్లు లాంటి మౌతిక సదుపాయాలను కల్పించే కార్యక్ర మమే పల్లె పండుగని వెల్లడించారు. ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే మరో వైపు కనీస వసతులు లేని పల్లెటూళ్లకు మౌలిక వసతులు కల్పిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఉందన్నారు. టీడీపీ సీనియర్ నాయకులుదువ్వూరు కళ్యా ణ్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కైలాసం ఆదిశేషారెడ్డి, చెంచు కిషోర్ యా దవ్, అవ్వరు ఏడుకొండలు, బొడ్డుకూరు సుధాకర్, బీజేపీ సీనియర్ నాయకులు దువ్వూరు రాధాకృష్ణా రెడ్డి, మత్స్యకార సంఘాల పెద్ద కాపులు పాల్గొన్నారు.

## అతి తక్కువ ఖర్చుతో నారాయణలో హోల్‌బాడీ హెల్త్ చెకప్



**నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా నారా యణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో హోల్ బాడీ చెకప్‌ని అతి తక్కువ ఖర్చు తో చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరి ప్రసాద్‌రెడ్డి తెలి పారు. గురువారం నగరంలోని చింతారెడ్డిపాలెంలో ఉన్న ఆసుపత్రిలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమా దేవి పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన వేడుకలను నారాయణ వైద్య విద్యా సంస్థల సిబ్బంది ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పి టల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొంగూరు రమాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా నారాయణ హోల్ బాడీ హెల్త్ చెకప్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సుమారు రూ.12వేలు ఖరీదు చేసే వైద్య పరీక్షలను కేవలం రూ.4999లకే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆధునిక జీవనశైలి, జంక్‌ఫుడ్, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం తదితర కారణాల వలన చిన్న వయసులోనే జబ్బులు భారిన పడుతున్నారని, 40 సంవత్సరాలు పైబడిన వారందరూ ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. హెల్త్ చెకప్‌లోని పరీక్షల వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పొంగూరు రమాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని వైద్యులు, సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో సంతోషంగా ఉందని, ఈ శుభ దినాన ప్రత్యేకమైన నారాయణ హోల్ బాడీ హెల్త్ చెకప్‌ను ప్రారంభించడం అభినందనీయమని సుమారు 30 రకాల వైద్య పరీక్షలతో పాటు అవసరమైన డాక్టర్ల కన్సల్టేషన్‌తో కలిపి ఈ నారాయణ హోల్‌బాడీ హెల్త్ చెకప్‌ని రూ పొందించిన హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ హెల్త్ చెకప్‌ను అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్, అకడమిక్ డీన్ డాక్టర్ శివకుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కాం త్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్, డాక్టర్ ప్రభాకర్, ఆపరేషన్స్ హెడ్ రామారావు, మునిశంకర్, ఏజీఎం శేఖర్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరదేవి షోడశలక్ష్మీ స్వరూపిణి రాజరాజేశ్వరానందస్వామి



**సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త** సంగం తిరమనకొండపైన కొలువైవున్న శ్రీరా జరాజేశ్వరీదేవి జ్ఞానపీఠం నందు లోక కళ్యాణం సంవృద్ధి పాడి పంట లకొరకు 45 రోజులు శ్రీలలితా రుద్రమహాయజ్ఞంలో భాగంగా 15 వరోజు ఆశ్వీజ పౌర్ణమి రోజు అత్యంత వైభవంగా పూజలు,కుంకుమార్చన సకలదేవ తాయజ్ఞం ,భజనలు,స్తోత్రాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీరా జరా జేశ్వరీదేవికి మంత్రాణిగా శ్రీరాజరాజేశ్వరీదేవి సైన్యాధ్యక్షురాలుగా శ్రీవా రా హిదేవి బండాసుర సంహారంలో పాడ్యమినుండి పౌర్ణమి వరకు తిధినిత్య దేవ తలు 16 మంది యుద్ధ సమయంలో ముఖ్యపాత్ర పోషించిన్నాన్నట్లు స్వామి రాజరాజేశ్వరనాందస్వామి తెలిపారు. పౌర్ణమిరోజు అమ్మవారు 16కళలతో విరా జిల్లు తుందని అమ్మవారిని దర్శించి పూజించి ధ్యానించిన గొప్ప ఆశీస్సులు పొందుతాయని స్వామి వివరించారు.

## కలువాయమ్మ ఆలయంలో మహాగణపతి హోమం



**కలువాయి అక్టోబర్ 17 ప్రభాతవార్త** దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దుర్గాభవానీ మాలాదీక్షను చేపట్టిన భవానీ స్వాములు గురువారం విజ యవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్ళే సందర్భంగా కలువాయమ్మ ఆలయంలో మహాగణపతి హోమం నిర్వహించి ఇరుముళ్ళుతో విజయవాడ యాత్రకు బయలు దేరారు. ఆనవాయితీగా వస్తున్న భవానీ దీక్షా మాలకు ఈఏడాది వంద మందిదీక్షను స్వీకరించగా మొదటి విడతగా భవానీ స్వాములు విజయవాడకు బయలు దేరగా శనివారం రెండో విడత భవానీలు దీక్షను అమ్మవారి దర్శనార్థం విరమించనున్నారు.

## సతీమణికి శుభాకాంక్షలు తెలిపిన నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-** వైద్యం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొం గూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పుట్టిన రోజు సందర్భంగా ఆ వేడుకలను కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఘనంగా నిర్వహించారు. గురువారం నగరంలోని మాగుం ట లేఅవుట్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించారు. అనంతరం మంత్రి నారా యణ క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికి పంచి పె ట్టారు. రమాదేవికి వీడియో కాల్ చేసి హ్యాపీ బర్త్‌డే రమా అని నారాయణ విష్ చేయగా.. హ్యాపీ బర్త్‌డే రమాదేవి మేడమ్ అని అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** నియోజకవర్గం పరిధిలోని కలివెల పాలెం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలివెలపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులకు నెల్లూరు రూరల్ మండల పరి షత్ అధ్యక్షుడు బూడిద విజయ కుమార్ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజుల పాటు పల్లె పండగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయిల నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలోను పంచాయితీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని విస్మరించింది అని అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయి అని తెలిపారు. కలివెలపాలెం గ్రామంలో అనేక సంవత్సరాల నుండి మౌలిక వసతులు లేకుండా ఉన్న సంవత్సరాలు నుండి మైలిక వసతులు లేకుండా ఉన్న స్మశానానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం 15 లక్షల రూపాయిల వ్యయంతో అధికారులకు ప్రతిపాదనలను నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పంపించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు రెడ్డి, శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడివో శైలేంద్ర కుమార్, టిడిపి నాయకులు వెడిచేర్ల వెంక టేశ్వర్లు యాదవ్, చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పోతయ్య, శివ య్య,కామయ్య, కిషోర్‌రెడ్డి, వెంకయ్య, సురేంద్ర రెడ్డి, ఈశ్వరయ్య, శ్యామ య్య, కిష్ణయ్య, మల్లి, మధుబాబు, హజరతయ్య, రమణయ్య, వెంకటరా మణయ్య, వెంకట శేషయ్య, శ్రీనివాసులు, రాజేష్, మునిచంద్ర, లక్ష్మణ్, మండల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపైన గుంటలతో పొంచి వున్న ప్రమాదం




**కలువాయి అక్టోబర్ 17 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలోని గ్రామ సచివాలయం ఎదురుగా నెల్లూరు సోమశిల రోడ్డుపైన పెద్దపెద్ద గుంటలతోగత కొద్ది కాలం నుండి ఏర్పడి ఉండగా ప్రయాణికులు ఏ క్షణాన గుంటలతో వల్ల ప్ర మాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.దీంతో నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డుపై గుంట కనిపిస్తుండడంతో వాహనదారులు జాగ్రత్తగా తిరుగుతున్నారు. ఆమార్గం గుండా వెళ్లే కొత్త వ్యక్తులు ఆదమరిస్తే ప్రమాదం తప్పదని హడలి పోతున్నారు. ప్రతి రోజు ఈగుంటల సమస్యలతో ఎక్కడ ప్రమాదం జరుగుతుం దోనని గ్రామంలో పలువురు గుంటలపై ముళ్ళ కంప వేశారు. రోడ్డుపైన గుంటలు అధికారుల కళ్ళకు గంతలు కట్టిన్నట్లు వ్యవహారిస్తున్నారని ప్రజల నుండి విమ ర్శలు వెల్లి వెత్తుతున్నాయి.

## విద్యార్ధులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి



**నెల్లూరు,అకో ్టబరు17 ప్రభాతవార్త-విద్య** విద్యార్థులు పరిశోధనాశక్తితో నూతనంగా ఆలోచించి వైవిద్య భరితమైన ఆవిష్కరణలకు నాంది పలకానలి విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్‌ఛాన్సిలర్ ఆచార్య ఎస్.విజయబాస్కరరావు పిలుపునిచ్చారు. నగరంలోని స్దానిక డికే జూనియర్ కళాశాల విద్యార్థినిలు గురువారం ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా విక్రమసింహపురి యూనివర్శిటీ ప్రాంగణ ం, అతిధి గృహాలు , పరిపాలనా భవనాలు, సమావేశ మందిరాలతోపాటూ సైన్స్‌మ్యూజియం, జైన టెంపుల్, పురావస్తు పరిశోధనా సంస్ధ, సైన్స్ మ్యూజియంలను సందర్శిం చారు. మాట్లాడుతు సమాజంలో సమాన అవకాశాలు కల్పించటం ద్వారా పేదరికాన్ని నిర్మూలించటం సాధ్యమౌతుందన్నారు. దీనికి విద్యనే ఉన్నత మార్గమన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ సునీత మాట్లాడుతు విద్యార్ధ దశనుండే సేవా భావాన్ని పెంపొందించుకోవాలని , తద్వారా సమాజం దృడంగా తయారౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, డికే జూనియర కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు, సిబ ్బంది జి.కరుణకుమారి, పూర్ణచంద్ర కుమారి, విజయలక్ష్మీ, యమున, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుక



**కందుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు నలబోతుల మురళి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణ నందు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం అందరికి ఆదర్శం అని అన్నారు. దేశానికి అద్భుతమైన గ్రంథం రామాయణ మహాకావ్యాన్ని అందజేసిన గొప్ప మహనీ యులని అన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. నల్లబోతుల మురళీ, నల్లబోతుల రమేష్, ముతకని హనుమంతరావు, సజ్జల వెంకటేశ్వర్లు(బాబు), జల్లి రంగస్వామి, కాకి మాలకొండయ్య,పాలేటి హైమావతి, గద్దిరాల రాయుడు, చొప్పర లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.